జ్ఞాన యోగం

విచారణ

జాతీయసమష్టిధర్మతత్వ రహస్యము

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం

గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి

గురు వివేకానంద


గురు సాయి బాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళస్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034656

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దా"నాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ రస్తు.

జాతీయసమష్టిధర్మతత్త్వరహస్యము

ఈ గ్రంథము

భీష్మబ్రహ్మచర్య నిత్యానంద యోగీశ్వర

పోకా వెంకట కృష్ణదాస

పరిణీతంబై

పండిత పరిష్కారమయ్యింది



బెజవాడ:

ఆంధ్రగ్రంథాలయ ముద్రాలయంలో

క. కోదండరామయ్యగారిచే ముద్రింపబడినది.

1930.

కాపీరైట్ రిజస్టర్డ్].

[వెల రు 1—0—0.

భీష్మబ్రహ్మచర్య నిత్యానంద యోగీశ్వర

పోరా నెంకటకృష్ణదాసు.

విజ్ఞప్తి.



ఆర్యులారా! శ్రీమన్నారాయణుని కరుణాకటాక్ష వీక్షణాలంకారంబుచే నీదాసునకు పరిజ్ఞానోత్పన్నంబై లోగడ శ్రీమాదీచనామసంవత్సర వైశాఖశుద్ధ ఏకాదశిరోజున శ్రీ వైకుంఠుని పరిచ్ఛన్నవేషదర్శనప్రాప్తి లభించి అంతనుండి నిర్మేణా యీవిజ్ఞునికి వైరాగ్యోపపత్తులు స్వానుభూతి అను రాగమును బొంది సంతరాస్తూరి శ్రీలక్ష్మీ చెన్న కేశ్వరస్వామి ఆలయమందు శ్రీ దిట్టకవి తిరుమలార్యులవారి అనుమతిని కొన్నివత్సరములు అచట గడిపి, తదుపరి తీర్థయాత్రాభి గమనంబున దేశాటనమొనర్చి, యనంతరము సద్గురుసాన్ని ధ్యంబగు స్వస్థానంబు ప్రవేశించి,

ప్రథమ సత్కార్యము

(1) శ్రీలక్ష్మీ చెన్న కేశవ శతకమున్ను (2) శ్రీకృష్ణలీల లున్ను నాచే వ్రాయబడి తాడికొండ దొంతరాజు వెంక టప్పయ్య పంతులుగారిచే రూ. 150-0-0 లు బహుమతిగా నొసంగబడి యీ రెండు గ్రంథములున్ను ముద్రింపించి లోకప్రచారము గావింపించితిని.

ద్వితీయసత్కార్యము.

బాపట్ల సమీపమునన్న కంకటపాలెమను గ్రామ మునకు దైవికముగా నేను వెళ్ళగా అపుర రామభక్తస్థమా

జమువారు తమ గ్రామములో (శ్రీ) సీతా రామాలయము స్థాపించుటకుగాను నన్ను ప్రోత్సహించిరి. అందుకుగాను నేను (శ్రీ) సీతా రాముని ప్రార్థించి యీకార్యనిర్వహణార్థమై కంకటపాలెమందును తత్సమీపమున నున్న మురకొండపాడు అను గ్రామమునందును నివసించియున్న సర్వజనులకు భాగవతాది సద్గ్రంథములను కొలది దినములు, వినిపించగా నాయభిప్రాయానుసారము వారందరకును (శ్రీ) సీతారామాలయము స్థాపించుకొనుటకు భక్తిశ్రద్ధలుగలిగి ఆ రెండు గ్రామములందుగల సర్వజనులవలన రు 20,000-0-0 (యిరువదివేలు) వసూలు కాబడి గ్రామనాయకుల సహాయమున కంకటపాలెంలో (శ్రీ) సీతారామాలయము స్థాపింపబడి, అందు (శ్రీ) స్వామివారి విగ్రహములను ప్రతిష్ఠించు సమయమందు,

1. పంగులూరి పిచ్చయ్య చౌదరిగారివల్ల రు2000-0-0 ల (రెండువేల రూపాయలు) తో (శ్రీ)ప్రసన్నాంజనేయ దేవాలయమును అందు శ్రీ ఆంజనేయస్వామివారి విగ్రహప్రతిష్ఠయును జేయింపబడి అందు శ్రీస్వామివారి నైవేద్యముల నిమిత్తము (య 2 శెంట్లు 75) శేరి - మాగాణిభూమి సమర్పింపబడెను.

2 అట్టి సమయమునసే గొట్టిముక్కల అప్పన్నచౌదరీ గారిచే రాతిజీవధ్వజము స్వయముగా వేయింపబడుచు శ్రీసీతా

రాములవారి పట్టాభిషేకవార, ఏకాదశి, ధనుర్మాసోత్సవములు శాశ్వత నైవేద్యముల నిమిత్తము బాపట్లచెరువులో నాల్గు (య 4) యెకరములు మాగాణిభూమి సమర్పింప బడియెను.

3 కారుమంచి బసవయ్య చౌదరిగారిచే రు 1300 లు ఖర్చులతో రాగితొడుపుతోసహా జీవధ్వజము వేయించ బడెను.

4 యార్లగడ్డ బుచ్చయ్యచౌదరి గారిచే శ్రీ సీతా రాములవారి సాన్నిధ్యంబున నిత్యాఖండదీపారాధన నిమిత్తము యకరము మాగాణి సమర్పింపబడియెను.

5 నల్లమోతు సూర్యనారాయణ చౌదరిగారిచే శ్రీ స్వామివారికి పట్టిసాయంత్రము శుండలు నివేదన శాశ్వతము గా జరుగునట్లుగా యకరముమాగాణి నివేదింపబడియెను.

6 అనంతరము కంకటపాలెం గ్రామవాస్తవ్య లందరి సమ్మతమున గ్రామఫండువల్ల సంపాదింపబడిన (12 యకరము లు) మాగాణిభూమి శ్రీ సీతారామలక్ష్మణాంజనేయస్వాముల నిత్యనైవేద్య దీపారాధనల నిమిత్తము గ్రామవాస్తవ్య లందరి సమ్మతమున సమర్పింపబడియెను. స్వామివారిప్రతిష్టాకాల మందునసే చిలకలూరిపేట సమీపమునన్నున్న సూరవరపు పల్లెవాస్తవ్యులగు బండారుపల్లె రాఘవయ్య చౌదరిగారిభార్య వెంకటసుబ్బమ్మ శ్రీ సీతారామలక్ష్మణులవక్షస్థల కవచము లకుగాను నూట రూపాయిలు వెండి సమర్పించిరి. ఇట్లే సర్వ

పాలించువారు లేనిచో ప్రయోజనము లేదని తలంచి కుమ్మరి కుండలుచేయుటకు భూమియందుండి మంటిని ముద్దజేసి యెత్తు నట్లు పరమాత్మయు తన స్వసంకల్పమాత్రమున జలమునం దుండియే యొక పురుషుని శిరఃపాణ్యాద్యవయవములతో వైకి నెత్తెను. అనగా ప్రధానముగా గల పంచభూతములనుండి అంభస్సు మొదలగు లోకముల నట్లు సృజించెనో అట్లు వాటి నుండియే పురుషుని నిర్మించెను.

శ్రుతి:—తమభ్యత పత్తస్యా..... (4)

తా॥ ఆపరమాత్మ పురుషాకృతియగు యీ పిండమును గూర్చి ఆలోచించెను. అంపున పురుషాకృతియగు యీ పిండ మునకు వాక్కు గలిగెను. అనాగ్నేంద్రియమున కధిష్ఠానదేవత యగు అగ్నిగలిగెను. పిమ్మట ముక్కులు గలిగెను. ముక్కుల నుండి ప్రాణము గలిగెను. ఈ ఘ్రాణేంద్రియమునుండి దాని కధిష్ఠానదేవతయగు వాయువు గలిగెను. తరువాత నేత్రములు గలిగెను. నేత్రములనుండి నేత్రేంద్రియము గలిగెను. నేత్రేంద్రియమునుండి దాని కధిష్ఠానదేవతయగు సూర్యుడు గలిగెను. పిమ్మట శ్రోత్రములుగలిగెను. ఆశ్రోత్రములనుండి శ్రోత్రేంద్రియము గలిగెను. శ్రోత్రేంద్రియమునుండి దాని కధిష్ఠానదేవతలగు దిక్కులు గలిగెను. అనంతరము చర్మము గలిగెను. చర్మమునుండి రోమములుగలిగెను. రోమములనుండి దాని కధిష్ఠానములగు తరు గుల్మ లతాదులు గలిగెను. తరు

త్సరమునుండి సంతరావూరి శ్రీ స్వామివారి యీ రెండు శ్రౌంక
ర్యములును ఆపివేయబడినవి.

చతుర్థ సత్ర్కౌంకర్యము.

శ్రీ భగవదాజ్ఞానుసారము నాచే శ్రుతి స్మృతి పురా
ణేతిహాస పరిపాదిత సిద్ధాంత యుక్తముగా స్త్రీలకు శూద్రుల
కుకూడా మోక్షమార్గాధారము లగు ప్రవృత్తినివృత్తిధర్మ
ములు సులభముగా తెలిసికొని, స్వానుభవమును పొంది
యిహపర సౌఖ్యము లనుభవించ నగువట్లుగా వ్రాయబడి యిం
దుకుగాను బాపట్ల తాలూకాలో గల

(1)	కొప్పర్తి గ్రామవాస్తవ్యులు	రూ. 116-0-0
(2)	కంకటపాలెం వాస్తవ్యులు	116-0-0
(3)	డిటోగ్రామ గొట్టిముక్కలఅప్పన్నచౌదరిగారు	116-0-0
(4)	కారంచేడు భక్తసంఘమువారు	100-0-0
(5)	జమ్ములపాలెం వాస్తవ్యులు	50-0-0
(6)	నరసాయపాలెం గ్రామవాస్తవ్యులు	50-0-0
(7)	కుంకలమర్రి గ్రామవాస్తవ్యులు	50-0-0
(8)	తాడికొండ దొంతి వెంకటప్పయ్యగారి భార్య అన్నపూర్ణమ్మగారు	25-0-0

ఇట్లు బహుమతు లొసంగబడి సర్వమతసారమను
మోక్షమార్గమను గ్రంథము రు 700-0-0 లతో అచ్చు
వేయించి లోకోపకారము చేయుగల్గితిని. కాని యీగ్రంథము

నందు ద్వితీయ ముద్రణకొరకు తృతీయాధ్యాయము మార్చి సర్వజనసర్వమతాదరణీయ వేదానుసంధానముగా సర్వులకు దెలియునట్లు గృహస్థధర్మములు నిరూపించుటయున్నూ, 6 వ అధ్యాయమున శివపంచాక్షరీ నారాయణ అష్టాక్షరీ శ్రీరామతారకములను మంత్రిమంత్రార్ణన్యాసఅంగములతో సహా వ్రాసియుండుటయు అందలి స్నానవిధి సంకల్పవిధి కేశవనామములతో సహా సర్వులు చూచినంతనే సులభముగా గ్రహించులాగున వ్రాసియుండుటయును, 11 వ అధ్యాయమున పంచీకరణవిభాగ లయంబులను స్త్రీలకు బాలురకునుకూడా తెలియునట్లు వ్రాసియుంటయు, 12 వ అధ్యాయమున మహావాక్యార్థానుభవము సులభశైలిని వ్రాసియుంటిని. కాని ప్రస్తుతము యీ సర్వమతసారము మోక్ష మార్గమను గ్రంథము ద్వితీయముద్రణ వేయించుటకుగాను రు 1200 రూపాయలు కావలసి వచ్చినందున ప్రస్తుతము నిలిచియున్నది. దీనికిగాను యే లక్ష్మీసంపన్నులైన పుణ్యాత్ములగు స్త్రీ పురుషులు ద్రవ్యసహాయ లగుదురో తెలియకున్నది.

పంచమ నైక్యకర్తవ్యము.

ఇప్పుడు యీ జాతీయసమష్టిధర్మతత్త్వరహస్య మను గ్రంథమును సమష్టితత్త్వానుభవప్రజ్ఞాభిలాషులగు అనేక మంది పురుషులు నన్ను వ్రాయుమభిగోరగా సర్వశాస్త్రాని

సారమై హిందూమత సమష్టి తత్త్వరహస్యోపదేశమును వెల్ల డించునట్టి యీ గ్రంథము భగవదనుగ్రహమువలన నా చే వ్రాయబడి, యిది ముద్రింపించుటకుగాను-

	రూ. అ. పై.
(1) గన్నవరంతాలూకా, తేలప్రోలు వాస్తవ్యులగు తియ్యగూర నారాయణరెడ్డిగారు.	100-0-0
(2) వంగవోలుతాలూకా, ముప్పవరం గ్రామ వాస్తవ్యులు గనిమిడి సుబ్బయ్యగారి భార్య అచ్చమ్మయును.	100-0-0
(3) డిటో గ్రామవాస్తవ్యురాలు, పెంటాల సుర తానమ్మయును.	25-0-0
(4) బాపట్లతాలూకా కారంచేడు వాస్తవ్యులగు ఘంటా కొండయ్యగారు.	50-0-0
(5) డిటో తాలూకా ఉప్పలపాడు గ్రామవాస్తవ్యులు పెంటాల బలరామయ్య.	50-0-0

యిట్లీ మాసత్యాశ్రమపీఠసంఘసమావేశకులగు కొందరి పుణ్యాత్ములచే రు 1500-0-0 రూపాయిలు వసూలు కాబడి యీ గ్రంథముద్రణకు రు 500 లు ఖర్చుపెట్టి ముద్రింపించితిని. మిగిలిన ద్రవ్యము

షష్ఠసత్కార్యము.

మాభక్తసంఘ సభ్యులవలన కోరబడి చీరాల రైలు స్టేషన్ వద్ద సత్యాశ్రమపీఠము స్థాపించి అందు గురుపరంపర పీఠాధిపత్యము నొకరిచే వహింపబడుచు సత్యసమష్టిధర్మ తత్వరహస్యమును సదా సర్వులకు బోధించుచుండులాగున జరుపుటకు యత్నించి అందులకుగాను రు 600-0-0 లు ఖరీదుతో నొక స్థలమును కొంటిమి. కనుక యికమీద శ్రీ భగవంతుని కృపాకటాక్ష సన్గురుకృపాసా దాశీర్వాదముచే క్రమేణ సత్యాశ్రమపీఠస్థాపనచేసి అంతనుండి సర్వత్రా వ్యాపించి సర్వశాస్త్ర మంత్రయోగతత్వరహస్యములను సర్వులకును బోధచేతను మాసపత్రికవ్యాసములచేతను పరిచురింపబడ వలయునని యీ సత్యసంఘమువారి అభిప్రాయము గలదు. గనుక ఇకమీద నాచే యే చందాలు వసూలు చేయబడినను సత్యాశ్రమపీఠమందుగల సద్విషయములకే వినియోగింప బడుచుండును. గాన, ఇదివరలో మాచందా పత్రికలయందు చేరియున్న సత్యసంఘమువారలందరును నెరుంగునది.

ఆర్యులారా ! ఈగ్రంథమందు శ్రుతిస్మృతులుప్రాయుటలో శ్లోకములు మాత్రము గ్రంథవిస్తరము గాకుండులాగున సూచించి తాత్పర్యమును మాత్రము సాంగముగ వ్రాసినాడ ననుసందేహమున్నవారలు ఆ యా గ్రంథములు తెప్పించి చదువుకొనుడు.

ఈ గ్రంథము ప్రతియొకరును సాంగముగా చదివి ననేగాని సర్వవిషయములు బోధపడి సమష్టి రహస్యార్థము స్వానుభవమునకు రాజాలదుగనుక చదువరులు శ్రద్ధతో దీనిని రెండు మూడు పర్యాయము లైనను పఠించి స్వానుభవము పొందగలంగులకు విజ్ఞప్తి.

బ్రహ్మ క్షత్రియ వైశ్య లను త్రైవర్ణములవారికిని నొక విజ్ఞాపన కలదు. ఈలోకములో ప్రజలకెపుడు కుల మతవ్యష్టివైషమ్యములు శాశ్వతముగగలవు. అందువలన యీ గ్రంథము సమష్టితెలియ జేయుటవలన యీగ్రంథకర్త బ్రాహ్మణ ద్వేషి యని యీరు తలంచవచ్చును గాని నాయభిప్రాయ మది గాదు. ఎందువల్లననగా నే నిదివరలో సర్వమత సారము మోక్షమార్గమను గ్రంథమున మతసమష్టి వ్రాసి యున్నాడను.

ఇప్పుడన్నే నివృత్తిమార్గమగు జ్ఞానస్థానమందు జాతి సమష్టి వ్రాసియున్నాడను. ఎందువల్లననగా సర్వులకును, జ్ఞాన మార్గములో శరీరభ్రాంతి వదలి, సమష్టిధర్మతత్వము తెలిసి కొని ఆత్మధర్మము సర్వభూతదయతో నడచిననేగాని నూనవ్వు నకు మోక్షప్రాప్తి లభించదుగనుక సర్వవేదసారంబైన భగవద్గీత ననుసరించి సర్వశాస్త్రసారము సమష్టి సర్వులకు తెలియ గలందులకై యీగ్రంథమున వేదరహస్యము తెలియజేయుడ మైనదిగాని, ప్రవృత్తివైషమ్యముగ వ్రాసినదికా దని పండిత వర్యులు గ్రహించ ప్రార్థింతును.

అయినను, నేను విశేషించి వ్రాయనేల,
"వినదగునెవ్వరు జెప్పిన। వినినంతన వేగపడకవివరింపదగున్ ।
కనికల్లనిజము దెలిసిన।మనుజుడెపో నీతిపరుడు మహిలో..."
అనున్యాయంబున యీ గ్రంథము నిదానించి ఆత్మదృష్టితో సమన్వయించు ఆత్మజ్ఞులకు ఇది శాస్త్రాంతరభూతమా, లేక వ్యష్టి స్వకపోల కల్పనయా అను ధర్మము విశదము కాగలదు. శాశ్వతసౌఖ్యమును బడయగోరు విజ్ఞులు నిదానించి యోచించుకొనగలందులకు విజ్ఞప్తి.

ఇందుగల ఛందో వ్యాకరణ సందిగ్ధ ముద్రణాదిలోపములను ద్వితీయముద్రణములోసవరింతును. ఇంకేవి శేషములున్న యెడల యెవరు తెలియపరచిననుద్వితీయముద్రణలో నీగ్రంథమందు చేర్తును.

నాకు తల్లిదండ్రులచే నొసంగబడినది వెంకటకృష్ణయ్య అనియు మద్గురువుచే నొసగబడినది 'దాస' శబ్దమును ఉపన్యాస సభలలో బుధులచే నొసంగబడినది "భీష్మబ్రహ్మచర్య నిత్యానందయోగీశ్వర" నామకరణ మని చదువరులు గ్రహించునది.

ఇట్లు బుధజనవిధేయుడు,
భీష్మబ్రహ్మచర్య నిత్యానందయోగీశ్వర
పోకా వేంకటకృష్ణదాసు,
బాపట్లతాలూకా, సంతరావూరు.

విషయసూచిక.

ఆశ్వా—1. ఋగ్వేదము యొక్కయు అథర్వవేదముయొక్కయు జగత్సృష్టి ప్రశంసము తెలియపరుచును.

ఆశ్వా—2. చతుర్ముఖబ్రహ్మజననంబును మానవునియొక్క త్రిబుణవిముక్తి వివరములు, విరాట్స్వరూప నిర్ణయమును తెలియపరుచును.

ఆశ్వా—3. బ్రహ్మసృష్టి వివరమును, చతుర్జాతులు, సంకర జాతులు గలిగిన విచారణయు, ఆర్యులు ఆర్యావర్తము ప్రవేశించిన విధిని తెలియపరుచును.

ఆశ్వా—4. చాతుర్జాతి స్వరూపమును, బ్రాహ్మణ తత్వ స్వరూపమును తెలియపరుచును.

ఆశ్వా—5. సర్వజనసమష్టి ధర్మాచరణవిధిని తెలియపరుచును.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము .....
విభాగ సంఖ్య .....

ఓం

శ్రీ గురుభ్యోనమః

జాతీయసమష్టిధర్మతత్త్వరహస్యము

పరిశమాశ్వాసము.

—♦ పరిశమభాగము. ♦—

ఋగ్వేదజగత్సృష్టిక్రమవిచారణ.

పరిపంచోత్పత్తిక్రమము.

సుజనులారా! ఆదియందు శ్రీభగవంతునివలన జగత్సృష్టిగలిగిన విషయమునుగురించి హిందూమతమునకు పరిశమవేదంబైన ఋగ్వేదమయొక్క 11 వ అధ్యాయమునందును, నాలుగవ వేదంబైన అధర్వణవేదంబుయొక్క 2వ అధ్యాయమునందును, శివ విచారణ భాగవత, బ్రహ్మాండ పురాణములచేతనున్న భేదభేదములుగా సృష్టిక్రమవిచారణ తెలియవచ్చుచున్నయది. అందు యీ త్రివిధజగత్సృష్టి విధానమును గురించి యీ గ్రంథమయొక్క తృతీయాధ్యాయాంతములోపల సక్రమముగా వ్రాయబడును. విజ్ఞులు వివాదములేక గ్రహించునది. ఇక పరిశోపనిషదాదిగాగల మతికొన్ని గ్రంథములయందు కథాసందర్భానుసారముగా

జగత్సృష్టివిచారణను గురించి వ్రాసియున్నది. అయినను యీపైన చూపించినటువంటి ఋగ్వేదాది త్రివిధపరిమాణముల ననుసరించి యేవాక్యభేదమైనప్పటికిని అనుభవరహస్యార్థము ఒకటిగనే వచించబడియుండును. కనుక చదువరులు సకారణముగా గ్రహించునది.

ఇందు ప్రథమవిచారణ ఋగ్వేదము.

తదంతర్గతమైన ఐతరేయోపనిషత్తు ప్రామాణ్యమిచ్చుచు యీ గ్రంథమున వ్రాయబడుచున్నది. గ్రహించునది.

శ్రుతి :—హరిః ఓమ్, ఆత్మావా ఇదమేక ఏవాగ్రఆసీత్, నాన్యత్కిఞ్చనమిషత్, స ఈక్షతలోకాన్ను సృజాఇతి.

—ఐతరేయోపనిషత్ 1 అ. 1 ఖణ్డము.

తా॥ ఈ ప్రపంచము సృష్టికిపూర్వము పరమాత్మ అద్వితీయుడై సర్వజ్ఞుడై సర్వశక్తిగలవాడై ఋత్విపాసాది సకలసంసారధర్మములులేనివాడై, నిత్యుడై, పరిశుద్ధుడై, బుద్ధుడై, ముక్తుడై, జన్మములేనివాడై, వార్ధక్యములేనివాడై, మరణములేనివాడై, కేవలమాత్మమాత్రుడై యుండెను. ఇట్టి పరమాత్మ లోకములను, లోకపాలకులను సృష్టింపదలంచెను.

శ్రుతి :—స ఇమాల్లోకానసృజత అమ్భో మరీచీర్మరమాపో ఽదోఽమ్భఃపరేణ దివంద్యౌఃప్రతిష్ఠాఽన్తరిక్షం మరీచయఃపృథివీమరోయా, అధస్తాత్తా ఆపః.(2)

తా॥ ఆ పరమాత్మయే యీ లోకములను సృజించెను. (ఎట్లనగా ఇంద్రజాలకుడు తనను తానే స్వశక్తిచే ఆకాశము నందు నడచునానినిగా నియమించుకొనినట్లు). స్వశక్తియుక్తుడగు పరమాత్మ ప్రపంచమును సృజించెను. ప్రథమమున అంభస్సు మొదలగు లోకములను సృజించె నని శ్రుత్యంతరమందే చెప్పబడియున్నది. అంభస్సులోకము ద్యులోకమున కావల నున్నది. ఈ లోకము వర్షించు జలమును భరించునదిగనుక అంభస్సులోక మని పేరుగలిగెను. ఈ లోకమునకు ద్యులోక మాధారముగా నున్నది. ద్యులోకమునకు దిగువ అంతరిక్ష లోకము అనగా సూర్యుడుండులోకము ద్యులోకమున కాధారముగ నున్నది. ఈలోకమునకు దిగువ భూలోక మాధారముగా నున్నది. ఈ భూలోకము సర్వభూతములయొక్క జనన మరణాదులకు స్థానభూతముగా నున్నది. దీనికి దిగువ అప్పులు అనగా జలమయమైన లోకము భూలోకమున కాధారముగ నున్నది. ఈవిధముగా పరమాత్మ ప్రాణులెల్లరును కర్మఫలము లనుభవించుకొరకు అంభస్సు, మరీచి, భూమి, అప్పు, అను నాలుగులోకములను క్రమముగా నొకదాని క్రింద నొకటి సృజించెను.

శ్రుతి॥ స ఈక్షతేమేనులోకాన్లోకపాలాన్ను సృజాఇతి,
సో ద్భ్యఏవ పురుషం సముద్ధృత్యామూర్ఛయత్. (3).

తా॥ ఆపరమాత్మ నాచే సృజింపబడు లోకములను

పాలించువారు లేనిచో ప్రయోజనము లేదని తలంచి కుమ్మరి కుండలు చేయుటకు భూమియందుండి మంటిని ముద్దజేసి యెత్తు నట్లు పరమాత్మయు తన స్వసంకల్పమాత్రమున జలమునం దుండియే యొకపురుషుని శిరఃపాణ్యాద్యవయవములతో నైకి నెత్తెను. అనగా ప్రధానముగా గల పంచభూతములనుండి అంభస్సు మొదలగు లోకముల నెట్లు సృజించెనో అట్లు వాటి నుండియే పురుషుని నిర్మించెను.

శ్రుతి:—తమభ్యత పత్తస్యా ..... (4)

తా॥ ఆపరమాత్మ పురుషాకృతియగు యీ పిండమును గూర్చి ఆలోచించెను. అంచున పురుషాకృతియగు యీ పిండ మునకు వాక్కు గలిగెను. అనాగతింద్రియమున కధిష్ఠానదేవత యగు అగ్నిగలిగెను. పిమ్మట ముక్కులు గలిగెను. ముక్కులనుండి ప్రాణము గలిగెను. ఈ ఘ్రాణేంద్రియమునుండి దాని కధిష్ఠానదేవతయగు వాయువు గలిగెను. తరువాత నేత్రములు గలిగెను. నేత్రములనుండి నేత్రేంద్రియము గలిగెను. నేత్రేంద్రియమునుండి దాని కధిష్ఠానదేవతయగు సూర్యుడు గలిగెను. పిమ్మట శ్రోత్రములుగలిగెను. ఆశ్రోత్రములనుండి శ్రోత్రేంద్రియము గలిగెను. శ్రోత్రేంద్రియమునుండి దాని కధిష్ఠానదేవతలగు దిక్కులు గలిగెను. అనంతరము చర్మము గలిగెను. చర్మమునుండి రోమములుగలిగెను. రోమములనుండి దాని కధిష్ఠానములగు తరు గుల్మ లతాదులు గలిగెను. తరు

వాత అంతఃకరణాధిష్ఠానమగు హృదయముగలిగెను. హృదయమునుండి మనస్సుగలిగెను. మనస్సునుండి దాని కధిష్ఠానమగు చంద్రుడు గలిగెను. పదంపడి సకలవాయుబంధనస్థానమైన నాభి గలిగెను. నాభినుండి అపానవాయువుతో గూడిన పాయ్వింద్రియము గలిగెను. పాయ్వింద్రియమునుండి దాని కధిష్ఠానమగు మృత్యువు గలిగెను. ఆమీద గుహ్యేంద్రియము గలిగెను. గుహ్యేంద్రియమునుండి శుక్లము గలిగెను. ఆశుక్లమునుండి దాని కధిష్ఠానములగు జలమును (ప్రజాపతియు)ను గలిగెను. ఇట్లు పరమాత్మ విరాట్స్వరూపమైన ప్రథమపురుషునకు అవయవాద్యవయవములును వాటి కధిదేవతలును సంపూర్ణముగా (పంచీకరణ ప్రకారము) సృజియించెను.

శ్రుతి:—తా ఏతా దేవతాః సృష్టా.....ద్వితీయఖణ్డ (1)

తా॥ పరమాత్మచే లోకపాలన కొరకు విరాట్స్వరూపునినుండి సృజింపబడిన సూర్యచంద్రాంగారకాది దేవతలు అజ్ఞానము, కామము, కర్మము, జన్మము, దుఃఖము అనునవియే జలముగా గలిగినదియు, క్రూరములగు రోగములే మొసళ్లుగా గలిగినదియు, ఆద్యంతములు లేనిదియు, సత్యము, ఆర్జవము, దానము, దయ, అహింస, దమము, శమము, ధృతి, నీ మొదలగు ఆత్మగుణములైనను పాథేయము (అనగా మార్గమందలి భోజనము) చే నిండింపబడిన జ్ఞాన

మను తెప్పగలిగినదియు, మోక్షమే తీరముగా గలిగినదియు నగు నీ సంసార మను మహాసముద్రములోబడిరి. అనంతర మా పరమాత్మ విరాట్పురుషునకు ఆకలిదప్పులు గలుగజేసెను. ఆపురుషునకు గలిగినందువలన ఆతనియందు నివసించియుండు అగ్న్యాదిదేవతలందరును ఆకలిదప్పులచే పీడింపబడిన వారై పరమాత్మను గురించి యిట్లు స్తుతించిరి. 'జగన్నియంత వగు భగవంతుడా! మేము యెచ్చట నివసించి యీ ఆకలిదప్పులు దీర్చుకొనవలయునో మా కాయధిష్ఠానమును జూపించు' మని ప్రార్థించిరి.

శ్రుతి:—తాభ్యోగామానయత్తా అబ్రువన్నవై .....(2)

తా॥ ఇట్లు అడిగిన దేవతలకొరకు ఆ పరమేశ్వరుడు పూర్వమువలెనే ఆయుదకములనుండియే, యొకపిండము నెత్తి గోవుగా నిర్మించి దేవతలకగపరచెను. ఇది మాకు సమర్థమైనది కాదనిరి. పిమ్మట ఆ భగవంతుడు గుఱ్ఱమును నిర్మించి యాదేవతల కగపరచెను. ఇదియును మాకు సమర్థమైనదికాదనిరి. (అనగా యీ గోవు, అశ్వములను నిర్మించి యీదేవతలకు జూపించి మీ రీగోవులోగాని గుఱ్ఱములోగాని ముందు విరాట్పురుషునినుండి మీ రేయే యవయవములనుండి జనించితిరో అట్లే యీగోవుయొక్క నేత్రములసూర్యుడును, మనస్సున చంద్రుడును ఇట్లే ఆయా యింద్రియముల యందు ఆయా అధిష్ఠానదేవతలుగా ప్రవేశించి నివసించి గోవు

నందుగాని, అశ్వమునందుగాని జీవించుడని శ్రీభగవంతుడు సెప్పగా దేవతలు 'మాకు' యీగోవు అశ్వము అధిష్ఠానస్థానము నకు చాల'వనిరి. అందువలన్ మరల పరమాత్మ)—

శ్రుతి:-తాభ్యః పురుషమానయత్తాఅబ్రివన్సుకృతం బతేతి పురుషోవావసుకృతమ్, తాఅబ్రీవీద్యథాయతనం ప్రవిశతేతి(3)

తా॥ పిమ్మట పూర్వమువలెనే ఆ యుదకములనుండి ఒక పురుషుని నిర్మించి దేవతలకు చూపించగా వారు సంతసించి యీ మనుష్యాకారము సుకృతమైనది. మంచిదే, ఇందు ప్రవేశించెదమనిరి. (అట్లు పరమాత్మఆజ్ఞప్రకారము ముందు కనబరచునట్టి పంచీకరణచక్రమునందు ఏయే యింద్రియమునకు ఏయే అధిదేవత చూపింపబడునో అదేప్రకారము).

శ్రుతి:—అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశద్వాయుః..(4)

తా॥ ఇట్లీమానవుని యొక్క శరీరమునందు సర్వావయవములలో అగ్న్యాదిదేవతలందరు పరమాత్మయాజ్ఞను బొందిరి, రాజాజ్ఞను బొందిన సేనాధిపతులు పట్టణంబున ప్రవేశించినట్లు, యీమానవదేహమున దేవతలందరు ప్రవేశించిరి. ఎట్లనగా వాక్కునందు అగ్నిహోత్రమును నాసికమునందు ప్రాణమును నేత్రములయందు సూర్యుడును శ్రోత్రముల యందు దిగధిదేవతలును మనస్సున చంద్రుడును చర్మము

నందు వృక్షములగు రోమములును అపానమున మృత్యువును గుహ్యమున జలంబును ఇట్లు ప్రవేశించిరి.

శ్రుతి:—త మశనాపిపాసే అబ్రూతా.....(5)

తా॥ ఇట్లా దేవతలు మనుష్యశరీరమును బొందిన వెంటనే క్షుత్పిపాసలు భగవంతునిగురించి మేము ప్రవేశించుటకు స్థానము జూపించుమని యడిగిరి. అంతట శ్రీ భగవంతుడు ఓక్షుత్పిపాసలారా! మీరు ఏదేని చేతనపదార్థమును అనగా మనుష్యాది భూతములయందు ప్రవేశించినగాని మీరు భుజించుటకు వలనుపడదు. కనుక మీరు అధ్యాత్మదేవతలైన యీ యింద్రాదిదేవతలందు ప్రవేశించుడు. మీకు జీవనము విభాగించి యిచ్చెద, ననెను. అట్లు సృష్ట్యాదియందు భగవంతుడు ఆయా దేవతలకు ఆహారవిభాగములు చెప్పినందువలననే యిప్పుడు మనము ఏయే దేవతనుగురించి ఆరాధింతుమో ఆయా చరు, పురోడాశనాదులు ఆయా దేవతలకే చెందుచున్నవి. (అధ్యాత్మదేవత లనగా వ్యష్టిస్వరూపమగు మానవదేహమందుండు దేవతలు, అధిదేవత లనగా సమష్టిస్వరూపుడైన విరాట్టుదేహమందుండు దేవత లని యెఱుంగునది.) అంతమరల శ్రీజగన్నియంతయగు పరమాత్మ యిట్లు తలంచెను.

శ్రుతి:—సాఈక్షతేమేనులోకాశ్చలోకపాలాశ్చాన్న మే
భ్యఃసృజాఇతి (తృతీయఖణ్డము) (1)

తా॥ నాచే లోకములును లోకపాలకులును సృజింప బడిరి. ఆలగ్న్యాదిదేవతలకు ఆహారము లేనిచో స్థితిగలుగదు. కాబట్టి నేను వారికొరకు అన్నమును సృజించెద నని ఆలో చించెను.

శ్రుతి:—సోఽపోఽభ్యతపత్ తాభ్యోఽభితప్తాభ్యోమూర్తి రజాయత, యమూవైసామూర్తి రజాయతాన్నం వై తత్ (2)

తా॥ ఆజగదీశ్వరుడు అన్నమును సృజింప డలచిన వాఁడై మునుజెప్పబడిన జలమునుండి మిక్కిలి కఠినమై శరీర పోషణోపయోగమై స్థావరజంగమాత్మక మగు నొకమూర్తిని గలిగించెను. అదియే అన్నమైనది.

శ్రుతి:—తదేనతృష్ణ్యం...(3),(4),(5),(6),(7),(8),(9),(10)

తా:—ఇట్లు సృజింపబడిన యన్నమును మునుసృజించి నదేవతల కభిముఖముగా నుంచగా ఆయన్నము ఆలోకపాలకు లనుజూచి వీరు నాకు మృత్యువు లని తలచి పారిపోవుట కుప క్రమించెను. అంత మొదటపుట్టిన విరాట్పురుషుడు ఆయన్న మును వాక్కుతో వ్యాహృతి బొందగోరెను. కాని అట్లు గ్రహించుటకు వీలు కాకపోయెను. అట్లు నాసికముతో నాఘ్రాణించియు, శ్రోత్రములచేత, నేత్రములచేత, ఇట్లు సర్వేంద్రియములచేత స్పర్శముచే గ్రహించుటకు ప్రయత్నించెను. కాని వీలుగాకపోయెను. అనంతర మా విరాట్పురుషుడు

ఆయన్నమును అపానవాయువుచే ముఖద్వారము మూలముగా గ్రహించి భుజించెను. అందువలననే ఇప్పుడు సకలజీవులును ఆహారమును ముఖద్వారమునే భుజించుట గలిగెను.

శ్రుతి:—సాఈక్షతకథం, ... (11)

తా॥ ఆపరమాత్మ యిట్లు లోకములను లోకపాలకులను సృష్టించి వారి కాహారమును గలుగజేసినపిమ్మట, పట్టణమునకు రక్షకు లెట్లో అట్లే శరీరమను పట్టణమునకు రక్షకులగు, అగ్న్యాదిదేవతలను యీ శరీరమందు ప్రవేశింపంజేసి తాను లేనియెడల యీపిండ మెట్లుజీవించునని తలంచి నేనీపట్టణమునకు రాజువలె అనగా రాజు వేరైసేవకులు మొదలైనవారు నేయునట్టి స్తోత్ర సేవకావృత్తులకు సాక్షియై యుండునట్లు నేనీ శరీరమందు దేహేంద్రియాదిసకలవ్యాపారములకును ఆయా దేవతలకును కర్తనగు సాక్షినై భోక్తనై యుండెదనని నిశ్చయించి నేనీ శరీరములో యేమార్గమున ప్రవేశింపనగును యీ వాగాదీంద్రియములు చేయుచుండు వ్యాపారముల నన్నిటిని ప్రత్యేకప్రత్యేకముగా ఇది, ఇది యని విభజించి తెలిసికొనెడి నేను యెవడను అని విచారించెను.

శ్రుతి:—సా ఏతమేవ సీమానం..... (12)

తా॥ ఆపరమాత్మ యీ శరీరములో ప్రవేశించుటకు యిట్లు యోచించెను. నాకార్యము లన్నిటిని నెరవేర్చుటకు నాసేవకుడైన పాణము ప్రవేశించు మార్గములు రెండింటిలో

నేను శిరోగ్రభాగమున అనగా బ్రహ్మరంధ్రమును భేదించు కొని ప్రవేశింతునుగాక యని నిశ్చయించి కపాలమును చీల్చు కొని ప్రవేశించెను. ఇట్లు యీ మార్గద్వారముగా జొచ్చి బ్రహ్మానందము ననుభవించుటంబట్టి ఆస్థానము నానంద మనం బడెను. ఇట్లు ప్రవేశించిన జీవాత్మకు యీ శరీరమందు క్రీడా స్థానములు మూడుగలవు. (1) జాగ్రత్కాలమందు కుడి కన్ను (2) స్వప్నకాలమందు మనస్సును (3) సుషుప్తికాల మందు హృదయాకాశము అనునవి స్థానములు.

శ్రుతి:—సజాతోభూతా ..... (13)

తా॥ ఆపరమాత్మ ఆశరీరమందు జీవాత్మగా ప్రవే శించి జననమరణాదులచే వ్యష్టిభావనతో సంకటమొందితుదకు కొన్ని జన్మములకు ఒక్కొక్క–శరీరమునందున్న ప్రత్యగాత్మ గురుప్రజ్ఞానబోధితడై తన నిజస్వరూపమును దెలిసికొనిస్వప్న మువంటి యీప్రపంచమునందుగల భూతకోటిని జూచి నేను యిన్నియు బ్రహ్మమునకంటె భిన్నమైనవనిచెప్పుదునాయేమి? అని ఆలోచించి బ్రహ్మమునకంటె భిన్నమైన దేదియును లేదని నిశ్చయించును. (ఇట్టి సర్వభూతకోటిశరీరములును "క్షేత్ర క్షేత్రజ్ఞంచాపి మాంవిద్ధి, సర్వక్షేత్రేషు భారత" అనగా అర్జు నా! యీ సర్వభూతకోటిశరీరములలోనేను నివసించియుండుటకు పురంబులు అని శ్రీకృష్ణపరమాత్మ ఆనతిచ్చినటుల యెల్ల యిండ్లలోగల దీపము లన్నియు ఒక్క–అగ్నిస్వరూపమే అయి

ఒకదాని కొకటి భేదము లేనట్లు యీసర్వభూతకోటి యనెడు శరీరము లనే పురంబులలో గల ఆత్మస్వరూప మొక్కటియే, కరచరణాద్యవయవములు పంచభూత విభాగము నొక్కటియే, ఆ యా స్థానాధిష్ఠాతలగు దేవతాస్వరూపము లొక్కటియే, గనుక మానవులందుజాత్యాదిభేదభావన లేదని వేదసమ్మతము.

ఋగ్వేదీయ ఐతరేయోపనిషత్.

ద్వితీయోఽధ్యాయః-అథప్రథమః ఖణ్డః.

శ్రుతి॥ ఓం పురుషేహవా.....(1)

తా॥ ఈ జీవుడు అజ్ఞానమును కామ్యకర్మాభిమాద్యన మును గలవాడై యజ్ఞయాగాది సుకర్మల కొన్నిటి నాచరించి ధూమాదిమార్గముగా చందుని బొంది అచట పుణ్యము తీర గానే "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి" అనగా స్వర్గాదిలోక ములకు పోయినవారు పుణ్యము తీరిపోగానే మరల యీ మర్త్యలోకమున బుట్టుదు రను గీతావాక్యానుసరణి యీ జీవుడు అన్యలోకము నుండి వర్షము మొదలగువాని ద్వార ముగా ధాన్యాదులందు జేరి అన్నమై పురుషాగ్నియందు హోమముచేయబడి రసము మొదలగువానిమూలముగా పురు షునియొక్క గర్భమున ప్రవేశించి అచట కొన్నా ళ్లుండి మరల యెప్పుడు పురుషుడు శుక్లమును స్త్రీయం దుంచు చున్నాడో అప్పుడు తండ్రియగు పురుషుడు జీవుని సృష్టించు

చున్నాడు. ఇట్లు పురుషదేహమునుండి జీవుడు రేతోరూపమై బయటకువచ్చుటయే జీవుని మొదటిజన్మము.

శ్రుతి:—తత్ స్త్రియా అత్మభూయమ్, గచ్ఛతి యథా(2)

తా॥ పురుషునిచే స్త్రీగర్భమునం దుంచబడిన శుక్లము వృద్ధిబొందుచున్నప్పటికిని స్త్రీకి స్తనాద్యవయవములవలె నుండునుగాని భారము లేదు. ఆ గర్భిణీస్త్రీ తన భర్త యుదరంబునందలి శుక్లము తన యుదరమున జేరిన దని తెలిసికొని దానిని అనుకూలాద్యాహారాదులచే వృద్ధిబొందించుచున్నది.

శ్రుతి:—సాభావయిత్రీ భావయితవ్యా భవతి.....(3)

తా॥ ఇట్లు గర్భమును వృద్ధిబొందించుచున్న యా స్త్రీ భర్తచేత సంరక్షింపబడుచున్నది. ఆ స్త్రీయు ఆగర్భమును గర్భధారణవిధితో కర్మపరికారము భరించుచున్నది. ఆతండ్రి యగు పురుషుడును పుత్రజన్మమునకుముందు గర్భాధానమును, సుఖప్రసవము కలుగుటకొరకు సీమంతాది సుకర్మల నాచరించుచు పుత్రజన్మానంతరము జాతకర్మాదులచేతను స్త్రీ గర్భము కాపాడుచు పోషించుచున్నాడు. ఇట్లు పురుషుడు గర్భమును సంరక్షించుట యనునది తన్ను తాను సంరక్షించుకొనుట యగుచున్నది. ఇట్లు పురుషుడు స్వసంతానము గనుట యనునది భగవంతుని పరిపంచసృష్టియనే యజ్ఞమునందు తనవంశమునే తీగను వృద్ధిబొందించుట కని యెరుంగునది. ఈపరికారము సకలజీవులును వానివాని సంతానవంశపరం

పరలచే సృష్టిని పోషించుటయే భూతకోటిధర్మము అని యెరుం గునది. కనుక జీవుడు యీరీతిగా తల్లిగర్భములోనుండి కర చరణాద్యవయవములతోగూడి భూమిలో బయటకు వెడ లుట రెండవజన్మమగుచున్నది.

శ్రుతి:-సోఽన్యాయమాత్మాపుణ్యేభ్యఃకర్మభ్యఃప్రతిధీయతే
అథాస్యాయమితరఆత్మాకృతకృత్యోవయోగతఃప్రేతిస్వ
ఇతఃప్రయన్నేవ పునర్జాయతే, తదస్య తృతీయం జన్మ.
——ఐతరే. 2 అ. 3. ఖణ్డ.

తా॥ ఇట్లు ఆ తండ్రికి యీ కుమారుడు గలుగుట తండ్రిసంబంధమైన గృహస్థపుణ్యకర్మల నన్నిటిని నితడు మరల ధరించి నడచుచున్నాడు. అనగా ఈ తండ్రి తనకు బదులుగా యీ పుణ్యకర్మలయందు తన కుమారుని నియమించి తాను తృిఋణవిముక్తుడై మృతినొందుచున్నాడు. అనంతరము యీ కుమారుడు తన తండ్రియాజ్ఞ నెరవేర్చుటకు ఆ గృహస్థానమందు అధిష్ఠించుటయే మూడవ జన్మము. దానితో నీతడు సంసారమును బొందుచున్నాడు.

అనగా పృితిమానవుడు పృిథమమున తండ్రిశరీరమునందు మిక్కిలి అశుచియైన రేతోరూపముగానుండుట మొదటిజన్మము. అనంతరము తల్లిగర్భమున కరచరణాద్యవయవములతో బెరిగి బయటవచ్చుట రెండవజన్మము. తదుపరి పెరుగుచుండగా తండ్రియాజ్ఞచొప్పున గృహస్థధర్మము నెరవే

ర్చుటకు ప్రవేశించుట మూడవజన్మము. ఈవిధముగా అవిద్యా కామకర్మములుగల పరితిజీవుడు త్రివిధజన్మములతోత్రివిధ అప్పులతో సంసారమును బొందుచున్నాడు.

సుజనులారా! ఈవిధముగా (శ్రీ) భగవంతునిచే జగత్సృష్టినిర్మాణసమష్టితత్త్వరహస్యమును గుఱించి హిందూ మతమునకు పరిథమవేదంబైన ఋగ్వేదముయొక్క 11 వ అధ్యాయమునందు చెప్పబడియుండెను. ఇట్లు పరమాత్మచే పరిపంచము పరిథమమున సృజింపబడునపుడు పంచభూతముల సమ్మేళనచే జలంబునుండియే దేవమనుష్యాది సర్వజీవులను సృజించెననియు అందు మానవులగు పరితియొకనికి తండ్రి గర్భపరివేశాదిగాగల మూడుజన్మములను బొందుమన్నాడనియు అందు పరితియొకమనుష్యుడును యీలోకములో భగవదాజ్ఞానురూపములైన మూడుపనులు దీర్చవలసియున్నాడనియు అవి యేవేవి యనగా మాతాపితరుల పోషించి వారి సంబంధమైన గృహస్థాసుకర్మభారమును తాను వహించి (శ్రీ) భగవానుని జగత్సృష్టివృద్ధినిమిత్తము స్వసంతానము బడయుటయును.

రెండవది ఇందాదిదేవతల తృప్తికొఱకు దైవారాధన జేయుచు అతిథి అభ్యాగతుల పోషణతో భూతదయగలిగి ధార్మికుడై వర్తించుటయును.

మూడవది సత్యసమష్టి, సద్గురుభక్తి, దైవభక్తి సాంప్రదాయకుడైన యొకసద్గురునివలన తనను యీలోకమునకు బంపించినవా డెవ్వడో తానెవరో యిట్టిరహస్యతత్త్వవిచారణదెలిసికొని స్వానుభూతిని బొంది చిత్తవిశ్రాంతి, నిత్యానందానుభూతి నిర్మమత నిర్వికారముకలవాడై యీ లోకమున నటించుచు తనయొద్దకు నెవ్వరైనను ఈ బ్రహ్మవిద్యను చెప్పుమని శమదమాదిసాధనచతుష్టయములుగల మనుజుడు వచ్చి బోధించుమని ప్రార్థించినయెడల వారల కీ విద్య జెప్పుచుండుటయు, ఈ మూడుధర్ములును ప్రతియొకమానవునకు మూడుఋణములై తీర్పించుకొనుటకు ఎదురుచూచుచున్నవి. కనుక ప్రతిమానవుండును ఈ గ్రంథమునందు రెండవ అధ్యాయమున నిరూపించుప్రకారము గృహస్థాశ్రమమున జేరి పితృఋణము. దేవఋణము, ఋషిఋణములను తీర్చుకొని ఇహపరసౌఖ్యంబు లనుభవించుదురుగాక.

ఋగ్వేద ప్రపంచసృష్టిక్రమణవిచార సమాప్తము.

ద్వితీయభాగము.

అథర్వణవేద జగత్సృష్టి క్రమవిచారణ

తదంతర్గతంబైన ముండకోపనిషత్.

శ్రుతిః—యథాసుదీప్తాత్పావకాద్విస్ఫులింగాః, సహస్రశః
ప్రభవంతేసరూపాః, తథాక్షరాద్విధాః సామ్య,
భావాః ప్రజాయన్తే, తత్రైవాపియన్తి

తా॥ మండుచున్న అగ్నిహోత్రమునుండి అగ్నిరూపములగు నిప్పురవ్వలు లెక్కలుద్భవించుచుండునో అట్లే స్వయంప్రకాశస్వరూపమైన పరమాత్మనుండి పరమాత్మాంశంబులగు జీవకోటులుద్భవించుచున్నవి. (అందు కనుగుణముగా శ్రుతిప్రమాణము.)

శ్రుతి:—యతోవా ఇమాని భూతాని జాయన్తే,
యేన జాతాని జీవంతి
యత్ప్రయంత్యభిసంవిశంతి, తత్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ.

తా॥ అనగా ఏపరమాత్మనుండి సమస్తజీవకోటులుద్భవించుచున్నవో, ఏ పరబ్రహ్మమునుండి సమస్తభూతములు జీవించుచున్నవో మరల యేదొక్క పరమాత్మయందు లయంబు గొందుచున్నవో అదే పరబ్రహ్మమని తెలిసికొన్నచో తాను బ్రహ్మస్వరూపు డగునని వై తిరీయము. తత్సంబంధమగు మఱియొక ప్రమాణము.

శ్రుతి.—బ్రహ్మ భేదేన జానాతి, స ముక్తిం నైవపద్యతే
సమానంసర్వజంతూనాం, బ్రహ్మసూత్రేణ కథ్యతే.

తా॥ ఎవడు పరమాత్మను భేదబుద్ధితో జూచునో వాడు ముక్తి నొందజాలడు. పరబ్రహ్మము సర్వజంతువులయందు సమానముగ నున్నదనియు; అబ్రహ్మమే యన్నియాత్మలనియు శ్రీ వేదవ్యాసులు బ్రహ్మసూత్రముచే నుడివెను. అనగా ఇచట భూతములను భేదబుద్ధితో జూచుటయే పరబ్రహ్మ

మును భోగించుట యని సమష్టితత్వరహస్యము వెల్లడించుననని గమనించునది. అందువలననే.

శ్లో॥ జ్ఞానం సర్వాంతరం భాతి, కూటస్థాత్మస్వరూపకం
పరిజ్ఞామాత్రి మిదం సూక్ష్మం, కోపిజానాతిపుణ్యకృత్.

తా॥ అనగా సమస్తప్రాణికోటుల హృదయమునందు పరిజ్ఞామాత్రియై వెలుగుచుండు కూటస్థాత్మస్వరూపమైన ప్రత్యగాత్మ పరికాశించుచున్నది. కనుక అట్లు "మమాత్మా సర్వ భూతాత్మా" అను న్యాయంబున నన్ని యింట్లలో అనేక రూపములతో అగ్ని ఒక్కటియె దీపపుజ్యోతులై ప్రకాశించు చున్నట్లు, పరమాత్మయు పిపీలికాదిబ్రహ్మపర్యంతముగల భూతకోటిశరీరంబులందు పరిత్యగాత్మస్వరూపములతో వెలుంగుచున్నది. అట్టి తనయాత్మను పుణ్యకర్మలు సేయువా డెవ్వడెరుంగకుండును. అని ఋభుగీత వచించెను. కాన సుజనులారా !

"ఏకమే వాద్వితీయం బ్రహ్మ" యనియు
"సర్వం ఖల్విదం బ్రహ్మ" యనియును

అనగా సర్వం బ్రహ్మమే, తదన్యం కించిత్ నాస్తి నాస్తి, లేదు. "బ్రహ్మసత్యం జగన్మిథ్యా" అను శ్రుతిప్రమాణముల ననుసరించినట్లు ఆత్మజ్ఞులచే సదా శిష్యపరంపరా శ్రవణ మననాదితత్త్వానుభవవిచారణ పొందబడుచున్నది ఎట్లన.

శ్రుతి॥గా॥ "ఏమీలేదు యీయుత్త బట్టబయలు." అనగా రూపనామక్రియలతో గూడికొనినటువంటి నీకుదోచుచున్నటువంటి యే దృశ్య జాలమున్నదో అది యంతయు,

శ్రుతి:—యథాతరంగకల్లోలైర్జలమేవ స్ఫుర త్యలం,
ఘటనామ్నా యథాపృథ్వీ పటనామ్నాహి తంతవః,
జగన్నామ్నా చిదాభాతి, సర్వం బ్రహ్మైవ కేవలం.

తా॥ సముద్రపునీటినుండి తరంగములు, ఉప్పు, ఫేనము గలిగినప్పటికిన్ని అవి జలముకన్న వేరు గానట్లును, మన్నొక్కటే బుంగలు, చట్లు, కుండలు అను నానావిధనామములు పొందినప్పటికిన్ని అవి యన్నియు, మట్టికంటె వేరు గానట్లును, నూలొకటే దుప్పటి, ధోవతి, యుత్తరీయంబులను నానావిధనామముల బొందినప్పటికిని నవన్నియు నూలుకంటె వేరు గానట్లును, అట్లే మీకు గోచరించు ఈ నానావిధ నామరూపములబొందు దృశ్యజాల మంతయు పరబ్రహ్మముకన్న వేరుగాదు. అట్టి పరమాత్మ రూపనామక్రియలు లేక నిర్వికారనిరంజననిగమాగోచరమై బయలుస్వరూపమున దనరారుచుండును. అయితే ప్రత్యక్షస్వరూపము శాశ్వతముగా సృష్టిగోచర మగుచున్నట్లు శ్రుతులు ప్రతిపాదించుచున్నవే? ఇట్టి సృష్టి ఎవ్వరును సంకల్పకర్తలేకయె యెట్లు జరుగుచుండునని శ్రుతి ప్రతిపాదించుచున్నదని ప్రశ్నచేయుదువేని అందులకు సమాధానము.

శ్రుతి:—అథపరాయయా, తదక్షరమధిగమ్యతే యత్తదదృశ్యమగ్రాహ్యం, అగోత్రం అవర్ణమచక్షుశ్శ్రోత్రం, తదపాణిపాదం, నిత్యం విభుం, సర్వగతం, సుసూక్ష్మం. తదవ్యయం యద్భూతయోనిం, పరిపశ్యంతిధీరాః.

—ముండకోపనిషత్.

తా॥ తరువాత పరా (ఉత్కృష్ట) విద్య చెప్పబడును. ఏవిద్యచే సాక్షా దా పరతత్త్వము తెలియబడునో అది పరా విద్య. ఆయక్షరతత్త్వము, అదృశ్యము, అగ్రాహ్యము, గోత్ర రహితము, వర్ణరహితము, చక్షుశ్శ్రోత్రరహితము, పాణిపాద రహితము, నిత్యము విభుసర్వవ్యాపి, అతిసూక్ష్మము, నాశ రహితము. అదే భూతములకు కారణము. ఆతత్వమును జ్ఞానులు సాక్షాత్కరింతురని శ్రుతియే వక్కాణించుటచేత.

నీకు యీ ప్రత్యక్షముగా గోచరించుచున్న భూత కోటి మొదలుగాగల దృశ్యపదార్థము లన్నియు బ్రహ్మము గానే యెరుంగుము. ఎట్లనిన. తటాకజలమందు గలుగుచున్నట్టి అలలు, జలచరము లాదిగాగలవి నీటికంటె వేరుగాక నీటికి. సంకల్పమును లేక ఆ రూపకములుగా మారుచున్నట్లు పరమాత్మయు, పరిపూర్ణమై, నిత్యమై నిర్వికారమై నప్పటికిని. తానే యీ దృశ్యస్వరూపముగా తన కెరుక లేకయే స్వభావజన్యముగా పరిణమించుచున్నది.

అయితే అగ్నియందు దోచినపొగ అగ్ని నావరించి రూపమును మఱుగుపఱచినట్లు పరమాత్మయందు దోచిన మాయ తనప్రజ్ఞను మఱపించి 'శుక్తి రజతభ్రాంతి' అనగా ఎండసమయమున దూరముగా ఎండలోనున్న కాకిచిప్పను జూడగా తనకు వెండి లభించె నని విభ్రాంతునిజేసి విస్తరీగించు నట్లును, "రజ్జుసర్పభ్రాంతి" అనగా రాత్రి వీకటిలోనున్న తాటిని జూచి పాము అని భ్రమింపజేసి భీతిచే నల్లాడించినచం దమునను భూతరూపముగా మారినపరమాత్మయందు దోచిన మాయాస్వరూపము తనను నావరించి వికృతి విభ్రాంతుని జేసి తనకు జనన మరణాదులు, లాభనష్టములు, సుఖదుఃఖ ములు కలవని వ్యష్టిభావన నమ్మకమును గలిగించి సృష్టి సదా జరుపుచున్నది. ఎట్లనిన-

శ్రుతి:—"మూలము లేని గుర్తెరిగే శరీరాలేమి లేవు" అనగా సృష్టికి తల్లిదండ్రియే మూలము. మఱి యెవ్వరును లేరు. ఎట్లనిన ఆకాశవర్షబిందువు వచ్చి తటాకజలమునందు పడగానే నీటికి బుగ్గబదము పుట్టినట్లు స్త్రీయొక్క కామదీవ మనెడి నదియందు పురుషరేతస్సు అనే బిందువు పడగానే "మాతృపితృసంయోగేన ఆత్మావై పుత్రనామాసీత్" అను న్యాయంబున మాతృపితృ అనుబంధముచేత వారి ఆత్మయే ఒక దీపమునుండి మరియొక దీపము ముట్టించినట్లుగా ఆ యీ దంపతులకు నుమారుగుగా మరియొక భూతస్వరూపము

జనించుచున్నది. ఇట్లే సదా ప్రకృతి గోచరించుచున్నది. ఇది సత్యసమావేశ, నిత్యానంద, నిర్విషయ, నిస్సంకల్ప, నిస్సందేహ తత్త్వానుభవుడైన సద్గురువు నాశ్రయించిన వారలకు తమయొక్క స్వస్వరూపానుభవముచే యీదృశ్యజాల ప్రపంచమంతయు అదృశ్యంబై "బ్రహ్మ సత్యం, జగన్మిథ్యా" అను శ్రుత్యర్థము స్వానుభూతికి రాగలదుగాని, మఱియొక ప్రకటకర్తవులచే యీ యర్థము తేటబడునదిగాదు. ఎందువల్లననగా

శ్రుతి:—"కలలోగన్న శరీరాలు ఏలాగో ఆలాగు" అనగా రాత్రికాలమందునీస్వప్నములో ఏనుగుల, గుర్రముల నెక్కుటయు, స్త్రీసౌఖ్యము లనుభవించుటయు, అప్పటికి యథార్థముగా దోచినప్పటికిన్నీ మేలుకాంచి జాగ్రతను బొంది తాను స్వప్నమున గాంచిన పదార్థములను విచారించగా అదృశ్యమై, అగ్రాహ్యమై, మిథ్యయై తన భ్రాంతిని తాను నిందించుకొని లజ్జావిశిష్టుడైనట్లు ప్రతియొకమానవుడును ప్రాకృతభ్రాంతి సుషుప్తినుండి ప్రజ్ఞానవ్యక్తిని బొంది తానిదివరలో నాభార్య, నాపిల్లలు, నాధనము, నాకులము, నాస్థలము అని ఆభాసముగా స్వప్నవిచారణసంతోషమును గురించి తాను బడినటువంటి వ్యర్థమాయాభిలాషను గురించి తనను తాను నిందించుకొని మహావాక్యార్థానుభవుడై నిమిత్తమాత్రముగ నివృత్తిమార్గమున విజ్ఞానమను తెప్పచే

సంసారసముద్రమును దాటుటకు కావలసిన శ్రుతి విధి యుండగా అజ్ఞానముచే ఆకాశమున ధనము సంపాదింప ప్రయత్నించినట్లు వాచాలత్వముగా యీ పైవిచారణమంతయు చెప్పుటయును సమష్టిని స్వానుభూతిని బొందనేరక వ్యష్టి వ్యసన వ్యాపారగ్రస్తులై ప్రకృతిని విడువంజాలక మాయా స్మృతి చట్టములను నమ్ముకొని విఱ్ఱవీగెడి వ్యర్థవ్యాపారులకు యీయర్థము స్వానుభూతికి కోటిజన్మములకు లభించునదిగాదు.

ఇది సత్యము సత్యము.

ఇట్లు అధర్వవేదసృష్టి విచారణ క్రమము.

ఇది శ్రీమన్నారాయణవరప్రసాదలబ్ధ పోకా వేంకటకృష్ణ దాస ప్రణీతంబైన ఋగ్వేదప్రకృతిసృష్టివిధి విచారణయు, రెండవది అధర్వవేద సృష్టి క్రమ విచారణయుగల జాతీయసమష్టి ధర్మ తత్త్వరహస్యమందు ప్రథమాశ్వాసము సర్వము సంపూర్ణము.

ఓమ్

శ్రీ గురుభ్యోనమః

జాతీయసమష్టిధర్మతత్త్వరహస్యము

ద్వితీయాశ్వాసము.

ప్రథమభాగము.

పురాణాంతర్గతంబగు

బ్రహ్మాండసృష్టిక్రమవిచారణ.

బ్రహ్మాజనన విరాట్స్వరూప నిర్ణయము

శ్లో॥ ఏకార్ణవే మహాఘోరే, సమోభూతే సమంతతః
సుష్వాపాంభసియోగాత్మా।నిర్మలో నిరుపప్లవః
సహస్రశీర్షా విశ్వాత్మా।సహస్రాక్షః సహస్రపాత్
సహస్రబాహుస్సర్వజ్ఞ । స్సర్వదేవ భయోద్భవనః.
హిరణ్యగర్భో రజసా । తమసాశంకరస్స్వయం
సత్వేన సర్వగోవిష్ణు । స్సర్వాత్మత్రయీ మహేశ్వరః
కాలాత్మా కాలనాభిస్తు । శుక్లకృష్ణస్తునిర్గుణః
నారాయణో మహాబాహు। స్సర్వాత్మాసదసన్మయః

—లింగపురాణము-పూ. భా. 17 అ.

తా॥ అన్నివైపులందు జలముచే నిండినదియు అతి భయంకరమైనదియు, చీకటిచే సర్వత్ర వ్యాపించినదియు నైయుండు సమయమునందు నిర్మలుండును దుఃఖరహితుండును, యోగస్వరూపుండును, అగు శ్రీమన్నారాయణుండు ఆజలమునందు శయనించియుండును. అట్టి సర్వజ్ఞుండగు ఆదినారాయణుండు తానే రజోగుణముచే బ్రహ్మదేవుడుగను, తమోగుణముచే రుద్రుడుగను, సత్వగుణముచే విష్ణువుగను, సర్వాధారుండైనందువలన మహేశ్వరుడుగను, కాలరూపిగను, కాలమునకు స్థానభూతుడుగను, తెలుపు నలుపు వర్ణముగలవాడుగను, నున్నాడు. ఇట్టి జగదీశ్వరుడు కోరిక గుణము లేనివాడుగ నుండినను, మహాశక్తివంతుడగు శ్రీమన్నారాయణుడు సత్స్వరూపముగను అసత్స్వరూపముగను, సమస్తస్వరూపముగను నై యున్నాడు. [అట్టి శ్రీభగవంతుడు]

శ్లో॥ ప్రకృతిం పురుషంచైవ, విద్ధ్యనాదీ ఉభావపి
వికారాంశ్చ గుణాంశ్చైవ-విద్ధి ప్రకృతి సమ్భవాన్.
— భగవద్గీత, 13 అ. 20 శ్లో.

తా॥ అనగా ప్రకృతి, పురుషులిద్దరును అనాదిగానున్నవారలనియు, అందు పురుషుడు నిర్వికారుడు, ప్రకృతి చంచలాంశము నైనదనియు.

అనిచెప్పెడు భగవద్గీతా వాక్యానురీతి అచంచలమైన యాకాశమునందెట్లు చంచలాంశమైన వాయువొకటి నైజము

గానుండెనో అట్లే శుద్ధసత్వపరిధానంబనే తెల్లనిదియగు సద్గు
ణమును గలిగియుండు నిర్వికార నిరంజన నిగమాగోచర
మైనట్టి శ్రీమన్నారాయణుని నిజస్వరూపమునందు నైజమై,
సనాతనమై తామసగుణ స్వరూపంబనే నల్లని వర్ణముగలిగి
త్రిగుణసంయుక్తంబైన, మాయాదేవి యొకటి అనగా "దైవీ
హ్యేషాగుణమయీ మమ మాయా" అను భగవద్గీతావాక్య
రీతిగా గాయత్రీశక్తి అనునది నివాసమైయుండి యొకా
నొకప్పుడు జగత్సృష్టి పరిరక్షణ గలిగించి అందు పంచభూత
విభాగముచే ఇరువదినాలుగు తత్వములు ఇరువదియైదవది
యగు జ్ఞాతయనెడి జీవుడు ఇరువదియారవదియగు సాకార
మనెడి పరిత్యగాత్మ తత్వము లనునవి గలవు. గనుకనే ఉప
నయన యజ్ఞోపవీతమునందు 27 పోగులుంచిరిగాని ఇట్టి సమస్త
తత్వపరిరక్షణస్వరూపంబైన మాయనంతయు ఇరువది
యేడవదియగునట్టువంటి శ్రీమన్నారాయణునియొక్క నిత్య
మైన నిజస్వరూపమునందు పరిళయాదికాలంబునందు లీనమగు
చుండును. పరిళయాంతమందు శ్రీ భగవంతుని ఇచ్ఛా
పరికారము జగత్సృష్టిరూపముగా పరిణమించుచుండును.
కనుక సృష్టిపరికారము వినుడు.

శ్లో॥ యోసావతీన్ద్రియగ్రాహ్య, సూక్ష్మోఽవ్యక్తస్సనాతనః
సర్వభూతమయోఽచిన్త్య, స్సఏవ స్వయముద్బభౌ

సోభిధ్యాయిం శరీరత్వా, త్సిసృక్షు ర్వివిధాః ప్రజాః
అపఏవ ససర్జాదా తాసు బీజ మపాసృజత్.
—రాజయోగ. 1 అ. 25-26 శ్లో.

తా॥ నేత్రాదీంద్రియములచే నెరుగబడని వాడును, మనస్సుచేతనే తెలియదగినవాడును, వ్యక్తముకానివాడును, శాశ్వతుడును, సర్వభూతమయుండును, చింతింపనలవికాని వాడును అగు శ్రీమన్నారాయణుండు తానే స్వయముగా (జగత్సృష్టికి) ప్రాదుర్భవించెను. అట్లు శ్రీ పరమేశ్వరుడు సకల జీవులను సృష్టింప నిచ్ఛగలవాడై తన శరీరమునందుండి మొదలు జలమును గలుగజేసి దానియందు తన శక్తిరూప మగు బీజము నుంచెను. (అందువలననే శ్రీ భగవంతునకు ఇట్లు నామకరణశబ్దోత్పత్తి గలిగెను.)

శ్లో॥ ఆపోనారా ఇతి ప్రోక్తా, ఆపోవై నరసూనవః
తాయదస్యాయనంపూర్వమ్, తేననారాయణస్స్మృతః.

అనియును "నారః, అపః, స్థానం, యస్య సః నారాయణః (అనియును.) అనగా, నారము లనగా జలము. అట్టి జలము నందు తనశక్తిరూపమునుంచి జీవులను జలమునుండియేసృష్టింప జేసినందున ఈ జీవులను నారములని చెప్పబడును. అందు శ్రీ భగవంతుడు జలజీవాంతర్భూతస్థానమయుం డగుటంజేసి నారాయణుం డని చెప్పంబడెను. అట్టి శ్రీమన్నారాయణుండు తనకు

జగత్సృష్టి జేయుటకు స్వసంకల్ప ముద్భవించగానే తన శరీరమునుండి పరిభమమున జలమును గలుగజేసి ఆ జలమునందు తనశక్తి రూపమగు బీజము నుంచగా

శ్లో॥ తదణ్డ మభవ ద్ధైమమ్, సహస్రాంశుసమప్రభమ్
తస్మిన్ యజ్ఞే స్వయంబ్రహ్మా, సర్వలోకపితామహః.
—రాజయోగ. 1 అ. 27 శ్లో.

తా॥ ఆ బీజము భగవంతుని యిచ్ఛాపరికారము స్వర్ణ మువంటి కాంతియును, సూర్యునివంటి తేజస్సునుగల అండ మాయెను. అం దుండి సర్వలోకపితామహు డగు బ్రహ్మదేవు డుద్భవించెను. (ఇదియే మఱియొక శాస్త్రాభిప్రాయమునం దిట్లున్నది.

శ్లో॥ తస్య సుప్తస్యనాభౌతు, మహత్పద్మ మభూ త్కిల
పద్మమధ్యేఽభవద్బ్రహ్మా, వేద వేదాంగభూషణః,
—హారీతస్మృతి-10 శ్లో.

తా॥ ఆ నిదాశయ్యయం దున్న శ్రీ భగవంతుని యొక్క నాభియందుండి కలిగిన గొప్పపద్మమునుండి వేద వేదాంగములు భూషణములుగాగల చతుర్ముఖబ్రహ్మ యుద్భవించెను. ఇందుల కనుగుణముగా భాగవత ద్వితీయస్కంధము-221-225 పద్యములు.

"సీ॥ ఎవ్వానినాభియం దెల్లలోకాంగసం
స్థానకారణపంకజంబు వొడమె

నం దుదయించి సర్వావయవస్ఫూర్తి
దనరారునట్టి పితామహుండు
... ... "

"శ్రీ॥ హరిపాదభక్తి రహస్యోపదేష్టయు
నఖిలదేవతలకు నధివిభుండు
నైన విధాత గల్పాదియందున, నిజా
శ్రీయపద్మమున కధిష్ఠాన మరయ
నధిగించి జలముల నన్వేషణముజేసి
నలినంబు మొదలు గానంగలేక
విసివి కృష్ణును దద్భిసరుహాసీనుడై
సృష్టినిర్మాణేచ్ఛ చిత్తమందు
జాల నూహించి తత్పరజ్ఞానమహిమ
సరణి మనమున దోపక జడనుపడుచు
లోకజాలంబు పుట్టింపలేక మోహి
తాత్ముడై చింతనొందు నయ్యవసరమున."

తా॥ అనగా శ్రీమన్నారాయణుని యొక్క నాభికమలమునుండి చతుర్ముఖబ్రహ్మ యుద్భవించి తానుజనించియున్న పద్మనాళమూలము కనుంగొనవలయునని సర్వత్ర వ్యాపించి మహార్ణవముగా నున్నట్టి జలమునందు ప్రవేశించి నాళమూలమును గనుంగొనలేక వేసారితిరుగ పద్మములోప్రవే

శించి జగత్సృష్టి జేయవలయునని సంకల్పించి ప్రయత్నించగా లోకనిర్మాణంబు సేయుటకు తనచేతగాక నల్దిక్కులను జూచి నే నెందులకు జనించితిని? నాకు తండ్రియెవరు? అని తనలో తాను చింత తలపోయుచున్న వేళ,

ఆ జలమునుండియే తప, తప, అనుశబ్దమొకటి యీ బ్రహ్మదేవునకు వినవచ్చెను. అంత నాచతుర్ముఖుండు నల్దిక్కులజూచి యెవ్వరు కనుపించనందువలన తనలో దాను యూహించి యూహించి యీశబ్దధ్వని నన్ను తపస్సు చేయుమని హెచ్చరిక చేయుచున్నదని దృఢపరిజ్ఞతో తలపోసి తాను నివసించియుండు పద్మమునందుననే ఆ బ్రహ్మదేవుడు కొన్నివత్సరములు తపస్సుచేయుచుండగా శ్రీమన్నారాయణుండు తనకి సాక్షాత్కరించెను. అంత,

క॥ వరపరమహంసగమ్య
స్మరణం దనరారు పరమపురుషుని పదపం
కరుహములకు నజుడు చతు
శ్శిరములు సోకంగ నతులు నేసిన హరియున్॥

—భాగవతం, అధ్యా 2.

పైన జెప్పిన ప్రకారము శ్రీమన్నారాయణుండు బ్రహ్మకు విరాడ్విగ్రహుండై బ్రహ్మాండాకారంబున సాక్షాత్కరించిన నజుడు శ్రీభగవంతునకు సాష్టాంగనమస్కారంబులు గావించి లేచి నిలిచి ఆవిరాట్పురుషునియొక్క అవయవ

ములలో యీజగత్సృష్టిపరికరంబులైన యీదిగువ కనుప రచునట్టి మహదహంకార పంచభూతాత్మకమగు,

తే॥ గీ॥ మహదహంకార పంచతన్మాత్రిగగన
పవనశిఖి తోయ భూ భూతపంచకేంద్రి
యపంచంబు భగవంతుసండుగనుట
సర్గమందురు దీనిని జనవరేణ్య.భాగ-2 అ-260 ప.

అను భాగవతపరిమాణమునందు యీవైన వక్కాణించినట్టి మహత్తత్వము, అహంకారతత్వము శబ్దాదులగు పంచతన్మాత్రిలు, పంచభూతములు, దశేంద్రియములు, వాటి వాటి అధిదేవతలును ఇట్లు సృష్టిపరికరములు శ్రీవిరాట్పురుషునియందు బ్రహ్మకు గోచరించెను. ఇట్టివిషయమును గురించి ఋగ్వేదాంతర్భూతంబైన ఐతరేయోపనిషత్తు పరిమాణము. శ్రీవిరాట్పురుషునియందు యీవైనజెప్పిన అధిదేవతాది పరికరములు మాత్రిమే సృష్టింపబడినట్లు ముందు యీగ్రంథాదియందు వాగ్రిసియున్నాను. ఎల్లరును గ్రహించునది. అట్లే బ్రహ్మకు యీవిరాట్పురుషునియందు యీదిగువ కనబరచు సృష్టిపరికరములు మాత్రిము గోచరించెను. ఏట్లనగా,

శ్రీవిరాట్పురుషునిముఖమునందు ఆత్మ ఆధిశక్తితో గూడుకొనియుండుటయు కంఠమునందు జీవుడు మాయాశక్తి యుక్తుడై యుండుటయు, హృదయమునందు రుద్రుడు జ్ఞానశక్తితో నుండుటయు, నాభియందు విష్ణువు దివ్యశక్తితో

నుండుటయు, గుహ్యస్థానంబున బ్రహ్మవిద్యాశక్తితో గూడుకొనియుండుటయు, పాయుస్థానంబునందు గణపతి కియాశక్తితో గూడుకొని యుండుటయు, ఇట్లు విరాట్పురుషుని యందు షట్చక్రాధిదేవతలను యీ యజుడు గాంచెను.

తిరుగ ఆ విరాట్పురుషునియొక్క కంఠమునందు ఆకాశమును, హృదయమునందు వాయువును, నాభియందు అగ్నియును, మేఢ్రస్థానంబున జలమును, మలస్థానమున పృథివియును ఇట్లు పంచభూతములను బ్రహ్మదేవుడు గాంచెను.

తదుపరి మరల ఆ విరాట్పురుషునియొక్క నేత్రములయందు సూర్యుడు, మనస్సునందు చంద్రుడు, శోణితములయందు దిక్కులు, నాసికమునందు అశ్వినీదేవతలు, జిహ్వయందు వరుణుడు, వాక్కునందు అనలుడు, హస్తమునందు ఇంద్రుడు, పాదములందు ఉపేంద్రుడు గుహ్యమునందు ప్రజాపతి, పాయువునందు మృత్యువు నివసించియుండుట ఆయాదేవతాస్థానము లీచతుర్ముఖుడు ఈ ముందుచక్రము నందు (కేవ వేజీని) కనబడు నంశము లన్నియు మాత్రము గాంచెను. కాని ముఖమునందు బ్రాహ్మణులును, బాహువులందు రాజులును ఇట్లు నాలుగు జాతులవారు మాత్రము బ్రహ్మకు గోచరింపలేదు. ఈ విషయమును గురించి ముందు వ్రాసెదను. అంత శ్రీ భగవంతుండు దివ్యమంగళ విగ్రహ రూపంబున బ్రహ్మకు బ్రసన్నవదనంబున గోచరించి యిట్లనియె.

తే॥ గీ॥ భద్ర మగుగాక నీకు నో పద్మగర్భ!
వరము నిపు డిత్తు నెఱిగింపు వాంఛితంబు
దేవదేవుడ నగు నస్మదీయపాద
దర్శనం బవధి విపత్తిదశల కనఘ. భాగ. 2 అ.

వ॥ శ్రీ భగవంతుండు బ్రహ్మను దీవించుచు నిట్లనియె. 'ఓయి వత్సా! ఈజగత్సృష్టి సంకల్పాధిష్ఠాన భ్రాంతి నీయందు పొడచూపి నీవు భక్తియోగంబున నన్ను సంతసింపజేసి యున్నందున నీకు నే సాక్షాత్కరించి సృష్టిపరిణామ పరికరంబులగు సర్వము నాయందు నీకు జూపించితిని. కనుక నీవు బ్రహ్మాండ స్వరూపుండనైన నాయందు ఏ యే స్థానంబు నందు ఏ యే అధిష్ఠాతకార్యంబులు కనుంగొంటినో అట్టిసర్వ విధాన పరికరంబులతో పిండాండ రూపంబులైన యీలోకంబునందు గల మనుష్యాది సర్వభూతములయందును ఒక్కొక భూతమునందు నాయందు గోచరించినట్లు సర్వభూతాది దేవతలతో పిండాండరూపమునందు ఇమిడి యుండునట్లు సృష్టింపుమని బ్రహ్మకు జెప్పి శ్రీ భగవంతుం డదృశ్యం డాయెను.

"స్రీ॥ అవనీశ బ్రహ్మ యిట్లంతర్హితుండైన
పుండరీకాక్షుని బుద్ధినిలిపి
యానందమును బొంది యంజలి గావించి
తత్పరిగ్రహమున తనదుబుద్ధి

గైకొని పూర్వపరికారంబునను సమ
స్తపరిపంచంబును దగసృజించి..."

అను పరిమాణము ననుసరించి చతుర్ముఖబ్రహ్మ సర్వ లోకములను సర్వభూతములయందును యీడిగువ కనుపఱచు సృష్టిపరికరములతో సృజింపఁ యత్నించి,

శ్లో॥ బ్రహ్మణోరవ్యక్తా,అవ్యక్తానిమహత్, మహతోఽహంకారః
అహంకారాత్పంచతన్మాత్రాణి,పంచతన్మాత్రేభ్యో పంచ
మహాభూతాని పంచమహాభూతేభ్యో, అఖలంజగత్.

అనగా పరబ్రహ్మతత్వమును పరిత్యగాత్మతత్వమును మహత్తత్వమును అహంకారతత్వమును పంచతన్మాత్రలును పంచమహాభూతము లాదిగాగల యిరువదియేడు తత్వములు పిపీలికాది బ్రహ్మపర్యంతమును ఒక్కొక్క భూతమునందు తాను ముందు శ్రీ విరాట్పురుషునియందు గాంచినట్టి ఈ యిరువదియేడు తత్వములే పిండాండభూతమునందు నిమిడియుండునట్లు బ్రహ్మ సృజియించ సమకట్టి సర్వలోకంబులును ముందు చెప్పబోవురీతిగా సృజించెను. అయితే శ్రీ విరాట్పురుషునియందు గాంచినట్టి సర్వలోకదేవతా సమూహములును పిండాండరూపములైన యీ ఒక్కొక్కభూతమునందు కలవా యను సందేహము కలవారలు శాస్త్రదృష్టాంతమును వినుడు.

పంచీకరణచక్రము.

శ్లో॥ ఇదానీం నరదేహస్య శృణు రూపద్వయం ఖగ
వ్యావహారికమేకంచ, ద్వితీయం పారమార్థికం
తిస్రఃకోట్యోఽర్ధకోటీచ రోమాణి వ్యావహారికే
సప్తలక్షాణికేశాస్య ర్నఖాఃపోక్తాని వింశతి
ద్వాత్రింశద్దశనాపోక్తా స్సామాన్యాద్వినతాసుతః
మాంసంఫలసహస్రంతు । రక్తంఫలశతంస్మృతం.
—గారుడపురాణము 15 అ. 48 శ్లో.

ఓయి గరుడుడా:—

తా॥ వ్యావహారికమనియు, పారమార్థికమనియు మానవశరీరము రెండు తెఱంగులై యుండును. (ఇందు వ్యావహారిక మనగా స్థూలదేహ మనియు, పారమార్థిక మనగా సూక్ష్మదేహమనియు నెరుంగునది.) అందు వ్యావహారికశరీర లక్షణములు వివరించెద వినుము. దీనియందు 3,50,00,000 మూడుకోట్ల యేబదిలక్షల రోమములును యేడులక్షల కేశములును ఇరువదినాల్గును ముప్పదిరెండు దంతములును సహస్రఫలములయెత్తు మాంసమున్ను నూరుఫలములు రక్తమున్ను గలిగి ముందు కనుపరచిన చక్రానుకూలముగ స్థూలపంచీకరణవిచారణ ననుసరించి యుండును. (ఇక పారమార్థిక శరీరలక్షణము సెప్పెదను వినుము. అనగా మానవుని యొక్క సూక్ష్మదేహలక్షణములని తెలియునది.)

శ్లో॥ భువనానిచ సర్వాణి, పర్వతద్వీపసాగరాః
ఆదిత్యాఽద్యాగ్రహాస్సంతి, శరీరే పారమార్థికే
పారమార్థికదేహేహి, షట్చక్రాణిభవంతిచ
బ్రహ్మాండేయేగుణాస్సోక్తా, స్తేఽప్యస్మిన్నేవసంస్థితాః.
—గారుడ. 15 అ. 53 శ్లో.

తా॥ పారమార్థిక శరీరమునందు పదునాలుగు లోకములును పర్వతములును ద్వీపములును సాగరములును సూర్యాది దేవతాగ్రహములును మూలాధారాది షట్చక్రములును వేయేల బ్రహ్మాండమునందుగల సర్వవస్తువులును యీ పిండాండమునందు గలవు. అనగా మానవునియొక్క దేహమునందు శ్రీ విరాట్స్వరూపమంతయు నున్నదని శ్రీమన్నారాయణుండు స్వయముగా గరుడునితో జెప్పెను.

కనుక సుజనులారా! ఇప్పు డీ పరిమాణమునందు బ్రహ్మాండరూపుండైన శ్రీ భగవంతుండగు విరాట్పురుషుని యందు ఏ యే అంశములుండెనో అయాంశములన్నియు పిండాండస్వరూపుండైన యీమానవుని దేహమునం దిమిడియున్నవియని గదా చెప్పినది. ఇట్టి విషయమును గురించి విచారించునపుడు మానవునిదేహమందు బుట్టువలయునా లేదా గ్రహించుము. ఇది యిట్లుండనిమ్ము. మరియొక పరిశ్నకలగును. ఎట్లనిన "యజ్ఞోవై విష్ణుః" అను న్యాయంబున శ్రీ మహావిష్ణువు యజ్ఞస్వరూపుం

డనియు ఆ శ్రీ దేవునియొక్క- శరీర లన్నియు యజ్ఞపరికరములుగా శాస్త్రములు కనుక మానవునిదేహ మట్లు యజ్ఞక ర్తృత్వస్థా త్వస్థానమునకు పరికరస్థానమునకు నెట్లుపరి సందేహముతో బ్రశ్నించువారికి వేదవాక్ వినుడు.

శ్రుతి:— హృదయే దక్షిణాగ్ని రుదరే గా చాహవనీయం, యజతే పురుష బుద్ధిం పత్నీం, పరిగృహ్యాదీక్షాం యాణి యజ్ఞపాత్రాణి, కర్మ్మే ణాని, సతే శారీరకే. .....

—యజుర్వేదాంతర్గతంబైన గర్భోపనిష

తా॥ (మనుజుని) హృదయమునందు ఉదరమునందు గార్హపత్యాగ్నియు ముఖము యాగ్నియు నున్నవి. కావున పురుషుడు యుండి బుద్ధిని భార్యగను, సంతోషమును దీ క్షయములను యజ్ఞపాత్రలుగను, కర్మేంది కరణములుగను గావించుకొని యజ్ఞమును జే శారీరయాగమునందు ఆ యా దేవతలే తత్తత్స్థా లుగా నుండి ఆయాస్థానములయందు దేవతలు చేయుచున్నారు. ఆయాగమునందు యీశరీర

శిరఃకపాలమే యజ్ఞగుండము. కేశములే దర్భలు. ముఖమే అంతర్వేది. జీవించియుండుకాలము యాగకాలము. దహరశబ్దమే సామవేదము. వైఖరి యజుర్వేదము. పరాపశ్యంతీమధ్యమములు ఋగ్వేదము. కూర్చవాక్యములు అధర్వవేదము, సత్యవాక్కులు వ్యాహృతులు. కామమే యజ్ఞపశువు, మరణమే అవభృథస్నానము.

ఈ యాగమునందు అగ్నులు జ్వలించుచున్నవి. అందు దేవతలు సరిలేని సంసారసుఖమును గైకొనుచున్నారు. దీనిని చక్కగా తెలిసికొనువా రందరును యజ్ఞమును జేసినవారే. ఇట్టిజ్ఞానయాగమును జేయనివాడు జీవించియుండినను వాడు మృతినొందినవాడే. ఈ శరీరము యాగముకొరకే యాగమునుండి గలుగుచున్నది. యజ్ఞమునకు దగినట్లు వికారము బొందుచున్నది. పరిణామమును బొందెడు శరీరధారియైయున్నది. (కనుక)

సుజనులారా! నా ఆత్మహితులారా! నా సోదరీసోదరులారా! మీరు శ్రీమన్నారాయణుని కృపాకటాక్షములకు పాత్రులై యీపరసౌఖ్యంబు లనుభవింపదలంచితిరేని సర్వవేదసారంబగు సత్యవాక్యములను నాకు శ్రీసద్గురుడు పొడసూపినట్లు మీ కీ గ్రంథమున బోధించుచున్నాడను. మీ రన్యదృష్టి లేక ఆత్మానుభవమున సమష్టితత్వము స్వానుభూతిని బొంది నిర్మలమనస్కులై నిష్కాముకులై వాదభేద

ములు మాని యిందలి యథార్థతత్వమును గ్రహించి వైవ భక్తి గురుభక్తి భూతదయ గలిగి స్వస్వరూపానుభవజ్ఞులై వర్తించుచు నిహపరసౌఖ్యంబు లనుభవింతురుగాక.

శ్రీ అంతర్యామియైన పరమాత్మ తనకు సృష్టి సంకల్పము దోచినంతనే సాకారము విరాట్స్వరూపమును దాల్చి "సాధిభూతాధిదైవం మాం, సాధి యజ్ఞంచయే విదుః" అను భగవద్గీతావాక్యానుసరణి తానే అధిభూత అధిదైవిక అధియజ్ఞ స్వరూపుండై సృష్టి, స్థితి, లయ, కారణ మనే బ్రహ్మాండసృష్టి యనే యజ్ఞకర్తయై ప్రాదుర్భవించెను. ఇట్టి యజ్ఞనిర్వహణా ర్థమై యీ సర్వలోకభూతము లనే పిండాండస్వరూపములను తన యంశముతో సృజించి అందు మానవునిమాత్రము తన వలెనే సంకల్పవికల్పపోషణములను కార్యకారణసందర్భ కర్తృత్వస్వాభిమానముతో సృజించి యీమనుష్యునకు యీ లోకములో మూడుకార్యములను చేయుటకు నియమించి ఆయభిప్రాయమునే వేదరూపముగా విధి నియమించెను. ఎట్లనగా, "బ్రహ్మచర్యేణ ఋషిభ్యః యజ్ఞేనదేవేభ్యః, ప్రజయా పితృభ్యః ఏష ఏవ అనృణో యః, పుత్రీయజ్వా బ్రహ్మచారి వాసీత్" అను తైత్తిరీయసంహితప్రమాణముగూడా ఋగ్వేదబోధానుకూలమై యీదిగువను చెప్పబోవునటువంటి త్రివిధములగు మానవుని ధర్మములు యీ శ్రుతులతో బోధించెను.

అవి యేవనగా మొదటిది:— "ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీ"అను తైత్తిరీయ వాక్యమును నాకము ననుసరించి ప్రతియొకమానవుడు పితామహు పరంపరావచ్ఛుచున్నట్టి సంతానమునుతీగను చెడకుండునట్లు కాపాడుటకై గృహస్థాశ్రమమున జేరి తాను స్వసంతానము బడయుటయును అట్లు కలుగనియెడల ఆస్థానమునందు దత్తుసంతానమైనను నిల్పి తనతండ్రి తనకు యిచ్చినటువంటి గృహాకార్య్య, పంచయజ్ఞ, దాన, ధర్మ, బ్రహ్మవలోకనాది కృషిచేయుటము నంతయు ఆ కుమారునికి వప్పగించగలందులకు యెదురుచూచుచు తానుమాత్రము గృహస్థాశ్రమమునందు గృహాధర్మములను నిర్వర్తించుకొనుచు సదా "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకంశరణంవ్రజ" అను భగవద్గీతాభిప్రాయము ననుసరించి, ప్రతియొకడు తన మనస్సునందు నేను, నాది యను స్వకర్తృత్వాభిమానము లేక సర్వకార్య్యకారణకర్త జగన్నియంతయగు శ్రీ సర్వేశ్వరుడే యిహ లోకమునందు గల భూతకోటియనే బొమ్మలాట నాడించుచున్నా డను తలంపుతో జ్ఞప్తిగలిగి యొకప్పుడైన ను భగవదర్పితమగు లోకకర్తవ్యమును మరువక భగవద్భక్తిగలిగి గృహస్థాశ్రమము నటించుచు అనంతరము తన గృహస్థధర్మభారమును తనకుమారున కప్పగించి పితృ ఋణము తీర్చుకొనుటయు,

రెండవది:—ఇందాదిదేవతలు భగవంతుని యజ్ఞస్వరూపమైన బ్రహ్మాండలోకభూతములందు నిండియుండి యీదేవతలును సర్వలోకపాలకులై మీకు సర్వకార్యనిర్వహణార్థమై తోడ్పడుచున్నారు గనుక ఆదేవతలయొక్క తృప్తికొరకు "పంచయజ్ఞవిధానం తు గృహీ నిత్యం సమాపయేత్" అను స్మృతి వచనమును,

తే॥ గీ! యజ్ఞపంచక మామ్నాయమందు జెప్ప
బడియె నరులకు శ్రద్ధచే వాని నాచ
రించు మానవులకు ఫలసంచయములు
గలుగు నొనరింపకున్న బాములు పొసంగు.

—బ్రహ్మాండపురా. 1 ఆశ్వా. 722 ప.

బ్రహ్మాండపురాణము, వేదములందు సర్వులకును పంచయజ్ఞములు విధించినట్లు చెప్పుచున్నది. కనుక ప్రతియొక గృహస్థుడు అనగా పంచములాదిగా గల సర్వులును ప్రతిరోజును ప్రాతఃకాలమున బ్రహ్మయజ్ఞ, దేవయజ్ఞ, పితృయజ్ఞ, మనుష్యయజ్ఞ, భూతయజ్ఞము లను పంచయజ్ఞములచేత రెండుగంటలకాలమైనను దేవతల నారాధించుచు గృహస్థధర్మమున తాను వర్తించుచు అనంతరము యీధర్మమును తనకుమారున కప్పగించి దేవఋణమును దీర్చుకొనవలయును.

మూడవది :—మానవుడు తా నీలోకమునకు వచ్చి చేయవలసినట్టి కార్యములు రెండు నిర్వర్తించుకొన్నాడు

కనుక ఇంతటినుండి తనను బంపించిన భగవంతుని సన్నిధానము చేరవలసియున్నది కనుక అందు 'పాకస్యవహ్నివిద్జ్ఞానంవినా మోక్షోనైవసిద్ధ్యతి' అను ఉపనిషద్వాక్యానుసరణి అగ్ని లేక భోజనపదార్థము లెట్లుపక్వముచేయుటకుపీలు లేదో అట్లే మానవునకు నిర్విషయానుభవముచే బ్రహ్మజ్ఞానంబు వడయక మోక్షంబు సిద్ధించదు. అందువలన ప్రతియొక మానవుండు నిస్సంకల్ప నిస్సందేహ నిర్వైరినిశ్చల తత్వానుభవజ్ఞుడగు సద్గురువు చెంత జేరి వారివలన మహావాక్యార్థానుభవము దెలిసికొని ముముక్షుత్వమును బొంది సానుభూతిని వర్తించుచు తనయొద్దకు మఱియెవ్వరైనను సద్గుణగరిష్ఠులగువారు వచ్చి బ్రహ్మవిద్యను చెప్పుమని ప్రార్థించునెడల అట్టి విద్యను సద్గుణగరిష్ఠులకు బోధించుచు అనంతరము (శ్రీ) విరాట్పురుషునిలో సాయుజ్యాది భావమున ఐక్యమును బొందుటయే ఋషిఋణవిముక్తి యనంబడును.

ఈ పైనజెప్పినట్టి పితృఋణ, దేవఋణ, ఋషిఋణములను మూడుకార్యములను మాత్రమే యీ లోకములో ప్రతియొకమనుష్యుడు నిర్వర్తించుకొనుటయే, పిండాండరూపుండైన మానవునియొక్క గృహయజ్ఞము సమాప్తియనంబడును. అనంతర మట్లే బ్రహ్మాండరూపుండైన (శ్రీ) విరాట్పురుషునియొక్క జగత్సృష్టిస్థితిలయంబులను మూడుకార్యములయొక్క బ్రహ్మాండయజ్ఞము ప్రళయాంతము

సమాప్తియగును. కనుక నిట్లీ పిండాండబ్రహ్మాండస్వరూపులనువారు నిరువురును తదుపరి నిర్వికారనిరంజననిగమాగోచరమైన పరమాత్మస్థాన మధిష్ఠింతురు. కాన పిండాండరూపుండైన మానవునకును బ్రహ్మాండరూపుండైన విరాట్టునకును నిత్యానిత్యవివేకభేదమేగాని స్వరూపభేదంబు లేదని శ్రుతిస్మృతిపురాణేతిహాసంబులు స్పష్టపరచుచున్నవి. ఎట్లనగా.

శ్రీ భగవంతునియొక్క బ్రహ్మాండయజ్ఞమునుండి పిండాండరూపుండైన మానవుని యీ లోకములో ముందు కను బఱచిన త్రివిధకర్మరూపమైన గృహయజ్ఞము "పాకయజ్ఞైర్యజేతచ" అను న్యాయమున నిర్వర్తించగలందులకు శ్రీ భగవంతునిచే సృజింపబడియుండెను. అందు బ్రహ్మాండయజ్ఞకర్తయగు శ్రీ భగవంతుడు తన్ను తాను మఱువకయు తానొక వస్తువును ప్రేమింపకయు సాక్షిమాత్రుడై బ్రహ్మాండయజ్ఞలీల నటించుచుండును. అందువలన శ్రీ సర్వేశ్వరుడు చేసి చేయనట్లు నిష్కర్మనిస్సంకల్పుడై యీ మానవునికంటె శ్రేష్ఠుడన బరగి యుండెను.

మనుజుడట్లే ప్రేమానురాగబద్ధత్వమును పొందక ప్రాకృతమును క్రీగంటజూచుచుస్వస్వరూపసంధానము నొకప్పుడైనను జ్ఞప్తి మఱువక సంసార మనే గృహయజ్ఞమునందు నటించనేర్చి వర్తించుచున్నయెడల విరాట్టు తానేగాని తనకు

వేఱుగా మఱియొక విరాట్టు లేక నేపోవును. గనుక శ్రీ బ్రహ్మాండ పిండాండ స్వరూపుల కభేదమేగాని వేరులే దని పండితవర్యులకు సానుభూతియై యుండును. ఇది సత్యము. సత్యము. కనుక సుజనులారా! మానవులు శ్రీ విరాట్పు రుషుని అవయవములలో వేరువేరుగా జనించి ఇందు కొంద రొక కర్మాన్నాలును కొందరు కానివారును లేరు. ఇక మానవ సృష్టిక్రమపరిమాణ మొకటి వినుడు.

శ్లో॥ మహార్షయస్సప్తపూర్వే, చత్వారో మనవ స్తథా
మద్భావామానసేజాతా, ఏషాంలోకా ఇమాఃప్రజాః.
భగ. 10 అ. 6 శ్లో.

తా॥ భృగువు మొదలగు సప్తమహర్షులు వారికంటెను పూర్వులగు సనకాదులు, మనువులు, వీరందరును నా సంబంధ మగు భావముగలవారై నా సంకల్పమాత్రమున బుట్టిరి. లోకమునందలి యీ ప్రజ లందరును వారివలన బుట్టిరి. అని శ్రీకృష్ణపరమాత్మ స్వయముగా చెప్పియుండెను.

అందువలననే శ్రీ భాగవత ద్వితీయస్కంధ 81పుట 73 వ పద్యము మొదలు 86 పుట 92 వ పద్యము లోపల నారదునకు బ్రహ్మప్రపంచోత్పత్తిక్రమము జెప్పుటలో తాను స్వయముగా శ్రీ విరాట్పురుషునియందు గాంచివట్టి సృష్టిపరికరములగు మహదాదితత్వములగు ఆకాశాది పంచ మహాభూతములను సూర్యాదిఅధిదేవతలను శ్రీ విరాట్పురు

షుని అవయవస్థానములలో ఆయాతత్త్వాధిదేవతల జననస్థాన ము నిరూపించుటయందు సూర్యుడు నేత్రములయందు గలి గెను. చందుడు మనస్సునందు బుట్టెను. శోత్రములయందు దిక్కులు జనించెను. అని స్పష్టముగా నుడువుచు,

ఇకను కల్పనాకథరూపమైన మానవులయొక్క చాతుర్జాతులాదిగాగల విషయమును జెప్పవలసివచ్చినప్పుడు బ్రాహ్మణకులము ముఖమునందు గలిగె నందురు. బాహువులయందు క్షత్రియకులము జనించె నందురు. ఇట్లు తననుగాక లెక్కజూచుకొను మనునట్లు నుడివియుండెను. ఇక బ్రహ్మాండపురాణమునందు స్పష్టముగ ఆదియందు చతుర్ముఖబ్రహ్మచే మానవకోటి యొక్కజాతిగానే సృష్టింపంబడి అనంతరము త్రేతాయుగాదియందు పదిమంది పెద్దలగు మనుష్యు లొకచో జేరి కాలముననుసరించి తలయొక కృషులు నిర్ణయించుకొను సట్లుగ జెప్పుచున్నది. ఈ విషయము ముందువ్రాయుదును. చదువరులు సకమముగా గ్రహించునది.

కనుక యీ సాక్ష్యము లన్నియు మానవసృష్టిని గురించి సమష్టితత్వమునే వెల్లడించుచుండ ఒక్కరైనను అనగా శాస్త్రములు చదివినవారును చదువనివారునుగూడ యథార్థమగు జాతీయ నిజచట్టము మనసా తలపోసి సర్వభూతదయతో సర్వమానవులకు యథార్థమగు జ్ఞానతత్వమును బోధించక కులపక్ష, మతపక్షములు బూని దండూరదౌర్జన్యవాదభేద

ములతో బ్రాహ్మణులు ముఖమున బుట్టిరనియు, బాహువుల యందు రాజులు బుట్టిరనియు, యూరువులందు వైశ్యులు పుట్టిరనియు, పాదములందు శూద్రులు పుట్టిరనియు వీరలు భగవంతుని సేవించుటకే పుట్టలేదనియు, వీర లేకర్మార్హులు గారనియు తాము తలపోయుచు సమష్టితత్వ మనునది రవంత యైనను ఆత్మయందు తలపోయక ఆభాసభావనతో అన్యులను దూషణభూషణతిరస్కారంబు లాడెడివారు వేలకొలది కలరు. ఇట్టివారికి జ్ఞాత గలుగగలందులకే శ్రుతు లిట్లు శాసించుచున్నవి. ఏలననగా,

శ్రుతి:—జాతిశ్చ,నచర్మణో,నరక్తస్య,నామాంసస్య నచాస్థిన:।
నజాతిరాత్మనోజాతి, ర్వ్యవహారపరికల్పితా.

——నిరాలంబోపనిషత్ 21 శ్లో.

తా॥ జాతి దేహమునకు లేదు. రక్తమునకు లేదు. మాంసమునకు లేదు. ఎముకకు లేదు. ఆత్మకు లేదు. జాతియనునది లోకవ్యవహారము నిమిత్తము కల్పింపబడినది.

శ్రుతి:——అంత్యజాపి ద్విజాతిశ్చ, ఏకఏవ సహోదరా
ఏకస్మాని పసూతత్వాత్, ఏకశాఖే నజాయతే.

——శరభోపనిషత్. 32 శ్లో.

తా॥ అంత్యజాతియందు బుట్టినను, అగ్రజాతియందు బుట్టినను వీరలిద్దరును సహోదరులే. ఏకశాఖవారే, ఎందు

వలననగా సర్వులను బ్రహ్మాత్మనుండియే సంభవమగుట వలన నని యే యెరుగునది.

శ్రుతి:—మూఢయితిచ దేహవర్ణాశ్రమక ర్తృత్వభో క్తృత్వా
ద్యహంకార భావనారూఢోమూఢః.
—నిరాలంబోపనిషత్. 35 శ్రు.

తా॥ మూఢుడనగా యెవడు? తనదేహము, తనజాతి, తనయాశ్రమము, తానే చేయువాడు, తానే అనుభవించు వాడు అను నీ మొదలగు అహంకారరూపమగు వ్యష్టిభావ నతో చరించువాడు మూఢుడనంబడును. (కనుక)

శ్లో॥ జంతూనాం ప్రాణినశ్శ్రేష్ఠా, ప్రాణినా మతిజీవినాం,
బుద్ధిమత్సు నరాశ్శ్రేష్ఠా, నరేషు బ్రహ్మవాదినః.
—రాజయోగరత్నా.

తా॥ స్థావరములు మొదలగు జడవస్తువులలోపల ప్రాణములుగల జంతువులు శ్రేష్ఠములు. వాటికంటెను బుద్ధిచే జీవించు మనుష్య, మృగ, పశుపక్ష్యాదులు శ్రేష్ఠములు. వీటిలో మనుష్యులు శ్రేష్ఠులు. మనుష్యులలో బ్రహ్మ జ్ఞానులు శ్రేష్ఠులు. గనుక నాసోదరీ సోదరులారా!

శ్లో:—ప్రాప్యచాపు త్తమంజన్మ, లబ్ధ్వా చేంద్రియసౌష్ఠవమ్.
నవేత్యాత్మహితం యస్తు, సభవే దాత్మఘాతుకః.

తా॥ ఉత్తమమగు మానవజన్మము దొరకియు, చక్షు శ్శ్రవణాదికశ్శేంద్రియములు పుష్టిగా గలిగియు ఎవడు ఆత్మ

జ్ఞానము పొందుటకొఱకు ప్రయత్నించడో వాడాత్మఘాతకుడని చెప్పంబడును.

శ్లో:—ఏపాంనవిద్యా, నతపో నదానం,
జ్ఞానం నశీలం, నగుణో, నధర్మః,
తే మృత్యులోకే, భువిభారభూతో
మనుష్యరూపేణ మృగా శ్చరంతి.

—భర్తృహరి సుభాషితమ్.

తా॥ ఏమానవులు విద్యయు, తపస్సును, దానమును, జ్ఞానమును, శాంత శీలములను, సద్గుణములను, దానధర్మములను చేయుటలేదో ఆనరులు యీ భూభారముగ చతుష్పాజ్జంతువులై చరించుచున్నవారలు అని యెరుంగుడు.

శ్లో॥ పురుషార్థత్రయీయానిష్ఠాః, పురుషాఃపశవోధ్రువమ్,
మోక్షార్థీపురుషఃశ్రేష్ఠ, ఇతివేదాంతడిండిమః.

—వేదాంతడిండిమము.

తా॥ ధర్మార్థకామములను మూటినిమాత్రమే కోరువారు పశుప్రాయు లనబడుదురు. మోక్షార్థియైన పురుషుడొక్కడుమాత్రమే అందరికంటెను శ్రేష్ఠుడు. (కనుకసర్వులును)

శ్లో॥ అహింసాసత్యమస్తేయం, శౌచమిన్ద్రియనిగ్రహః
దానందమోదయాశాంతి, స్సర్వేషాంధర్మసాధనమ్.

—యాజ్ఞవల్క్య స్మృతి.

తా॥ జీవహింస చేయకుండుటయు, అనగా దొరుల నెవ్వరినైనను మనస్సు కష్టింపజేయకుండుటయు, సత్యము గా పాడుకొనుచుండుటయును, దొంగతనము సేయకుండుటయు, మర్మబుద్ధి లేకుండుటయు, బాహ్యేంద్రియనిగ్రహముగలు గుటయు, ధర్మబుద్ధిగలిగియుండుటయు, అంతరింద్రియనిగ్ర హము గలిగియుండుటయు, భూతదయ గలిగియుండుటయు, ఓర్పుగలిగియుండుటయు, సర్వజనులకు యిహపరసౌఖ్య సాధనభూతంబులైయుండును. (కనుక సుజనులారా)

శ్లో॥ అజ్ఞశ్చా శ్రద్ధదానశ్చ, సంశయాత్మావినశ్యతి.
నాయంలోకోఽస్తినపరో, నసుఖం, సంశయాత్మనః.
—భగ 4 అ. 40 శ్లో.

తా॥ ఆత్మజ్ఞానము లేనివాడును, సత్యమైన గురువా క్యములందును, యథార్థమైనభగవద్గీతాదిగ్రంథములయందును నమ్మకములేనివాడును సంశయచిత్తుడును నశించును. సంశ యాత్మునకు యీలోకమందైనను, పరలోకమందైనను సౌఖ్య ములేదు. కనుక సత్యసంధులైన భగవంతుని పుత్రులగు సర్వసుజనులారా! "ధైర్యం, సాహసం, లక్ష్మీ" అను న్యాయంబున యథార్థమైన ధైర్యసాహసములతో మీమీ పూర్వకృతము ననుసరించి మీకు బాల్యమునుండి ప్రాకృత రూపములైన అరువదినాలుగు విద్యలలో యేది లభించునో ఆవిద్యను సక్రమముగా కృషిసల్పుచు దివ్య మార్జించి

యథార్థమార్గముతో భూతదయతో, అతిథిఅభ్యాగతుల పోషణతో, సత్యశౌచాదిగుణములతో, గృహస్థధర్మ ముల నటించుచు సర్వజనులును మీకు లోగడ కనుబఱచి నటువంటి భగవదనుశాసనమై వేదవాక్యము విధించు త్రివిధఋణవిముక్తి చేసికొని శ్రీమన్నారాయణుని దివ్య సన్నిధానము జేరుటకుగాను సదా శ్రద్ధాభక్తియుక్తు లై యీలోకమున చరించుచు సజ్జనసమష్టిత్వబుద్ధిగలిగి దయా దాక్షిణ్యవర్తనగల ఏయొకజాతిమానవులైనను అట్టి సజ్జనుల సాంగత్యముచే సత్యాదివాక్యములను వినుచు సదా సత్యసమష్టిబోధించునట్టి సర్వవేదసారంబగు శ్రీభగవద్గీతలు: ఉపనిషత్తులాదిగాగల భాష్యములను సదా చదువుకొనుచు తదర్థమును సక్రమముగా గ్రహించి స్వానుభూతిని బొంది నిర్మలహృదయులై ధర్మబుద్ధిపరాయణులై వాదభేదములు లేక దుర్జనసాంగత్యము లేక శ్రీ సర్వేశ్వరుని కృపాకటాక్ష ములకు పాత్రులరై యిహపరసాఖ్యసాధనభూతులరై శాశ్వ తానందానుభవపరవశులరై సుఖించుడు; సుఖించుడు.

ఇది శ్రీమన్నారాయణ వరప్రసాదలబ్ధ కవితావిలాస భోకా
వెంకటకృష్ణదాసప్రణీతంబైన జాతీయసమష్టిధర్మతత్వ
రహస్య ద్వితీయాశ్వాసమునందలి బ్రహ్మాజననం
బును మానవుని విరాట్స్వరూపనిర్ణయంబును
చాతుర్జాతుల జన్మస్థాన మభేదవిచారణ యనం
బడు సర్వము సమాప్తము.

ఓమ్

శ్రీ గురుభ్యో నమః

జాతీయసమష్టిధర్మతత్త్వరహస్యము

తృతీయాశ్వాసము.

పురాణోక్తంబగు

చతుర్ముఖబ్రహ్మసృష్టికర్మవిచారణం.

కం॥ వె॥ అతడె బ్రహ్మ యనగ నలరి లోకంబుల
బుట్టజేసె వరుసబుట్టి రఖిల
జనులు త్రిగుణయుక్తులును నభిమానధ
నులును వఱలె వారివలన జగతి.

—బ్రహ్మాండపురాణము.

శ్లో॥ సాత్త్వికోదేవతాదేహో, మానవోరాజసస్స్మృతః
తమస్తిర్యఙ్మృగాద్యాస్తు, దేహోయం పాంచభౌతికం.

తా॥ అనగా చతుర్ముఖబ్రహ్మచే పాంచభౌతికసృష్టి గుణవిభాగముల ననుసరించి మూడు విధములుగ సృజింప బడెను. ఎట్లనగా సాత్త్వికాంశమున దేవతలను రాజసాంశమున మనుష్యులను తామసాంశమున పశువక్షిమృగకృమికీటకాదులనున్ను సృజించెను. (అందుపథమమున)

చం॥ నలువ స్వకీయదివ్యవదనంబున దేవతలం, బితృవ్రజం
బులను నురస్థలంబున బ్రమోదము మీఱ మనుష్యులంసురా
రులజఘనస్థలంబునను రూఢిసి బుట్టగజేసి వింతయై
చెలగెడి సృష్టికాంక్షను సృజించెను నక్తము జ్యోత్స్న చేదగ్గ.

—బ్రహ్మాండపురాణము 1 అ. 195 ప.

తా॥ బ్రహ్మ (తన తపోమహిమవలనను దైవకరుణ
వలనను) తన ముఖమునుండి దేవతలను పితృదేవతలను,
వక్షస్థలమునుండి మనుష్యులను, యూరువులనుండి రాక్షసు
లను, చందునినుండి చందికిరణములు బయలువెడలినట్లుగా
తనఅవయవములనుండి వీరలను సృజించెను. (అప్పుడు.)

చ॥ పతగములుఁ, భుజంగములు, పాదచతుష్టయయుక్తజంతు
క్షితితలమందుబుట్టవటజెప్పెడిదేమి, మహీసురాదిసం [వుల్
తతుల కభేదమే చెలగు ధర్మమొకండె నిరంతరంబు న
ప్రతిహతరూపమై ధరణి రాజిలు మానవు లేకజాతులే.

—బ్రహ్మ. 1 అ. 79 ప.

తా॥ కీటకములు, సర్పములు, చతుష్పాజ్జంతువులు,
సృజింపబడలేదు. మానవులందరు ఒకే జాతివారు. సర్వులు
సత్యధర్మమును మాత్రమే యాచరించువారుగా నుందురు.

ఎట్లనగా,

ఆ॥ వె॥ అదియె కృతయుగాహ్వయంబున బొలుపారు
నందు బ్రబలియున్న యఖిలజనులు

చిత్తసిద్ధి గోరి చేయుచుందురు తపో
వ్రతములను పరేశభక్తు లగుచు.

—బ్రహ్మాండ 1 అ 71 పద్యం.

తా॥ ఆ కృతయుగమునం దున్నటువంటి సర్వజనులును భైవభక్తితో నిర్మలహృదయులై తపోధర్మవ్రతాదులనాచరించుచుండువారలు. (అట్టికాలమందు)

చ॥ గిరిగుహలందు గుంజముల కేవలకాననసీమలందు సా
గరముల భూమిరంధ్రముల గాపురముం దనిజేయుచుండి శో
కరహితులౌచు భవ్యగుణకాండవిభూషితులై విగేహులై
పరగుదురపు భూరిసుఖభాగులునై ముదమార నెప్పుడుక్.

తా॥ మనుష్యులందరును గృహములులేకయే, పొదరిల్లయందు, అడవులయందు, సముద్రతీరములందు, భూమిరంధ్రములయందు, కాపురములు సేయుచుండువారలు. ఇట్లు ఆదియుగానుసారమైన ధర్మబుద్ధితో వర్తించుచు కందమూలాదులు, ఆకులు మాత్రమే ఆహారముగా గొనుచు వర్తించుచుండువారలు. ఇట్లుండ,

పే॥ ప్రజలు నిరీహులై వర్తిల్లుచుండుట
జిత్తంబె విషయమై చెలగుచుండు
వార లొండొరుల నవార్య పౌరుషమున
హింసింపబూనక యెద్దియేని

కాయుగము ఒక్క-గుణమే సర్వజనులయందు ఆరోహణమై యుండుటచే నాలుగుయుగములందునుగూడ ఆ యాగుణ సంబంధులకు మానవు లందరును ఒక్క-జాతివారుగానే యున్న వార లని విజ్ఞులు తెలియుదురుగాక. ఇది యిట్లుండనిండు. సై పరిమాణము ననుసరించి యుగానుసారముగ ప్రజలయొక్క-గుణము మారుచుండు ననువాక్యానుసరణిగా కృతయుగాంత మును త్రేతాయుగాదియును పొడసూపినంతనే ప్రజ లందరి యందును మనోద్రేకములైన విషయవాసనాలోలత్వము గలిగి యొండొరులకు కయ్యములు సంభవించి,

కం॥ ఆకస్మికముగ భూస్థలి
నీకరణిని సంగస క్తి హృదయంగమమై
వీక జెలంగుట మునుపటి
దా కాలపువృ త్తి మారె నతిచిత్రముగ్ర.
—బ్రహ్మాండ. 1 అ. 96 ప.

కం॥ హితమతులను బ్రోచుటయు న
హితులం దెగటార్చుటయు మహీభుజులకు నీ
క్షితికృత్యంబులు యుద్ధం
బతులంబగు సైన్యయు క్తి యర్హము లనుచున్.
—బ్రహ్మాండపురా. 1 అ. 97 ప.

తా॥ ఇట్లు యుగసంధికాలంబున మనుష్యులందరి యందును విషయవాసనాలోలత్వవైషమ్యములు పొడసూపి

నందున అప్పటికుండెడు జనములందుగల పెద్దలు ఒకచో జేరి యిట్లు నిర్ణయించుకొనిరి. ఈ ప్రజలకు కట్టుబాట్లు లేనట్లైన అన్యోన్యకలహములచే బలముగలవాడు దుర్బలుల బాధించుచుండును. కనుక ఈ ప్రజలయందు బలముగలవాని పరిపాలనాది కొన్ని సాంఘిక కట్టుబాట్లు నుండవలె నని తలంచిన వారలై

"త్రేతాయుగంబున ధరణి బుట్టి.
ధరణిసురుల్ మహీవిభు లుదారధనంబులు గ్రామలు వైశ్యులున్
జరణభవుల్ కిరాతు లనుజాతులుగాగ జరించి రందు."

—బ్రహ్మాండ, అనుషంగ. 1అ. 138ప.

తా॥ అప్పటికున్న ప్రజలలో కొంచెము తెలివియు, జాగ్రతయు, శమదమంబులు కలవారిని కొన్నిగ్రంథములు రచించుటకును ప్రజలకు ప్రజ్ఞానాది ధర్మములను బోధించుటకును నిర్ణయించిరి. మఱికొందరు బలశౌర్యసాహసములు గలవారిని గ్రామపరిపాలకులుగను నిర్ణయించిరి. ఇంకకొందరు లౌకిక వ్యావృత్తిగలవారిని ఒకచోట వస్తువు, మఱియొకచోటునకు వ్యాపారరూపముగ మార్చుటకు విధించిరి. ఇక మిగిలిన ప్రజలు ఆముప్పురికార్యములయందు సహాయభూతులై యుండులాగున నిర్ణయించిరి.

ఇట్టి సంఘము లేర్పడినప్పటినుండియు ఈ పరిపాలకులకు మొదటి సంఘమునొక్క శాఖవారే మంత్రాలోచన

జెప్పటకును, లా చట్టమగు గ్రంథములు నిర్ణయించుటకును సంబంధమై యుండెను. అందువలన యీమంత్రుల యిష్ట ప్రకారము గ్రామమునకు ప్రభువుగా నున్నవాడు ప్రజల యందు కట్టుబాట్లు నడపుట సంభవించెను. అందువలన యిప్పటి మన ఆంగ్లేయులు ఏ సంవత్సరమున కాసంవత్సరము నూతన లా చట్టములు శారదాబిల్లువలె అమలులో బెట్టుచు ఆ చట్టప్రకారము ప్రస్తుతకాలపు ప్రజలను నడిపించుచున్నట్లే పూర్వమును కర్మేణ బ్రహ్మ, క్షత్రవంశీయు లను రెండు తెగలవారు యేకీభవించి స్మృతు లనే, లా చట్టము లను వ్రాసి చూపించుచు మిగిలిన ప్రజలను ఆ లా చట్ట ప్రకారము కార్యకారణసందర్భములయందు భయభీతులతో దాస్యమును చేయించుకొనుచు వచ్చుచుండిరి. కాని తదుపరి,

తపోమాహాత్మ్యములు గలిగిన కశ్యప ప్రజాపతికి దితి యను భార్యయందు లోకకంటకులైన హిరణ్యాక్షహిరణ్యకశిపు లను వాండ్లు జనించినట్లు బ్రహ్మక్షత్రియులలో కాలానుగుణ్యముగా అనేకులు భూస్తులుగూడ జనించియుండవచ్చును. మఱియు అట్టి రాక్షసుడైన హిరణ్యకశిపునకు సత్యసంధుడై జీవతాసీకస్తుత్యుడైన ప్రహ్లాదుడు జనించినట్లు మాదు, నాలుగు సంఘములలో అనగా వైశ్యశూద్రు లను వారిలో శాంత శమదమాది దైవభక్తి, గురుభక్తి భూతదయ గలవార లనేకులు జనించి యుండవచ్చును. అట్లు జనించినప్పు

టికిని ఇప్పుడు మనదేశములో రైళ్లు మొదలగు నసేకయంత్ర ములు గనిపెట్ట గలిగినట్టి తెలివిగలవార లెందరో గలరు. కాని యిప్పుడు రాజ్యపరిపాలకులైన ఆంగ్లేయులు, మనవాండ్ల తెలివి బయలు పఱచినయెడల శిక్షించుట కారంభించినందున హిందువుల తెలివియంతయు, నుసిగమ్మిన నిప్పువలె ఎట్లు నిష్ప్రయోజనముగా దోచుచున్నదో అట్లే పూర్వమును బ్రహ్మక్షత్రియుల పరిపాలనాచట్టముకింద తాళలేక ప్రజ్ఞా నులైనను ప్రాకృత తెలివిగలవారలైనను తదన్యులు పై వారికి అల్పమైన సేవలుజేసి బ్రదుకుచు వచ్చుచుండిరి. ఇట్లు న్న కాలమున మానవులకు పూర్వము గృహములు లేవు గనుక.

తే॥ గీ॥ మఱియు తేరితామఖంబున మానవగణ
మెలమి నాయాయివిష్కంభముల గృహాంత
రములు నిర్మించుకొనియె నర్హమగు జ్ఞాన
మున స్వకీయాంగుళవాగితమున నె కొలిచి.
—బ్రహ్మాండ. 1 అ. 110 ప.

తా॥ అట్టి తేరితాయుగమందు ప్రజలు వారి వారి తెలివి తేటలకొలంది అంగుళపరిమాణముతో కొలిచి గృహ ములను, గ్రామములను నిర్మించుకొనుచు వచ్చుచుండిరి.

—* బ్రహ్మసృష్టి.- ద్వితీయవిచారణ *—

ఇట్లున్న కాలమున ప్రజావృద్ధి తక్కువగా నుండుటం జూచి చతుర్ముఖబ్రహ్మ తన శరీరమునుండి దేవతాగణమును

సృజించి, ఆశరీరమును వదలి మఱియొక శరీరమును దాల్చి ఈ శరీరమునుండి పితృగణము గలిగించి ఆశరీరము వదలి నుత్త రియొక శరీరముదాల్చి యీ శరీరము నుండి మానవగణము సృజించి యిట్లే ఒక్కొక్కశరీరమున కొక్కొక్క భూత గణము చొప్పున,

సీ॥ బ్రహ్మచే సృజియింపబడిన నిర్జరపితృ
మునిమానవాదిక భూతజాల
మాత్మస్వరూపంబులను భూతములజరా
చరముల యక్షపిశాచ గుహ్య
కాప్సరఃకిన్న రాద్యమరయోనులమటి
పక్షి మృగోరగపశువితతిని
సృజియించె జగమున జెలగు స్థావరజంగ
మాత్మకసృష్టి యవ్యయము న్యయము

... ...

—బ్రహ్మాండ. పక్రియ. 1 అ. 198.

ఇట్లు బ్రహ్మ ఒక్కొక్కశరీరమున నొక్కొక్క గణము సృజించుచు కడమేణ సర్వలోకములయందు నున్నట్టి వంటి భూతగణమునంతయు తన శరీరమునుండియే సృజించెను. ఇట్టి ద్వితీయసృష్టియందు,

కం॥ ఎనుబది యెనిమిదివే లని
మునిసంఖ్య చెలంగు వారి ముఖములవలనన్

ఘనసంహితలన్నియు పర్బ
లెను భూస్థలి నవియె మహితలీలం దనరున్.
——బ్రహ్మాం. అనుషంగ-3అ. 638 ప.

ఇట్లు ద్వితీయసృష్టియందు ఎనుబది యెనిమిదివేలు ఋషులు జనించిరనియు వారందరును అనేకశాస్త్రములు వ్రాసియున్నా రనియు తెలియవచ్చుచున్నది.

ఇందువలననే లోకమందు బహుమతములు బహు జాతులు బహునిష్ఠవ్రతములు బహుకథాభేదసందర్భములుగా హిందూమతమునందు చతుర్వేదములును వాటికి నాలుగు ఉపవేదములును 6 వేదాంగములును 1184 ఉపనిషత్తులును 40,00,00 జ్యోతిషమును 84 శాస్త్రములును 32 పురాణములును కల్పింపబడుచు, యిందుండి 75 మతములును ఒక్కొక్క మతమునకు ఆయాకర్మానుకూలమతసంబంధమైన శాస్త్రములును అందులో ఒక్కొక్క మతమునకు అనేక శాఖలు గలిగి ఒక శాఖవారు మఱియొకశాఖవారితో నామతము మంచిది, నాశాఖమంచిది, నాకులము మంచిది, అని వాదించుకొనుచు కొట్లాటలు సంభవించియుండెను. కనుక ఈ పైనజెప్పిన వాటిలో ఏది వేదమో, ఏది అవేదమో, ఏది ఆర్షేయమో, ఏది పౌరుషేయమో వర్ణించి చెప్పుటకు బ్రహ్మకైన సాధ్యము కా దని శాస్త్రములు బలుకుచుండ

శ్లో॥ బ్రాహ్మణాస్తుమరీచ్యాద్యాఃనవద్యాఃసాధకాస్స్మృతాఃతతో దేవాసురపిత్రాద్యాన్, మనుష్యా నసృజత్ప్రభుః.

—రాజ. 30 శ్లో.

తా॥ ఆబ్రహ్మ మరల తన దేహమునుండి తొమ్మండు గుర నవబ్రహ్మలనుసృష్టిసాధకు లనుగ సృజించెను. వారి వలన అనంతరము దేవతలను, రాక్షసులను, పితృదేవతలను మనుష్యులను సృజించెను. ఆ నవబ్రహ్మలయొక్క నామము లను వినుడు.

శ్లో॥ మరీచిమత్ర్యఙ్గిరసం, పుల స్త్యపులఃక్రతూన్ దక్షకశ్యపభృగ్వాదీన్, ఋషీ నగ్రే సృజత్ప్రభుః.

—రాజ. 31 శ్లో.

తా॥ అత్రి, అంగీరస, పుల స్త్య, పులః, క్రతు, దక్ష, కశ్యప, భృగు, మరీచి యను నవబ్రహ్మలను సృజించెను.

చ॥ మునుసృజియించినట్టిభృగుముఖ్యులు కేవలమానులంచుమీ మనములు నెంచబోకు డభిమానము గల్గు గృహస్థులయ్యుస న్మును లని బ్రహ్మమానసతనూజులునం చననొప్పియుండిరా ఘనమతు లెల్లలోకముల గల్పనసేయ సమర్థులై రొగిన్.

—బ్రహ్మాండ. పక్రియ. 1 అ. 192 వ.

ఇట్లు బ్రహ్మ తన కుడిభుజమునుండి స్వాయంభువమను వును, ఎడభుజమునుండి నాతని భార్యయగు శతరూపియను స్త్రీనిన్ని సృజించి వారిరువురను పృథమ గృహస్థులనుగా

జేసెను. అంత యీ మనువునకు ముగ్గురు కొమార్తెలును యిద్దరుకొమార్లును గలిగిరి. అపు డీస్వాయంభువ మనువు తన కొమార్తెల మువ్వురను ఆపైన జెప్పినట్టి బ్రహ్మపజాపతు లైన మరీచ్యాదినవబ్రహ్మలలో,

ఆ॥ వె॥ దక్షునకు బ్రసూతిదారగా నిచ్చె స్వా
యంభవుండు రుచికి నతనిచ్చె
కూర్మినలరుచున్న కూతు నాకూతిని
వారివలన సృష్టి వఱలె జగతి.

—బ్రహ్మాండ. అనుషంగ. 1 అ. 255 వ

సీ॥ ఘనుడౌమరీచికి గర్దమాత్మజయగు
గళయను నంగనవలన గశ్య
పుండను కొడుకును బూర్ణిమయను నాడు
బిడ్డయు బుట్టిరి పేర్చి వారి
వలనబుట్టిన పజావళి పరంపరలచే
భువనంబు లెల్ల నాపూర్ణమగుచు
జరిగె ... ...

—భాగ. చతుర్థాశ్వాసము. 9 వ

తా॥ అనగా మనువుకొమార్తెలు మువ్వురిలో పజాప
పుతికయగు పసూతియను కన్యకను దక్షపజాపతికిని
యాకూతియను కన్యకను రుచిపజాపతికిని, దేవహూతియను
కన్యకను కర్దమపజాపతికిని యిచ్చి స్వాయంభువ మనువు

వివాహము చేయగా వారి మున్వూరవలన గలిగినసంతతియే సర్వలోకము లాక్రమించెను. ఇట్లున్నకాలమున యీజనపరంపరలోనే దక్షప్రజాపతి మఱల మఱియొక స్నిగ్ధయను కన్యకను వివాహమాడగాఆస్నిగ్ధయందు దక్షునకు,

తే॥ గీ॥ ప్రబలి రంతట దక్షుండు భార్యయందు
గాంచె నిరువదినల్వూర కన్యకలను
లోకమాతల పంకజలోచనలను
మన్మథాశ్వర్యమహితల సాధుమతుల.

—బ్రహ్మాండ. 1 అ. 227 ప.

ఇరువదినలువురు కొమార్తెలు గలిగినటువంటి వారలైరి. అందులో యీరిగువ నుదహరించు పేరులుగల పదిమంది కన్యకలను నవబ్రహ్మలలో కశ్యపప్రజాపతికి యిచ్చి దక్షుండు వివాహము జేసెను. కశ్యపునిగురించి భాగవత 6 అధ్యాయము.

సీ॥ కామితప్రదుడైన కశ్యపుకొగిట
ముచ్చట దీర్తు రేముద్దరాండ్రు

అని హెచ్చరించి వారిపేరులు జెప్పుచున్నారు.

తరల॥ అదితియున్, దితి, కాష్ఠయున్, దనువయ్యరిష్టయుదామ్ర
యున్నదనగోధ, దశాఖ్యయున్, సురసాఖ్యయున్, సురభిన్మ

నిఁ మొదలుగాదిమియున్నిలాఖ్య, సుముఖ్య యూసరమా
గా ముదిత లెన్నగ గన్న సంతతి ముజ్జగంబులు భూవరా.
—భాగవత, 6 అ. 256 ప

ఈ పైపేరులు గలిగినటువంటి దక్షుని కొమార్తె కశ్యపప్రజాపతి వివాహమాడగా ఇందులో దితికి రాక్ష సులును, అదితికి దేవతలు, ద్వాదశాదిత్యులు, వారివలన వైవస్వతాది మనువులు, మనువులవలన మానవులును క్రమముగా గలిగిరి. మిగిలిన భార్యలయందు కాశ్యపునకు,

శ్లో॥ జరాయుజోఽండజశ్చైవ, స్వేదజశ్చోద్భిజస్తథా
ఏవంచతుర్విధఃప్రోక్తో, దేహోయం పాంచభౌతికం.

తా॥ పాంచభౌతికశరీరములు, జరాయుజములనియు అండజములనియు, స్వేదజములనియు, ఉద్భిజ్జములనియు నాలుగు విధములుగా నున్నవి. అందుపై సృష్టించుటయు కశ్యపుని సంతతిగానే భాష్యములు చెప్పుచున్నవి. కనుక సర్వసుజనులారా!

"తస్మాదాహుస్సర్వాః ప్రజాః కాశ్యప్యః"
—శతపథశ్రుతి.

అనగా సర్వప్రజలు కాశ్యపు లనబడుదురనియు,

"గోత్రనాశేతు కాశ్యపః"
—హేమాద్రిలో నుదాహరించిన వ్యాఘ్రిపాదనచనము.

అనగా గోత్ర మెరుగనిచోకాశ్యపగోత్రము నుచ్చరించవలెనని యుండుటచే సర్వప్రజలును కాశ్యపున కన్యముగా జనించినట్టి అన్యశాఖవారొక్కరును లేరని స్పష్టము.

అయితే యీబుషిసాంప్రదాయకము లన్నియు మాది విశ్వామిత్రబుషి యనియు, మాది వశిష్ఠబుషియనియు, బేరొక్కనబడినట్టి శాఖ లెట్లు గలిగెననగా నారదు డాదిగాగల మహాఋషులందరును వారివారి విద్యాబలముకొలంది వేదమునకు శాఖలు గల్పించి యీ ప్రజలలో వారివారికి దగినట్లు కొండరిని శిష్యులుగా యేర్పాటుచేసుకొని వారు నిర్మించిన వేదశాఖలను శిష్యులచే పఠింపంజేసి మీరు నా సాంప్రదాయకులు, మీరు నా సాంప్రదాయకు లని ఆ యీ బుషులు బోధించినందువలన వారివారి గురుసాంప్రదాయకబుషులే యిప్పు డీ ప్రజలచే బేరొక్కనబడుచుండిరి. ఎట్లనగా లగ్నకోటికి జన్మనక్షత్రము మరచినపుడు నామనక్షత్రమే ప్రధానమైనట్లుగా యిప్పు డీ భేదబుషిసాంప్రదాయకులు తమ జన్మస్థానమైనట్టి కశ్యపబుషిని మఱచి అన్యబుషులను బేరొక్కనుచున్నారు. మిగిలిన సర్వజనులును కశ్యపబుషిసాంప్రదాయకులుగనే యున్నారు. కనుక క్రియ కన్నిజాతుల వారును మనువుసంబంధు లగుటచేత మానవు లనియును, కశ్యపబుషిసాంప్రదాయకు లగుటచేత కాశ్యపులనియును స్మృతి సిద్ధమై యున్నది.

—* సంకరజాతి విభాగ వివరణము *—

స్మృతి:—ఉక్తో నియోగో మనునా నిషిద్ధ స్స్వయమేవతు
యుగహ్రాసాదశక్యోయం, కర్తుంమర్త్యైర్విధానతః.
—బృహస్పతి వచనము.

అనగా స్వాయంభువ మనువుచే మర్త్యలోకమునందు గల కొన్ని ధర్మములు యుగానుసారముగా స్థాపింపబడెను. అనుప్రమాణము ననుసరించి,

ఈమనువుచే పూర్వము విధించబడియున్నటువంటి మానవులయందు చాతుర్జాతుల విభాగమునకు అనేకజాతులుగ ప్రజలను వర్తింపజేయుటకుగాను మనుస్మృతి యనుకర్మ చట్టము బోధించు గ్రంథ మొకటి స్వయముగా నిర్మించి ఆ కర్మచట్టముప్రకారము తాను ప్రభువగుటచే ప్రజలను కట్టుబాట్లతో అనేకజాతులుగ మార్చెను. ఆచట్టము ననుసరించి ఋషులనుగూడ అట్టి కాలమునుండి క్రమేణ యెవరి బుద్ధి విద్యాబలముకొలంది వారు ఒకదాని కొకటి విరుద్ధముగా కలహములు గలిగించునట్లు అనేక స్మృతులను వ్రాసిరి. అట్లుండు కాలమున మనువుచే నిర్ణయించబడిన సంకరజాతుల జన్మస్థానవివరణను గురించి సూచనకొరకు కొన్ని స్మృతి వాక్యములు మాత్రము యిచట పొందుపరచెదను గమనించుడు.

"విప్రాన్మూర్ధావసిక్తోహి, క్షత్రియాయాంవిశఃస్త్రియాం
అంబష్ఠశూద్రాద్యం, నిషాదోజాతఃపారశవోపివా
వైశ్యాశూద్రోస్తు,రాజన్యాన్మాహిష్యోగ్రాసుతౌస్మృతౌ
వైశ్యాత్తుకరణశూద్రాద్యం, విన్నాస్వేషవిధిస్మృతః
——యాజ్ఞవల్క్యవచనము.

అనగా వ్యభిచారమువలన విప్రునకు క్షత్రియ వైశ్యస్త్రీలయందు బుట్టినవాడు కర్మముగా మూర్ధావసిక్తుడు, అంబష్ఠుడు ననంబడుదురు. శూద్రస్త్రీయందు బుట్టిన వాడు బోయవా డనిగాని, పారశవు డనిగాని యనబడును. అట్లే క్షత్రియునికి వైశ్య శూద్రస్త్రీలయందు బుట్టిన వారు కర్మముగా, మాహిష్యుడు, ఉగ్రుడు అనబడుదురు. వైవలెనే వైశ్యునకు శూద్రస్త్రీయందు బుట్టినవాడు కరణు డనబడును. అట్లు మూర్ధావసిక్తుడు, అంబష్ఠుడు, నిషాదుడు, మాహిష్యుడు, ఉగ్రుడు, కరణుడు అనబడు నార్గురును, అను లోమజు లనబడుదురు. (ఇట్లే ఎగువజాతి స్త్రీలయందు దిగువ పురుషులకు గలిగినట్టివారు ప్రతిలోమజు లనబడుదురు. ఇప్పు డీపైన వక్కాణించిన అనులోమజాతులవారికి జీవనవృత్తులు స్మృతి కౌముదిలో వసిష్ఠవచనము,

ఇందు మూర్ధావసిక్తులకు, ఏనుగులకు, గుఱ్ఱములకు తగిన శిక్షతో విద్యనేర్పి రథసారథులుగా నుండుటయును, శస్త్రశిక్షలు బొందుటయును వృత్తులు.

అంబష్ఠులకు శస్త్రధారణమును, మణి మంత్రౌషధ వైద్యముచే జీవించుటయును మాహిష్యులకు గీత, నృత్య, నాట్యములు సేయుట జీవనవృత్తు లగును.

పారశవ, ఉగ్రకర్ణులకు ద్విజశుశ్రూషయు, రాజ సేవయు, అంతఃపురములకు ధనాగారములకు ద్వారపాలకు లుగా నుండుటయు, రథశాలకు నిధిజ్ఞానమును, హస్తి, అశ్వముల సారథ్యము, పెంచుటయు శిక్షజెప్పుటయు వృత్తు లగును. ఇట్లే,

శ్లో॥ విప్రాయాంయస్సుతః క్షత్రాత్సూతాఖ్యోగజబంధకృత్
దమనం, తురగాణాంచ, కుర్యాత్తజ్జీవనం పరం.

—విశ్వంభరశాస్త్రము.

తా॥ క్షత్రియుడు మోహించిన బ్రాహ్మణకన్యయందు బుట్టినటువంటివాడు సూతు డనబడును. వీనికి వృత్తులు గజ ములకు, నశ్వములకు, శిక్షనేర్పుట యగును.

శ్లో॥ బ్రాహ్మణ్యాంతుసుతోజాతో, వైశ్యాద్వైదేహకస్స్మృతః,
పాషాణకాష్ఠయో శ్శిల్పం, తస్య జీవన ముత్తమం.

—విశ్వంభరశాస్త్రము.

తా॥ అనగా బ్రాహ్మణస్త్రీయందు, వైశ్యునకు బుట్టి నవాడు వైదేహకు డనబడును. వీనికి, రాళ్లు, కర్రలు, చెక్కి జీవించుట వృత్తు లనబడును.

శ్లో॥ యస్తుపర్వజితాజ్జాతో, బ్రాహ్మణ్యాం యశ్చశూద్రజః
తా వుభౌ విద్ధి చండాలౌ, సగోత్రాద్యశ్చ జాయతే.
——మేధాతిథి వ్యాఖ్యానమందు ఆంగీరస వచనము.

శ్లో॥ చండాలశ్వపచానాంతు, నిర్గ్రామస్యా త్రపతిశ్రయః
అవపాత్రాశ్చ కర్తవ్యాః, ధన మేషాం స్వగర్దభం.

తా॥ అనగా సన్యాసికిని, శూద్రునకును విప్రస్త్రీయందు బుట్టినటువంటివాడును, స్వగోత్రస్త్రీయందు బుట్టినటువంటివాడును పంచము లనబడుదురు. వీండ్లకు జీవనవృత్తులు గ్రామమునకు వెలిగానుండుటయు, కుక్కలను గాడిదలను, పెంచి జీవించుటయు, పెంకులలో భోజనము సేయుటయు.

ఇట్లనేకవిధముల మనువుచే నిర్ణయింపబడిన సంకరజాతుల విషయమును గూర్చించి తత్సంబంధముగా వ్రాసిన ఋషిప్రోక్తములగు స్మృతులను చూడగా జాతిభేదమునకు తారతమ్యమే కనుపించలేదు. ఇట్లు జాతివివేకమునందు మాత్రము.

శ్లో॥ ఆనులోమ్యేన వర్ణానాం, షణ్ణరా స్సంపకీర్తితాః
ప్రాతిలోమ్యేన తేషట్ స్యు ర్నితిద్వాదశభేదతః
ఏతేద్వాదశమిశ్రాస్తు, చత్వారింశ ద్విమిశ్రితాః
అష్టాచయేస్యు ర్భేదాస్తే, షష్టిర్ద్వాదశసంయుతాః

సంప్రులను శ్రద్ధాభక్తులతో పూజించుచు వారి యాజ్ఞలకు బద్ధు లైయుండుటయు ఆదంపతులిరువురు జారచోరత్వ మమతాహం కారములు దంభయీర్ష్యాదులు లేక శాంతిశమదమాదులతో వర్తించుచు బుధజనసాంగత్యంబున సత్యసమష్టిధర్మశాస్త్ర ములు శ్రవణమననాదులు జేయుచు సద్గుణసదాచారసంప న్నత్వ దైవభక్తి, గురుభక్తి, ఆత్మరతి, వైరాగ్యములుగల ఒక సద్గురువు నాశ్రయించి తాము యీలోకమునకు వచ్చినకారణ మును తాము చేయవలసిన విధానమును బ్రహ్మతత్త్వస్వరూప నిర్ణయమును ఆసద్గురువువలన నీదంపతులిద్దరును దెలిసికొని స్వానుభూతిని బొందెడి మార్గమే సర్వజనసర్వమతసర్వవేద సమ్మతివిధానంబైయుండగా యీ కల్పితకర్మస్మృతిచట్టములు ఎందుకు జనించెనో తెలియకున్నది. ఇందులకు వేమన్న ఒక పద్యమునం దిట్లు నుడివియున్నాడు.

కం. ఓంకారము సర్వమునై
ఝంకారము సేయుచుండ జగములనెల్లన్
మంకుతనంబున జాతులు
రంకుల కల్పితము మూఢరాసులు వేమా.

గనుక సుజనులారా! అనాది స్వాయంభువమనువునుండి జాతీయచట్టమును కర్మకాండచట్టమును, నిరూపించి నటు వంటి విషయము ననుసరించియే ఋషులెల్లరును అనేకవిధము లైనటువంటి స్మృతిచట్టములను యేర్పాటుచేయుటయు తత్సం

బంధముగా జాతులు వగైరా కట్టుబాట్లతో మనుష్యులదగ్గర నుండియు, పరిపాలకులవలన కొంతకాలము కొన్నిచట్టములు వర్తించుచుండుటయు, కొంతకాలమునకు కొన్నిచట్టములు సహగమనమునకువలె (అనగా పూర్వము భర్త మరణించగానే ఆతని భార్యనుగూడ దహనముచేయుదురు. ఆచట్టమును 150 సంవత్సరముల క్రిందట ఒక మహాపురుషుడు బుట్టి మార్చివేసెను. అట్లే) స్మార్తమతమునందు యీబుుషిసాంప్రదాయకమైన అతికర్మచట్టమును మార్పుజేసి—రామానుజుడు వైష్ణవభక్తియే ప్రధానముగాగల వైష్ణవమతమును స్థాపించెను. ఇట్లే శ్రీశంకరులు సామాన్యకర్మనంతయు నిష్కృతి ప్రతిహతముసేయుచు ఆత్మతత్త్వమును బోధించెను.—కనుక యీ కర్మకాండస్మృతిచట్టములు ఒక మహాబుుషి కాలములో పుట్టుటయు, మఱియొక బుుషికాలములో ఆచట్టము మారి మరియొక కర్మజ్ఞానమార్గములు బోధించుచట్టములుగ మార్పుగలుగుచుండుటయు నైజము. కనుక యీస్మృతిచట్టములు శాశ్వతములు కావనియును, శ్రీ భగవద్గీతానుభవము మాత్రమే శాశ్వతసంబోధనాత్మదర్శనమార్గమనియును, ప్రతియొకరును శ్రద్ధాభక్తినమ్మకములతో శ్రీ భగవద్గీతలను బఠించి తదర్థము స్వానుభూతిని బొందినివృత్తిమార్గమున నిత్యానందానుభవులై యిహపరసౌఖ్యంబులనుభవింతురుగాక.

సనాతనపరబ్రహ్మసృష్టియొక్కయు, చాతుర్జాతుల విభాగముయొక్కయు, సంకరజాతిభేదవిభాగముయొక్కయు విచారణ యిట్లున్నది. ఇక ప్రస్తుతము హిందూదేశ మనం బడు ఆర్యావర్తముయొక్క నివాసులగు ప్రజలయొక్క తత్త్వవిభాగవిషయమును, వినుడు. హైందవప్రజాచరిత్ర సంగ్రహమువలన తెలియవచ్చెడిని.

పూర్వము హిందూదేశము నెక్కడ జూచినను అడవు లే యుండెడివి. ఆ కాలమున పట్టణములు, గ్రామములు యెచ టను లేవు. కాని అడవిమనుష్యు లనువారు కొందరుమాత్ర ము అక్కడక్కడ నుండుచు పండ్లు, దుంపలు, పచ్చిమాంస ము ఆహారముగా భుజించుటయు తాము చంపిన మృగముల యొక్క చర్మమునే వస్త్రముగా ధరించుటయు గలిగియుం దురు.

తదనంతరము కొంతకాలమునకు దారిదులనువారు వాయువ్యమూలనుండి బెలూచిస్థానము మీదుగా మనదేశ ములో ప్రవేశించి వారికి వీలైనంతవరకు ఈ అడవులను గొట్టు టయు కొన్నికొన్ని కుగ్రామముల నిర్మించుకొనుటయు జేయుచు వ్యవసాయముచేసి పంటలు పండించుకొనుటయు, భోజనపదార్థములు ఆహారముగా నుపయోగించుకొనుటయు గలిగియుండెడివారు. ముఖ్యముగా గోవుల బెంచుచు వాటి క్షీరాజ్యాదులచేత లాభసంతుష్టి బొందుచుండెడివారు. వీరు

గోచీలను మాత్రమే ధరించువారు. ఇట్లున్న కాలమున యీ దేశమునకు—

ఆర్యులనువారు ఐరోపాఖండములోని హంగేరి, పోలెండు, విధులేని యీ ప్రాంతములనుండి కైబరుకనుమద్వారా మన దేశములోకి ప్రవేశించిరి. వీరు సంస్కృతభాషను మాట్లాడుచుండిరి. వీరు మనదేశమునకు రాకపూర్వము వారున్నస్థలములయందు వ్యవసాయముచే గోధుమలను పండించుకొనుటయు, పశువులను బలపరుచుటయు, నూలు నడకి వస్త్రంబులు నేయుచుండెడివారు. వీరు మనదేశములో మొట్టమొదట సింధునదీప్రాంతమున ప్రవేశించి క్రమేణ వృద్ధిబొందినకొలంది అప్పటికుండెడు ద్రావిడులను యుద్ధసన్నాహములచేత దక్షిణదిక్కునకు వెళ్ళగొట్టి యీదేశము క్రమేణ ఆర్యులే ఆక్రమించుకొనినట్లు ఋగ్వేదము జెప్పుచున్నది. (ఆర్యులనగా యీద్విజులే యని యెరుగునది.)

ఆర్యులవృత్తులు:—ఆర్యులు పశువుల మేపుటయు, వ్యవసాయు చేయుటయు మోటబావులచే నీటిని పారించి పంటలు పండించుటయు. వీరికి బాగుగా తెలియును. వీరికి వేటాడుటయందు మిక్కిలి ప్రీతి. వీరు యుద్ధాదులయందు రాచకార్యములు జరుపుటకు ధైర్యసాహసములుగలవారు. బట్టలునేసి రంగులు వేయుటయందును, కోటలు నిర్మించుటయందును, లోహాములయొక్క ఉపయోగకరములగు పనుల

యందును జ్యోతిషమునందును, ఆధ్యాత్మికవిద్యయందును, వ్యాకరణశాస్త్రమునందును, రేఖాగణితమునందును, సంగీత మునందును, ఇత్యాది నిపుణసిద్ధాంతములు గనుపించుట యందు సూక్ష్మబుద్ధిగలవారు. ఇంకా వడ్రంగము, వెండి పనులు, కమ్మరము, గోడలుకట్టుట, పరదేశీయులతో వ్యాపారముజేసి ధనమార్జించుట ఇత్యాది వృత్తులన్నియు కల్పించుమనవిదేశీయులవలె ననుష్ఠించుచు అనేకములగు మార్పువృత్తులతోధన మార్జించుచుండువారు. వీరికి ఆహారము గోధుమలు, మాంసము, పాలు, వెన్న, కాయగూరలు, గడ్డదినుసులు వగైరాలు.

ఆకాలపు ఆస్థులస్త్రీలుగూడ వ్రాయుట, చదువుట యందు నేర్పుగలవారలు. ఋగ్వేదములోని మంత్రము లనేక ములు స్త్రీలచే రచింపబడినవి. విశ్వావారా శ్రద్ధా, సూర్యా, మొదలగుస్త్రీలు ఋగ్వేదములోని కొన్ని సూక్తములు రచి యించిరి. ఇంకా ఋషులతో జేరి యజ్ఞయాగాది క్రతువులు జరుపుచుండిరి. కొంతమంది స్త్రీలు బ్రహ్మచర్యవ్రతమును జేయుచుండిరి. అప్పుడు అతిబాల్యవివాహములును లేవు. వితంతువులు మరల వివాహమును చేసికొనగూడ దను నిబంధ నయును లేదు. సహగమనమును లేదు. అనేకమందిస్త్రీలు పురు షులను ధనమును జూచి మోహింతురు. స్త్రీలకుగూడయుద్ధ

మునందు పరివేశముగలదు. ఆకాలపుస్త్రీలు చీరెలు, రవికెలు ధరించువారు. పురుషులు దోవతియు త్తరీయములను ధరించువారు. తత్పూర్వపు స్త్రీలునుగూడ అగ్నిహోత్రాదికములు స్వతంత్రముగా జేయుచున్నట్లును, కౌసల్య స్వతంత్రముగా అగ్నిహోత్రాదికము లాచరించుచున్నట్లును, సీతకు సంధ్యావందన మాచరించు నలవాటున్నట్లును, ఆకాలపుస్త్రీలు రాణివాసమువదలి రాజసభలకు వెళ్ళి పండితులతో విద్యను గూర్చి చర్చించినట్లును రామాయణమందునానే వ్రాయబడియున్నది. ఇది యిట్లుండ ఆర్యుల టయిములోనే సుమారు 4000 సంవత్సరములకు పూర్వమే సంస్కృతములో వ్రాయబడియుండుచు వీరి పరిపాలనలో యీ ఋగ్వేదమునందలి ఆర్యులు హిందూదేశమునకు వచ్చి పరిపాలనాది అనేక అంశములతో గ్రంథవిస్తరముగా వ్రాయబడియున్నది. హిందూమతసంబంధమగు చరిత్రవిషయమగు యీ వేదమునందు అనేకాంశములు యీటయిములోనే చేర్చబడియున్నవి. అనంతరము కొన్నివత్సరములకు, యజుర్వేదము, సామవేదము, అధర్వవేదము లను వానినికనిపెట్టి సంస్కృతములో వ్రాయబడినవి. అంతనుండి ఆలోగడ బ్రహ్మయొక్క ద్వితీయసృష్టిలో కనబఱచిన ఉపనిషచ్ఛాస్త్ర పురాణములు వగైరా అనేకవిషయములును ఆర్యుల టయిమునానే రచియింపబడినవి. ఇట్లున్నకాలమున వారికి వర్ణభేదములులేవు. కాని కాలక్రమముగ

నేకవృత్తులను ఆర్యులే అనేకసంఘములుగా మారి ఆయా వృత్తులను కనిపెట్టి తత్సంబంధమైన కృషిమార్గముతో జీవించుచూ వచ్చుచున్నందువలన అందున ఆర్యులే పరిపాలకులుగా నుండుటయు అందుకొందరు వేదాధ్యయన యజనాదికార్మముగా వర్తించుచు లా(ధర్మ) చట్టములు కొన్నివార్యముచు ఆయా కృషిసంబంధమైనటువంటి ఆయా సాంఘికులకు వాణిజ్యాదికృషిభేదము ననుసరించి బ్రహ్మ క్షత్రియ వైశ్యశూద్రాది జాతిభేదములుగా నడుపుచు వచ్చిరి. ఇదియే జాతిభేదరహస్యవిచారణగాని ఆదియందు శ్రీమన్నారాయణునియొక్క అవయవాది స్థానములలో మానవులు వేరుగా జనించినందువలన జాతిభేదములు గలిగినవిగావని విజ్ఞులు స్పష్టముగా నెఱింగి, సత్యసమష్టిభూతదయతో సర్వజనులు నటించి సుఖింతురుగాక. మీ రొక్క ప్రత్యక్షప్రమాణమును వినుడు. "విష్ణుపాదాబ్జసంభూత గంగా త్రిపథగామిని" అను శ్రుతివచనప్రకారము గంగభవాని శ్రీమహావిష్ణుని పాదములనుండియే జనించెనని గదా చెప్పుచున్నది. అట్టివిషయమును గురించి శ్రీమహావిష్ణువుపాదమూలము క్షుద్రత్వముకిందమార్చినయెడల ఆగంగాభవానిలో భగవంతుని ముఖజనితులమను కొను బ్రాహ్మణులు స్నానపానాదులు చేయుటకు వీలులేదు కదా! భగవంతుని పాదములకు నమస్కరించుటకు వీలులేదు గదా గనుక విజ్ఞులు తెలిసికొందురుగాక. అయితే "బ్రాహ్మ

ణోస్యముఖమాసీత్" అనుపదముతో శ్రుతి యెందుకు విధించె
నను ప్రశ్నకు సమాధానము ముందధ్యాయమున వ్రాయ
బడును. గ్రహించుడు. ఈ ఆర్యుల పరిపాలన క్రీస్తుశకమునకు
పూర్వము రెండువేల సంవత్సరములు ముందున్న క్రీస్తు
అనంతరము పన్నెండువందల సంవత్సరములును జరుగబడినది.
తదుపరి క్రీస్తుయొక్క పదమూడవ శతాబ్దము మొదలు పది
నెనిమిదవ శతాబ్దములోపల మహమ్మదీయ పరిపాలనము
జరిగినది. అంతనుండి యిప్పుడు బ్రిటిషుపరిపాలన జరుగు
చున్నది. ఇందలి విషయములన్నియును విజ్ఞులందరు ఆత్మానుభవముతో యథార్థవాదముతో గ్రహించుదురుగాక.

శ్రీమన్నారాయణ వరప్రసాదలబ్ధ కవితావిలాస భోగా
వెంకటకృష్ణదాసప్రణీతంబైన జాతీయధర్మ తత్త్వరహస్య
మునందుగల చతుర్ముఖ బ్రహ్మయొక్క ప్రథమసృష్టి
యు, ద్వితీయసృష్టియు, తృతీయసృష్టియు, ఇందలి
జాతీయ చతుర్థభాగ సంకరభాగవిచారణయు,
హిందూదేశ ఆర్యపరిపాలన, జాతీయశాస్త్ర
విచారణయు గల తృతీయాశ్వాసము
సర్వము సమాప్తము.

శ్లో॥ బ్రాహ్మణక్షత్రియవిశాం, శూద్రాణాంచ పరంతప!
కర్మాణి ప్రవిభక్తాని, స్వభావప్రభవైర్గుణైః.
—భగ. 18 అ. 41 శ్లో.

తా॥ అర్జునా! పూర్వజన్మకర్మవశమున మానవులకు నైజముగా ఒకనికి బ్రహ్మవిద్యానుష్ఠానము లభించుటయు, మఱియొకనికి రాజకీవి లభించుటయు, ఇంకొకనికి వ్యాపారము లభించుటయు, కొంతమందికి జీవహింసాది పాపకార్యము లభించుటయు నైజమైయుండును. (అందువలన వారి వారి గుణకార్యముల ననుసరించి ఇతను యీ జాతివాడని గమనించు మని) యీ శ్లోకాభిప్రాయము నుడివియుండగా బ్రాహ్మణునికి సత్త్వాదిగుణములును, క్షత్రియులకు రాజసాదిగుణములును ఇత్యాదులు ఆయా జాతులకు ఆయా జాతిగుణములు నైజముగాగల్గునని గీతయందు తాత్పర్యము వ్రాసిరి. ఈ యథార్థమునే మీరు కనుపింపజేయవలసియున్నది. ఎట్లనగా ఈ లోకమందు పరీక్షించిన బ్రాహ్మణులు శూద్రకార్యములు సేయుటయు, శూద్రులు బ్రహ్మతత్పరు లగుటయు, మహామ్మదు లాదిగాగల సర్వులు రాజ్యపరిపాలనాప్రవేశము సంపాదించుటయు నైజమైయుండగా యీ నైజాతులలో ఫలానిజాతి వంశపరంపరులకు ఫలానిగుణములే నైజముగా బుట్టునని పై శ్లోకమునకు తాత్పర్యము వ్రాయుట ఎంత స్వధర్మమో విజ్ఞులు తెలియునది. ఈ విషయమును

గురించియే శ్రీ వేదవ్యాసులు యీనుగువరీతి జాతీయసమష్టిని గురించి యథార్థాభిప్రాయము వెల్లడించెను. ఇదియే వ్యాస మతమనియును ఆదిశంకరులు తాను వ్రాసిన సర్వసిద్ధాంత సంగ్రహములో యీ శ్లోకము నుదాహరించెను. గ్రహించు నది.

శ్లో॥ బ్రహ్మక్షత్రియవిట్శూద్రాం, చాతుర్వర్ణ్యాన్ గుణాత్మకాన్
విపశ్యన్క్లోనృపోరక్తాం, పీతోవైశ్యోఽస్యజోఽసితః.

తా॥ ఈ సర్వపజలలో నాలుగు జాతులవారిని తెలిసి కొన వలయుననిన బ్రాహ్మణుడు తెల్లనివాడు, క్షత్రియుడు యెర్రనివాడు, వైశ్యుడు పచ్చనివాడు, శూద్రుడు నల్లని వాడు అని యెరుగవలయుననియెను. ఎట్లనగా శరీరమును జూచిగాదు. గుణములచేతనని యర్థము. అందు తెల్లనిదియగు శుద్ధసత్వగుణము గలవాడు బ్రాహ్మణుడనియును, యెర్రనిది యగు రజోగుణముగలవాడు క్షత్రియుడనియు, మిశ్రమమగు పచ్చని గుణము గలవాడు వైశ్యుడనియు, నల్లనిదియగు తమోగుణము గలవాడు శూద్రుడనియు వర్ణించి ఆయా గుణ ముగలవానిని ఆయా జాతిగలవానిగా నెరుంగవలయు ననిరి. ఎట్లనగా,

శ్లో॥ పరివర్తయతి తత్కర్మ, పరిపాకక్రమం విదన్,
బుజనశుద్ధవర్ణాభాం, క్షమావంతో దయాళవః
స్వధర్మనిరతా యేస్యు స్తేద్విజేషు ద్విజాతయః.

తా॥ అనగా కర్మపరిపాకము ననుసరించి ఒక్కొక్కరు పర్యవర్తించెదరు. అంచు మనోవాక్కాయ సిద్ధిగా పర్యవర్తించువారును, బ్రహ్మవిద్యయందు నిష్ఠాగరిష్ఠులును, దయాసత్య శౌచాదులు గలవారును ద్విజులలో బ్రాహ్మణు లనబడుదురు.

శ్లో॥ కామభోగప్రియా స్తీక్ష్ణాః,కోధనాఃప్రియసాహసాః
త్యక్తస్వధర్మరక్తాంగా, స్తేద్విజాఃక్షత్రితాం గతాఃం.

తా॥ కామపరవశులై, భోగాసక్తులై, కఠినస్వభావము గలవారలై, కోపులై, సాహసులై, బ్రహ్మకర్మను విడిచిన వారలై వర్తించునట్టి ద్విజులు క్షత్రియత్వమును బొందుదురు.

శ్లో॥ గోషు వృత్తిం సమాధాయ, పీతాఃకృష్యుపజీవినః
నస్వకర్మ కరిష్యంతి, తేద్విజాఃవైశ్యతాం గతాఃం.

తా॥ గోపరిపాలన, వ్యవసాయములచే జీవించువారును, మిశ్రమగుణములుగలిగి తపస్సు, వేదాధ్యయనాది బ్రహ్మ కర్మనువదలి వర్తించువారును నగు ద్విజులు వైశ్యత్వమును బొందుదురు.

శ్లో॥ హింసాఽనృతప్రియాఃలుబ్ధా స్సర్వకర్మోపజీవినఃం
కృష్ణాఃశౌచపరిభ్రష్టాఃస్తే ద్విజాఃశూద్రతాం గతాఃం

తా॥ మనోవాక్కాయములచే ప్రాణహింస జేయు వారలును, అసత్యభాషణప్రియులై నీచదేవతోపాసనలు, నీచకార్యలోలత్వ, వాద భేద, దంభ, దర్ప, ఈర్ష్యాదులతో

వర్తించుటయు గలిగినట్టి ద్విజులు శూద్రత్వమును బొందుదురు. ఇట్లే,

శ్లో॥ విస్తృత్యధర్మశాస్త్రేహి, తేషాం కర్మ సమీరితం,
ఏకస్మి న్నేకవర్ణేతు, చాతుర్వర్ణ్యం గుణాత్మకం.

తా॥ ఈలోకంబున కల్పితాంశమై నామావశిష్టమాత్రంబైన చాతుర్జాతిమానవులలో ధర్మశాస్త్రప్రకారము పైజెప్పినట్లు వారివారి గుణవ్యాపారముల ననుసరించి బ్రాహ్మణులలో క్షత్ర, వైశ్య, శూద్రులున్నారు. రాజులలో ద్విజవైశ్యశూద్రులున్నారు. వైశ్యులలో బ్రాహ్మణ క్షత్రియ శూద్రులున్నారు శూద్రులలో బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులున్నారు. అని వేదవ్యాసుడు యథార్థాభిప్రాయమును వెల్లడించెను. (కనుక సర్వజనులలో వారివారి గుణవర్తనయే జాతిరూపముగాని వంశగోత్రపరంపరకాదని స్పష్టము.)

కాన మనమిప్పుడు గ్రహించవలసిన సృష్టిలో గల జాతులు నాలుగున్నవి. ఎట్లనగా శుద్ధసత్త్వప్రజ్ఞానసంఘముగల వారలందరును బ్రాహ్మణులనియును, రజోగుణసాహసులగు సంఘమువారలందరును క్షేత్రపాలకులు గనుక క్షత్రియు లనియును, త్రిగుణమిశ్రమ లౌకికవర్తన సాంఘికులందరు విశ్వావలోకనులుగనుక వైశ్యులనియును, జీవహింసాది పాపంబులగు క్షుద్రకార్యము లాచరించువారలందరు శూద్రులనియును

నెఱిగి వారిగుణముల ననుసరించియే కులములు యీసృష్టి లోగల మానవకోటి నాలుగుజాతులుగా తెలియునది.

ఇందులకు శ్రుతిపురాణేతిహాససిద్ధాంతపరిమాణములను గూడ చక్కగ నాలింపుడు.

——* వేదస్వరూపమైన వజ్రసూచికోపనిషత్ *——

శ్రుతిః-వజ్రసూచీం ప్రవక్ష్యామి, జ్ఞాన మజ్ఞానభేదనం,
దూషణం జ్ఞానహీనానాం, భూషణం జ్ఞానచక్షుషామ్. 1

తా॥ అజ్ఞానమును ఖండింప నాయుధమును, జ్ఞానహీనుల దూషించునదియు, జ్ఞానదృష్టులను నాభరణము బోలి నదియునగు వజ్రసూచికోపనిషత్తును జెప్పుచున్నాఁడు.

శ్రుతిః-కోవా బ్రాహ్మణోనామ? కింజీవః? కిందేహః?
కింజాతిః? కింజ్ఞానం? కింకర్మ? కింధార్మికః? ఇతి
——వజ్రసూచికోపనిషత్. 2

తా॥ బ్రాహ్మణుడనగా నెవడు ? అతడు జీవుడా? దేహమా? వర్ణమా? జ్ఞానమా? కర్మమా? ధర్మము ననుష్ఠించువాఁడా?

శ్రుతిః-తత్ర ప్రథమో జీవో బ్రాహ్మణఇతి, తచ్ఛేన్న అతీతానాగతానేకదేహానాం, జీవస్యైకరూపత్వాత్. 3.

తా॥ ఈ పైన జెప్పబడినవానిలో మొదట జీవుడు బ్రాహ్మణుడనిన నయ్యది కాదు. ఏలయన ఇదివరకు గడచినవియు ఇకమీద రాబోవునవియు ననేకదేహములు జీవునకు సమానములు. జీవుడొక్కఁడయ్యును కర్మాధీనమువలన పంచములాదిగాగల అనేకదేహముల బుట్టుచున్నాడు. అందు సమ

స్థూలదేహములందు జీవుడొక్కఁడేరూపమున నున్నాఁడు. కావున జీవుడు బ్రాహ్మణుడు కాడు.

శ్రుతి:-తర్హి దేహోబ్రాహ్మణఇతిచేన్న ఆచండాలాదిపర్యంతానాం,మనుష్యాణాంపంచభౌతికత్వేన। దేహస్యైకరూపత్వాత్.

తా॥ అయితే దేహము బ్రాహ్మణుడనినయెడల నదియు కాదు. దేహము పంచభూతములతో మిశ్రిమగుటవలన నదియు కాదు. మనుష్యులదేహము లొక్కటేరూపముగా నుండుటవలనను, ముసలితనము, మరణము, ధర్మము, అధర్మము మున్నగునవి యెల్లరకు సమానము లగుటవలనను బ్రాహ్మణుడు తెల్లనివాడు, క్షత్రియుడు యెర్రనివాడు, వైశ్యుడు పచ్చనివాడు,శూద్రుడు నల్లనివాడను శరీరనియమము లేకుండుటవలనను తండ్రి మున్నగువారిని హింసించునెడల సర్వులకు బ్రహ్మహత్యాది దోషములు సంభవించును గావున దేహము బ్రాహ్మణుడనగూడదు.

శ్రుతి:-తర్హి జాతి ర్బ్రాహ్మణ ఇతిచేన్న తత్ర జాత్యంతరేష్వనేకజాతి సంభవాత్, మహర్షయోభవన్తి. ౬

తా॥ వర్ణము బ్రాహ్మణుడనినయెడల నదియుగాదు. ఒక వర్ణములోనే యనేకవర్ణములు గలుగుటవలనను, అనేక మహర్షులు ఋశ్యశృంగుడు లేడివలనను, కౌశికుడు దర్భవలనను, జాంబూకుడు నక్కవలనను, వాల్మీకుడు పుట్టవలనను, వ్యాసుడు చంబళస్త్రీవలనను, గౌతముడు కుందేటి

పేపునను, వసిష్ఠుడు ఊర్వశియందును, అగస్త్యుడు కుండ యందును బుట్టినట్లు దెలియుచుండుటవలనను వీరిలో జాతి లేకయే జ్ఞానము గలుగజేయు ఋషులు అనేకు లుండుటవల నను వర్ణము బ్రాహ్మణుడనకూడదు.

శ్రుతి:-తద్బ్రాహ్మణం బ్రాహ్మణఇతిచే న్నఋత్రియాదయోఽపిపర మార్థదర్శినోఽభిజ్ఞాబహవస్సంతితస్మాన్న జ్ఞానం బ్రాహ్మణఇతి6

తా॥ పారమార్థిక తెలివి బ్రాహ్మణుడనినయెడల నది యుగాదు. తెలివిగలవార లన్నిజాతులలో నున్నారు. కావున తెలివియు బ్రాహ్మణు డనగూడదు.

శ్రుతి:-తర్హి కర్మబ్రాహ్మణ ఇతిచేన్న సర్వేషాంప్రాణినాం ప్రారబ్ధసంచితాగామి. 7

తా॥ కర్మ బ్రాహ్మణుడనినయెడల నదియుగాదు. సమస్తప్రాణులకును ఆగామిసంచితప్రారబ్ధము లనుకర్మలు సమానముగ గనుబడుచున్నందునలనను కర్మములచే వేర్చి పింపబడిన జను లాకర్మములకు దగిన కార్యములు జేయు చున్నందుననను కర్మ బ్రాహ్మణు డనగూడదు.

శ్రుతి:-తర్హి ధార్మికోబ్రాహ్మణఇతిచేన్నఋత్రియాదయోహిర ణ్యదాతారో బహవస్సంత, తస్మాన్న ధార్మికోబ్రాహ్మణఇతి.8

తా॥ ధర్మమునేయువాడు బ్రాహ్మణుడనినయెడల నది యు గాదు. దానధర్మములు సేయువారు అన్నిజాతులలో

గలరు. అందువలన ధార్మికుడు బ్రాహ్మణుడన గూడదు.

శ్రుతి:-తర్హ్యకోవా బ్రాహ్మణో నామ?

అట్లైన బ్రాహ్మణుడనగా నెవడు?

శ్రుతి:-యఃకశ్చిదాత్మానామద్వితీయం,జాతిగుణక్రియాహీనం ..... అనుభవైకవేద్య మపరోక్షతయా భాసమానంకరతలామలకవత్సాక్షాదపరోక్షీకృత్యకృతార్థతయా। కామరాగాది దోషరహితశ్శమదమాదిగుణ సంపన్నో, భావమాత్సర్య తృష్ణాశామోహాది రహితో దంభాహంకారాదిభి రసంస్పృష్టచేతా వర్తత ఏవ ముక్తలక్షణోయ స్స ఏవ బ్రాహ్మణ ఇతి శ్రుతిస్మృతి పురాణేతిహాసానా మభిప్రాయః. అన్యథా బ్రాహ్మణతత్వసిద్ధి ర్నాస్త్యేవ.

తా॥ అద్వితీయుడును, జాతిగుణక్రియలు లేనివాడును, షడూర్మ్మలు లేనివాడును, షడ్భావవికారములు లేని వాడును, సత్యజ్ఞానానందాదిఅనంతకల్యాణైశ్వర్యములు గలవాడును ... ... అనుభవముచేతనే తెలియదగిన వాడును ప్రత్యక్షముగా ప్రకాశించు వాడు నగు భగవంతుని అరచేతిలోని యుసిరికాయవలె జక్కగ ప్రత్యక్షము జేసికొని కృతార్థుడై కామక్రోధాదులు లేనివాడై శాంతశమద మాదులు గైకొనినవాడై అహంకార మమకారములు యెవరి మనస్సున జొరనీయక యుండునో అట్టి లక్షణములు గలవాడే

బ్రాహ్మణుడనిశ్రుతిస్మృతిపురాణేతిహాసములయభిప్రాయ
అట్లు కాదేని బ్రాహ్మణసిద్ధియే లేదు.

పురాణేతిహాసముల ప్రమాణములు వినుడు.

శ్లో॥ సమోహం సర్వభూతేషు, నమే ద్వేష్యోస్తినప్రి
యేభజంతితు మాం భక్త్యా,మయి తేతేషు చాప్యహ
——భగవద్గీత

తా॥ అర్జునా! నేను భూతములయందు భేదము
సమముగ నున్నాను. నా కొకడు ద్వేషింప దగినవాడుగా
ప్రేమింపదగినవాడుగాని లేడు. అయినను యెవడు నన
అనన్యభక్తితో సేవించునో అట్టిభక్తుడు సదా నాయం
డుండును. నేను వానియం దుండుదును. (అని శ్రీకృష్ణ
మాత్మ సమష్టిగా నుడివియుండెను. ఇక వామనపురాణవ
నము శ్రీ విష్ణుమూర్తి భూదేవితో నుడివిన ప్రమాణవాక్య
ములను వినుడు.

శ్లో॥ మద్భక్తం భూదప్రిసామాన్య, మవమన్యంతియేనరా
నరకేష్వవతిష్ఠంతి, వర్షకోటి ర్నరాధమా.

తా॥ ఏమానవులు భూదప్రిజన్మమునందు జన్మించిన
నాయొక్క భక్తుని భూదప్రిసామాన్యునిగా దలచి యవమా
నింతురో వారు కోటిసంవత్సరములు నరకమునందు బడి
యుందురు.

శ్లో॥ మద్భక్తంశ్వపచంవాపి నిందా కుర్వంతి యే నరాః,
పద్మకోటిశతే నాపి, నక్షమామి వసుంధరే!

తా॥ ఓ భూదేవి! నాభక్తుడు శ్వపచుడైనను వానిని నిందజేసిన వారిని పద్మకోటిశతవత్సరముల కైనను శిక్షింపక విడువనుసుమా!

శ్లో॥ భక్తి రష్టవిధాహ్యేషా, యస్మిన్మ్లేచ్ఛేపివర్తతే
సవిప్రేంద్రోర్ముని శ్శ్రీమాన్, సయతిః సచపణ్డితః,
తస్మైదేయం,తతోగ్రాహ్యం,సచపూజ్యోయథాహ్యహం.

తా॥ అట్టివిధనులగు భక్తి మ్లేచ్ఛునియం దుండినను వాడే బ్రాహ్మణోత్తముడు, వాడే మునీశ్వరుడు, వాడే శ్రీమంతుడు, వాడే సన్యాసి, వాడే పండితుడు. వానికి సర్వవిద్యల నియ్యవచ్చును. వానియొద్దనుండి సర్వవిద్యలు సగ్వులు గ్రహింపవచ్చును. వానిని భగవంతుడనగు నన్ను పూజించునట్లే పూజించవచ్చును.

శ్లో॥ చండాలమపి మద్భక్తం, నావమన్యేతి బుద్ధిమాన్
అవమానాత్పతత్యేవ రౌరవే నరకే చసః.

తా॥ హీనజాతియందు బుట్టినవాడైనను వానికి నా భక్తిగలిగియుండనేని అట్టివానిని బుద్ధిమంతులగువారు నిందించరాదు. అట్టి నా భక్తుల నవమానపరచినవారు రౌరవ నరకమును బొందుదురు. ఇట్లుశ్రీమన్నారాయణుండు వాక్రుచ్చి

సత్యసమష్టి జెప్పుటయేగాక 'యోగసారము' నందు యీశ్వరుని వాక్యంబులు వినుడు.

శ్లో॥ ఏతైః కర్మఫలైర్దేవి న్యూనజాతికులోద్భవః
శూద్రోప్యాగమసంపన్నో ద్విజోభవతిసంస్కృతః.

తా॥ ఓ పార్వతీ! పైనజెప్పిన పుణ్యకర్మలే బ్రాహ్మణత్వమునకు కారణములేగాని వేరుగా జాతిపుట్టలేదు. వేదవిధానము తెలిసిన శూద్రుడైనను బ్రాహ్మణుడే (గనుక)

శ్లో॥ ద్విజవత్ క్షత్రియస్యోక్తః, పాణాయామో మహామునే
విరక్తానాం ప్రబుద్ధానాం, వైశ్యానాంచ తథైవచ
శూద్రాణాంచ తథా స్త్రీణాం, ప్రాణసంయమనం మునే.

తా॥ ఓ మునిసత్తమా! ప్రాణాయామము మొదలుగాగల యోగశాస్త్రమునందుద్విజులకెంత యధికారము కలదో అంతటి యధికారము క్షత్రియులకున్ను, ప్రబుద్ధులు, విరక్తులు నగువైశ్యులకును అట్లే శూద్రులకును స్త్రీలకును గలదు.

శ్లో॥ కర్మభిశ్చ శుచి ర్దేవీ, శుద్ధాత్మా విజితేంద్రియః
శూద్రోపి ద్విజవ త్సేవ్య ఇతి బ్రహ్మానుశాసనం.

తా॥ పార్వతీ, శుద్ధములగు సాత్త్వికకర్మలతోగూడిన వాడై పరిశుద్ధాత్ముడై జితేంద్రియుడైనవాడు శూద్రకులజుడైనను వాడు ద్విజులలో బ్రాహ్మణుడువలె పూజింపదగినవాడని బ్రహ్మశాసనము.

ఇక భారతభాగవతాది ప్రమాణములను వినుడు.

శ్లో॥ నశూద్రాభగవద్భక్తా, విప్రాభాగవతాస్స్మృతాః,
సర్వవర్ణేషు తే శూద్రాః, యే హ్యభక్తా జనార్దనే.

తా॥ శూద్రకులమునందు జన్మించినవాడైనను దైవభక్తి వానికున్నట్లయిన వాడే విప్రోత్తముడు, భాగవతోత్తముడని యెఱుంగునది. సర్వవర్ణములలో శూద్రుడైవడనగాదైవభక్తిలేని వాడే (అని భారతము).

శ్లో॥ శ్వపచోపి మహీపాలో, విష్ణుభక్తో ద్విజాధికః
విష్ణుభక్తివిహీనస్తు, యతిశ్చ శ్వపచాధమః.

తా॥ ఓయిరాజేంద్రా! శ్వపచుడైనను వాడు భగవద్భక్తిగలిగియున్నచో బ్రాహ్మణాధికుడే. దైవభక్తిలేని యతియైనను చండాలాధముడే అని భాగవతము.

ఇటువంటి ప్రమాణములు కోట్లకొలదిగా నున్నవిగాని గ్రంథవిస్తరభీతిచే నింతట విరమించుచున్నాడను.

ఇంకొక్క సాక్ష్యమును మాత్రము వినుడు.

శ్రీ మహాభారతము ఆరణ్యపర్వము యక్షప్రశ్న,
312 అ. 105 శ్లో.

శ్లో॥ రాజన్ కులేన వృత్తేన, స్వాధ్యాయేన శ్రుతేనవా
బ్రాహ్మణ్యం కేన భవతి, ప్రబ్రూహ్యేతత్సునిశ్చితం.

తా॥ ఓరాజా! బ్రాహ్మణ్యము దేనివలన గలుగుచున్నది! కులముచేతనా? గుణముచేతనా? అధ్యయనము

చేతనా? ధర్మములు వినుటచేతనా? (అని యక్షుడు ప్రశ్న చేయగా ధర్మజుడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.)

శ్లో॥ శ్రుణు యక్షకులంతాత, నస్వాధ్యాయో, నచశ్రుతం
కారణంవాద్విజత్వేచ, వృత్తమేవ నసంశయః
నయోనిర్నాపి సంస్కారో, నశ్రుతం నచసంతతిః
కారణానిద్విజత్వస్య, వృత్తమేవతుకారణం.

తా॥ ఓయక్షుడా! వర్ణమును వినుము. తండ్రి! బ్రాహ్మణ్యమున కధ్యయనము గాదు. ధర్మములు వినుటగాదు. గర్భాధానసీమంతాది సంస్కారముల బొందుటగాదు. వంశ పరంపరలుగాదు. సద్వృత్తియే బ్రాహ్మణ్యమునకు కారణము. (అని ధర్మజుడు నుడువగా యక్షుడు మరల నిట్లు ప్రశ్నించెను.

శ్లో॥ బ్రాహ్మణః కోభవేద్రాజన్, వేద్యం కించ యుధిష్ఠిర.
అరణ్య. 180 అ. 20 శ్లో.

తా॥ ఓధర్మరాజా బ్రాహ్మణుడన నెవ్వడు, తెలిసి కొనదగిన దెయ్యది? (ధర్మరాజిట్లుప్రత్యుత్తరమిచ్చెను.)

శ్లో॥ సత్యందానం క్షమాశీల, మానృశంస్యం తపోఘృణా
దృశ్యంతే యత్ర నాగేంద్ర సబ్రాహ్మణఇతిస్మృతః.

తా॥ ఓ నాగేంద్రుడా! సత్యము, దానము, ఓర్పు, ఆచారము, అహింస, తపము, దయ ఎవనియందు గలవో వాడు బ్రాహ్మణు డని శాస్త్రప్రసిద్ధము.

శ్లో॥ శూద్రేతుయద్భవేల్లక్ష్యం, ద్విజేతచ్చనవిద్యతే.
నైవశూద్రోభవేచ్ఛూద్రో, బ్రాహ్మణో నచబ్రాహ్మణః

తా॥ ఈపై చెప్పంబడిన గుణము లెవ్వనికిగలవో వాడు శూద్రుడయ్యును శూద్రుడుకాడు. ఎవనియం దీ సద్గుణములు లేవో వాడు బ్రాహ్మణుడయ్యును బ్రాహ్మణుడు గాడు.

శ్లో॥ యత్రైతల్లక్ష్యతే సర్పవృత్తం।స బ్రాహ్మణ ఇతిస్మృతః.
యత్రైతన్నభవేత్సర్వం । తం శూద్ర మితి నిర్దిశేత్.
—భారత. అరణ్య. 180 అ. 28 శ్లో.

తా॥ ఓ సర్పరాజా! యీ సద్గుణము లెవ్వనియందు గనబడుచున్నచో వాడే బ్రాహ్మణుడు. ఎవనియం దీ గుణములు లేవో వాడు శూద్రుడని ధర్మజుడు ప్రత్యుత్తర మిచ్చెను.

కనుకి నా సోదరీసోదరులారా! శాస్త్రవాసన, లోక వాసన, దేహవాసన యను వాసనత్రయములో మునిగి వ్యష్టి భావనతో సజ్జనులను దూషణభూషణతిరస్కారంబు లాడి కాలపురి కండ్లజూడక సత్యసమష్టిత త్త్వము నెరింగి సర్వభూత దయాళువులై సర్వులు సుఖంతురుగాక.

ఈ పుస్తకారము చాతుర్జాతులయందును గుణతత్త్వాను భవమే బ్రాహ్మణస్వరూపముగా శ్రుతిస్మృతిపురాణేతిహాస సిద్ధాంతపద్ధతిపాదకనిర్ణయ ముండుటయును తదనుగుణముగా ఈముందు సోపానమున సర్వజనసమష్టి ఆచరణానుకూల

ముగా సర్వధర్మములు విధించియుండెను. ఇట్టి రహస్యశాస్త్ర చట్టములుండగా- పండితులైనవారు.

శ్రుతి:—బ్రాహ్మణో స్య ముఖ మాసీత్
బాహూ రాజన్యః కృతః.

అని పురుషసూక్తమునందు విధించబడి ఆ విరాట్పురుషునియొక్క- ముఖమునందు బ్రాహ్మణులును, భుజముల యందు క్షత్రియులును, యూరువులయందు వైశ్యులును పాదములయందు శూద్రులును జనించిరనియు అందున వారివారి కర్మకర్తృత్వ ధర్మాచరణానుకూలము వేరువేరుగా నుండునని యు చెప్పిన ఋషిప్రోక్తాభిప్రాయకారణ మేమనిన మీకు పరిథమాదిగల యీలోగడజెప్పిన అధ్యాయములన్నిటియందు క్రమేణ మానవు లెట్లు జనించినవిధమున్ను వారలు లోకనటనార్థమై చాతుర్జాతులు యెప్పుడు నిర్ణయించుకొన్నవిషయమున్ను అందు గుణపరిధానమే అగ్రజాతిస్వరూపమని యును వ్రాసియున్నాడను. ఇకముందు అధ్యాయమున సర్వజనసమష్టికర్మాచరణానుకూలశాస్త్రచట్టములగు ఋషిప్రోక్తాభిప్రాయములనే మీకు సమగ్రముగా వెల్లడింతును. కనుక సర్వులను ఆత్మదృష్టితోయిందు సర్వసమష్టితత్త్వము నుగ్రహించునది.

అయితే పైపశ్నకు సమాధాన మేమనగా—

శ్రుతి:-బ్రాహ్మణోఽస్యముఖమాసీత్, బాహూరాజన్యఃకృతఃఊరూ తదస్య యద్వైశ్యఃపద్భ్యాగ్ం, శూద్రోఅజాయత.

(1) టీక:—అస్య = ఈ విరాట్పురుషుని యొక్క - ముఖమ్ = ముఖముగా-బ్రాహ్మణుఁ = అనగా ఉత్తమజ్ఞాన సంపన్నుఁడు - ఆసీత్ = ఆయెను.

(2) అస్య = ఈ విరాట్పురుషునియొక్క - బాహూ = బాహువులుగా-రాజన్యఃకృతఃరాజశ్రేష్ఠుఁడు-కృతఃచేయ బడెను.

అని యీవిధముగా నాలుగుపాదములయందు విజ్ఞాన వంతుడగు వాఁడు విరాట్పురుషుని ముఖముగా ఆయెననియు, రాజశ్రేష్ఠుఁడు అతని బాహువులుగాచేయబడెననియు, వైశ్యుడు అట్లే యూరువులుగా చేయబడెననియు, శూద్రుఁడు పాదముల యందు కలిగెననియు నుడివినట్టి యిందలి యథార్థాభిప్రాయము విజ్ఞులు గ్రహించునది.ఎట్లనగా— "దీక్షతోఽయం బ్రాహ్మణఃఅనియు "అదీక్షిష్టాయాం బ్రాహ్మణఃఅనగా యితఁడు దీక్షనహించి బ్రాహ్మణుఁడాయెను. అని శ్రుతిప్రతిపాద్యము వదంతిజేసిపలుకుచుండుటయును అందు" అథాతాద్ధా జాయతే యోబ్రాహ్మణో యోయజ్ఞా జ్జాయతే - తస్మాదపి రాజన్యంవా వైశ్యంవా బ్రాహ్మణ ఇత్యేవ బ్రూయాత్ -బ్రాహ్మణోహి జాయతే యో యజ్ఞాజ్జాయతే"

—శతపథబ్రాహ్మణము (3-2-1-40)

తా॥ యజ్ఞముననుండి జన్మించినవాడు (అనగా యజ్ఞ దీక్షితుడు) ప్రత్యక్షముగనే బ్రాహ్మణుడై పుట్టుచున్నాడు. కాబట్టియే దీక్షితుడగు క్షత్రియుని, వైశ్యునిగూడ బ్రాహ్మణుడనియే చెప్పవలయును. యజ్ఞమునుండి పుట్టినవాడు బ్రహ్మనుండియే పుట్టినవాడుగదా. (కాబట్టి దీక్షితులైన క్షత్రియులు, వైశ్యులు బ్రాహ్మణులే) అని శ్రుతి విధించుటచే ఇచట యజ్ఞదీక్షాకాలమునందు బ్రాహ్మణత్వము సిద్ధించినట్లును తత్పూర్వము బ్రాహ్మణత్వమాతనికి లేనట్లును స్పష్టముగదా! ఇదియిటులుండ యజ్ఞదీక్షకులైన క్షత్రియవైశ్యాదులకు బ్రాహ్మణత్వము లభించెనని ఎట్లుచెప్పబడెనో అట్లే "అయమాత్మాబ్రహ్మ"(మాండూక్యోపనిషత్) అనగా ఈమనఆత్మయే సర్వకారణభూతమగు బ్రహ్మ. బ్రహ్మవేదబ్రహ్మైవభవతి (ముండకోపనిషత్) అనగా బ్రహ్మను తెలిసినవాడు బ్రహ్మయే యగుచున్నాడు. అను శ్రుత్యర్థము ననుసరించియే మహాత్ములగు తత్త్వవేత్తలందరును "అహం బ్రహ్మాస్మి" అనగా నేనే బ్రహ్మ నైతిని అని స్వానుభూతిని పొందుచుందురు. కనుక యిట్టి ఆత్మదీక్షకు లెల్లరును బ్రహ్మముఖస్థానమగు ఆత్మరూపిని పొందినవారుగనుక వైశ్రుతియందు 'ఆసీత్' అనగా ప్రజ్ఞానముగలవాడు బ్రహ్మముఖముగా ఆయెను. అనగా పొందెను అని యర్థము ప్రయోగింపబడెను గాని ఈమాన వులలో నొకరు యీశరీరముతో బ్రహ్మముఖమునందు జనిం

చెననిగాదు. అయితే ఇట్లు ముఖాంగముగా దీక్షస్థానము నిరూపించిన కారణం బేమనిన వినుఁడు.

శ్రుతి:—సీలతోయదమధ్యస్థా, విద్యుల్లేఖేవభాస్వరా,
నీవారశూకవత్తన్వీ, పీతాభాస్వత్యణూపమా
తస్యాశ్శిఖాయామధ్యే పరమాత్మావ్యవస్థితః
సబ్రహ్మసశివస్సహరిస్సేన్ద్రిస్సోఽక్షరః పరమస్స్వరాట్.

తా॥ హంసయందుగల పంచతత్త్వానుభవసారముగా నదా భూతములకు గలుగుచున్నట్టి ప్రకృతిభ్రాంతులనే నల్ల మేఘములయందు వడ్లగింజపై ముల్లువలె సూక్ష్మమై, పీత వర్ణమై, అణువుతో సమానమై యున్నది. 'దానిశిఖామధ్య' మందు అనగా సుషుమ్నానాళమందు పరమాత్మ డం న్నాడు. ఆ పరమాత్మయే బ్రహ్మయు, రుద్రుడు, విష్ణువు, ఇంద్రుడు నాశరహితుడు, కూటస్థుడు, అన్నిటికి మూలకారణుడు, స్వప్రకాశుడు-

అను పరబ్రహ్మతత్వము పిపీలికాది విరాట్పురుషుని పర్యంతము భూతములయొక్కయు, విరాట్పురుషునియొక్కయు ముఖస్థానమే ఆత్మస్థానమై యుండుటచే ఆత్మదీక్షకులైన బ్రహ్మయజ్ఞతత్పరు లందరును విరాట్పురుషుని ముఖముగానయిరి. అని సైశుత్యర్థము. ఈవిషయమునుగురించియే శ్రీ ఆంజనేయునితో ముక్తికోపనిషత్తునందు శ్రీరాముండిట్లు నుడివెను.

శ్రుతి:—భావితం తీవ్రసంవేగా దాత్మనా యత్తదేవ సః
భవ త్యాశు కపిశ్రేష్ఠ, విగతేతర వాసనః.

తా॥ ఆంజనేయా! ఎవడు తీవ్రసంస్కారవేగము చేత ప్రకృతివాసనలు వదలినవాడై ఏ ఆత్మస్వరూపమును ధ్యానించుచున్నాడో ఆ ధ్యానించునట్టి ఆత్మయే తా నగు చున్నాడు.

అని శ్రీరాముడు నుడివినట్లుగా బ్రహ్మయజ్ఞదీక్షకు లందరును సత్యలోకస్థానంబైన విరాట్పురుషుని ముఖముగా నైరి అని శ్రుత్యర్థము. అట్లే తక్కిన మూడుపాదముల యందును ఆయా గుణకర్మలు అనగా ఈ అధ్యాయమున నిరూపించిన వ్యాసుని వాక్యానుసరణి రజోగుణస్థుడు బాహుబల ముచే జీవించువాడుగనుక పరిపాలకుడు బాహువులుగా చేయబడెననియు - ఇక్కడ,

శ్లో॥ ఊర్ధ్వంగచ్ఛంతి సత్త్వస్థా, మధ్యేతిష్ఠంతిరాజసాః
జఘన్యగుణవృత్తిస్థా, అధోగచ్ఛంతి తామసాః.
—భగ. 14 అ. 18 శ్లో.

తా॥ సత్త్వగుణప్రధానులు ఊర్ధ్వలోకమను ముఖస్థాన మగు సత్యలోకమును బొందుదురు. రజోగుణప్రధానులు బాహుళలోకమను స్వర్గలోకము బొందుదురు. మిశ్రగుణ ప్రధాను లూరులోకమను మర్త్యలోకమును బొందుదురు.

తమోగుణప్రధానులు పాదలోకమును యమలోకమును బొందుదురు.

అనగా ఆ యా గుణప్రధానులైన మానవులు ఆ యా వృత్తిస్వరూపముతో నటించుచు ఆ యా కష్టసుఖము లనుభవించుటయే నాలుగు జాతులుగా ప్రధానములు పరిగణింప బడినవి. కనుక వారివారి గుణవృత్తి ననుసరించి ఈతడు ఫలాని జాతివాడని విజ్ఞులు నెరుంగవలయునుగాని వంశపరంపరా గాదని స్పష్టముగా శ్రుతిస్మృతేతిహాసపురాణప్రతిపాద్య సిద్ధాంతము.

ప్రజలయందు ఒకరియం దొకరికి గౌరవాదులు, లక్ష్యాదులుండగలందులకు అక్షైనను బ్రాహ్మణుడు ముఖమునందు బుట్టెననియు, క్షత్రియుడు బాహువులయందు బుట్టెననియు, వైశ్యుడూరువులయందు బుట్టెననియు, శూద్రులు పాదముల యందు బుట్టెననియు వైశ్రుతి కర్థము చెప్పకొనుచు వచ్చిరి. అట్లు చెప్పుకొనుచు వచ్చినప్పటికిని పూర్వమీ శ్రుతిస్మృతులు బుట్టినపుడు రాజనీతి కట్టుబాటుచే ద్విజులయందు బ్రాహ్మణవర్తనానుభవము కలదు. అందువలనను ప్రజలా యర్థము నంగీకరించుటకు కారణమైనది. అదియేగాక ఆర్యులే స్వపరిపాలకులు, ఆర్యులే కవీశ్వరులు, ఆర్యులే వేదవేత్తలు అగుటచే యీసంఘమువా రందరును ఆర్య లేయర్థమును జెప్పి యెరుల నెట్లు నడపించినను ఆ కాలమునకును, ఆస్మృతి

చట్టములకును ప్రజలు బాధ్యులై వర్తించియుండిరిగాని స్మృతులెప్పుడును కాలానుగుణ్యముగా మారుచుండును. కనుక పరిణామైకమానవుండును "ఆత్మబుద్ధి స్సుఖంచైవ, గురుబుద్ధి ర్విశేషతః." అను న్యాయంబున తమ ఆత్మదృష్టితో ఈలోక మన నేమిటి? ఈ లోకపుజనులందరు సహజకర్మము లేమి జేయుచున్నారు? పరిణామైకమానవుడును సహజముగా ఏ గుణముతో వర్తించితే ఏ యే సౌఖ్యములు లభించు చున్నవి? అని ఎవరికి వారే ఆత్మబుద్ధితో తన స్వానుభూతి వర్తనయందు యోచించుకొనిన స్మృతులయొక్క తగాదా మాట కర్మలు దైవచట్టమా? మానవకృతమా? యనియు, ఈధర్మములు శాశ్వతమా? అశాశ్వతమా? అనియు మీకే గోచరించగలదు. ఆత్మదృష్టితో దైవభక్తితో యోచించుము. అట్లు గాదేని సత్యసమష్టిధర్మతత్త్వవర్తనానుభవు డైన ఒకపుణ్యాత్ముని గురువుగా నాశ్రయించి సుఖతత్వము నైన తెలిసికొనుము. అట్లు గాకున్నను స్మృతులుగూడ ఒక మానవుని జన్మస్థానాధిక్యముచేతనే ముముక్షుత్వమును బొందునని చెప్పలేదు. ఇందుకు ప్రమాణములను వినుడు.

స్మృతిః—అనధీత్య ద్విజోవేదా, ననుత్పాద్యతథాప్రజాః
అనిష్ట్వాచైవ,యజ్ఞైశ్చ,మోక్షమిచ్ఛన్ వ్రజత్యధఃః.
—మనుస్మృతి.

తా॥ ద్విజుడు వేదములు నభ్యసింపకయు, సంతాన వంతుడు గాకయు, యజ్ఞములు సేయకయు అతను మోక్షము నపేక్షించెనేని అధోలోకమునకు బోవును.

స్మృతి:—ఏషామన్యతమాభావేన, మృషాచారో భవే ద్విజః
తత్రావిద్వా నదాతవ్యా, పగుమేణ హ్యాత్మైషిణా.
—హారీతస్మృతి.

తా॥ సత్యాచారవంతాచారములేని ద్విజుడు కర్మ భ్రష్టుడై శూద్రత్వమును బొందునుగనుక ఆతనికి తమ యేమమును గోరుకొను పండితుడు వేదమును గఱపగూడదు.

స్మృతి:-తస్మాన్న లంఘయేత్సంధ్యాం,సాయంప్రాతస్సమాహితః
ఉల్లంఘయతి యోమోహా, త్సయాతి నరకంధ్రువం.
హారీతస్మృతి.

తా॥ ఎవరు సాయంప్రాతఃకాలములయందు సదా అశ్రద్ధ చేత సంధ్యను వదలగూడదు. అట్లు వదలిచేని శాశ్వతముగా నరకమున బడియుందురు.

స్మృతి:—విరక్తఃపరివ్రజేచ్ఛ్రీమాన్, సంరక్తస్తుగృహేవసేత్
సరాగో నరకంయాతి, పరివ్రజ్యహి ద్విజాధమః.
—హారీత.

తా॥ బ్రహ్మవిద్య నభ్యసించు బ్రహ్మచారి తనకు అప్పుడే కేవలము వైరాగ్యము గలిగెనేని అంతనుండియే సన్య

సించవచ్చును. అట్లుగాక కోరికలుగలవాడు సన్యసించెనేని వాడు ద్విజాధముడై నరకమును బొందును.

శ్రుతిః—వమనాహారవర్జస్య, భాతి సర్వేషణాదిషు
తస్యాధికారో సన్యాసే, త్యక్తదేహాభిమానినః.

తా॥ వమనమైన పదార్థమునందు మానవున కెట్లు యిచ్ఛలేదో అట్లే దేహాభిమాన, కులాభిమాన, మతాభిమానములను త్యజించిన యతీశ్వరుని పూజింపవలయును. అట్లుగాక అభిమానముతో గూడుకొనిన యతిని త్యజించవలయును.

స్మృతిః—నష్టశౌచే వ్రతభ్రష్టే, విప్రే వేదవివర్జితే
దీయమానం రుదత్యన్నం, కిమయా దుష్కృతంకృతమ్
సమ మబ్రాహ్మణేదానం.....—బృహస్పతిస్మృతి.

తా॥ శౌచాచారములు పోగొట్టుకొనిన వ్రతభ్రష్టుడును, వేదమును కొంచెమైనను చెప్పుకొననివాడును నైన ద్విజుడు అతిథిగా వచ్చినపుడు అతని కిచ్చిన భోజనపదార్థములు నాచేత యేమి దుష్కృతము చేయబడెనో యిట్టి పాపాత్ముని గర్భమున బడవలసి వచ్చె నని దుఃఖించును. అట్టి బ్రాహ్మణుని కిచ్చిన దానముగూడ నట్లే దుఃఖించును.

స్మృతిః—పతితగ్రహేణ శ్యామంతి, పావక స్సలిలైరివ
అసమ్మానా త్తపోవృద్ధిః సమ్మానా త్తపసః క్షయః.
—బృహస్పతి స్మృతి.

తా॥ ఏద్విజుడు దానము పట్టుచున్నాడో ఆతని తేజస్సు నిప్పుచల్లిన నిప్పువలె ఆరిపోవుచున్నది. ఎవరు దానము పట్టు టలేదో ఆతనితపస్సు వృద్ధియగుచున్నది.

స్మృతి:—ఆచారహీనం నపునంతి వేదా, యద్యప్యధీతం సహషడ్భిరంగైః । ఛందాంసిసేవ్యం మృత్యుకాలేత్య జంతి నీడం శకుంత, ఇవజాతపక్షాఃఆచారహీనస్యతు వేదా, షడంగాస్స్వఖలాఃకాంపీతి ముత్పాదయి తుం సమర్థా, అంధస్యదారా ఇవ దర్శనీయాఃవసిష్ఠస్మృతి.

తా॥ అంగములతో గూడ నధ్యయనము చేయబడి నను, ఆచారహీనుని వేదములు పావనము చేయంజాలవు. రెక్కలువచ్చిన పక్షులు గూటిని విడిచినటుల ఛందస్సు మృత్యుకాలమునందు వానిని విడిచిపెట్టును. సౌందర్యవతియగు భార్య గుడ్డివాని కెటుల సంతోషము నీయంజాలదో అటులనే వేదములు, వానియంగములు, యజ్ఞములు ఆచారహీనుడగు వానికి శ్రేయస్సు నీయంజాలవు.

స్మృతి:—యస్యైతే చత్వారింశ, త్సంస్కారా నచాష్టా త్మగుణాః । న సబ్రహ్మణ స్సాయుజ్యం, సాలోక్యంచ గచ్ఛతి. —గౌతమస్మృతి.

తా॥ వర్ణాశ్రమధర్మరూపములగు సీమంత, జాతకర్మ, నామకరణ, చౌల, ఉపనయనాదిగాగల సంస్కారములన్ని

యు బొందినప్పటికిని శాంతశమదమాదులగు అహింస, భూతదయ, ఇంద్రియనిగ్రహము, క్షమ, అనృతములేకుండుటలను శమదమము లాదిగాగల ఆత్మగుణములగు యెనిమిది గుణము లెవనికి లేవో వానికి బ్రహ్మసాయుజ్యము గాని, సాలోక్య ముగాని లభించదు.

స్మృతి:—ఆషోడశా ద్వావింశా చ్చతుర్వింశాచ్చ వత్సరాత్ । బ్రహ్మక్షత్రవిశాం, కాల ఔపనయనాదిక స్స్మృతః । అతఊర్ధ్వం, పతంత్యేతే, సర్వధర్మబహిష్కృతాః । సావిత్రీ పతితా వ్రాత్య స్తోమాదృషే ర్గితోఽ॥ —యాజ్ఞవల్క్యవచనము.

తా॥ అనగా బ్రహ్మక్షత్రియవైశ్యులకు క్రమముగా 16, 20, 24 వత్సరములలోపల ఉపనయనము పొందని త్రైవర్ణికులుగాయతీభ్రష్టులై వ్రాత్యులనబడుదురు. అనగా పతితులగుదురు. కనుక వారిని సర్వకర్మములనుండి బహిష్కృతి యొనర్చవలయును. అని ఇత్యాది శ్రుతి, స్మృతిప్రమాణములు ఇహ, పరసాధనకార్యములకు సత్యాది గుణములవలనే సంపాదనపరికరములుగా విధించియుండెను. ఇక నవియన్నియు గ్రంథవిస్తరభీతిచే వదలివేయుచున్నాడను.

కనుక సర్వసుజనులారా! మానవుడు ఏజాతిలో పుట్టినను అంతనుండి మరల వారివారి గుణవర్తనపరిధానముల ననుసరించి పై శ్రుత్యభిప్రాయపరికారము బ్రాహ్మణుడు తామసాంశంబైన జీవహింసాది కార్యములకు లోబడినప్పుడు

అతడు శూద్రకులములో బ్రదికియుండగనే పుట్టె నని ఆతనిని సర్వులు గౌరవించక వదలివేయవలయును.

నామకార్థమైన శూద్రకులజుడైనను ఆతనియందు సద్గుణగరిష్ఠత్వము గలిగిన బ్రహ్మతత్త్వానుభవము గలిగి యుండెనేని అతడు జీవించియుండగానే బ్రాహ్మణుడుగ జనించుచున్నాడు. కనుక ఆతడు సర్వవిధుల గౌరవించి పూజించదగినవాడు. అయితే యింతమాత్రమునకే యిదివరలో వరం వరగా నచ్చుచున్నటువంటి ద్విజవంశీయులతో కలిసి భుజించ దగినవాడా యని మీరు ప్రశ్నచేయ నవశ్యములేదు. మీకు ముందు సోపానమున భుజించ తగినవాడు, స్వధర్మము లాచరించదగినవాడు, ఉపనిషత్తులు పఠింపదగినవాడు అను సర్వ శాస్త్రదృష్టాంతప్రమాణములను వ్రాయుచున్నాడను. సకారణముగా గ్రహించునది. వాదభేదములు వదలవలసినది. నే నిపుడు వ్రాయు గ్రంథము సర్వఋషుల యభిప్రాయముగాని ఒకరి స్వంత పోక్తము కాదనియు తలంచి సర్వజనులు ఆత్మదృష్టితో సమష్టిభావనతో, వైదభక్తి, గురుభక్తితో ఇహపరసౌఖ్యసాధనభూతంబగు నివృత్తికర్మమార్గమున వర్తించుచు శ్రీమన్నారాయణుని కృపాకటాక్షములకు పాత్రులరై సుఖతురు గాక.

ఇది శ్రీమన్నారాయణవరప్రసాదలబ్ధకవితావిలాస పోకా వేంకటకృష్ణదాసప్రణీతంబైన జాతీయధర్మతత్త్వరహస్యమునందు గల బ్రాహ్మణతత్త్వస్వరూపనిర్ణయమను నాలుగవ ఆశ్వాసము సర్వము సమాప్తము.

ఓమ్

శ్రీ గురుభ్యో నమః

జాతీయసమష్టిధర్మతత్త్వరహస్యము

పంచమాశ్వాసము.

సర్వజనసమష్టి ధర్మాచరణవిధి.

శ్లో॥ "చతుర్ణామపి వర్ణానాం, యాని ప్రోక్తాని శ్రేయసే
ధర్మశాస్త్రాణి రాజేంద్ర, శృణుతాని నృపోత్తమ
విశేషతస్తు శూద్రాణాం, పావనాని మనీషిభిః
అష్టాదశపురాణాని, చరితం రాఘవస్యచ."

—భవిష్యత్ పురాణము.

తా॥ ఓ రాజేంద్రా, నాలుగువర్ణములవారికిని, శ్రేయస్సుగలుగుటకుగాను ధర్మశాస్త్రములు విద్వాంసులచే జేయబడినవి. అందు శూద్రులకు మిక్కిలి పావనము లైనవి యే వేవియనగా పదునెమిది పురాణములును, రామాయణమును అని అర్థము. (ఇట్లే మరియొకస్థలమునందు.)

శ్లో॥ "సిద్ధాంతశ్రవణం ప్రాహ ద్విజానాం, మునిసత్తమాః
శూద్రాణాంచ విరక్తానాం, తథా స్త్రీణాం మహామునే
సిద్ధాంతశ్రవణం ప్రోక్తం, పురాణశ్రవణం బుధైః."

తా॥ అనగా ద్విజులకును విరక్తులైన శూద్రులకును అట్టి స్త్రీలకును పురాణము వినుటచే స్మృత్యర్థమంతయు తెలియవచ్చునని మునిశ్రేష్ఠులందురు. (అనగా యిచ్చట పరిభాషోపదేశము స్త్రీ పురుషులగు చాతుర్వర్ణ్యములవారును, పురాణములవలననే సర్వధర్మములు గ్రహించ నగునని యభిప్రాయము.) ఇట్లు వాయవీయమందు,

"శ్లో॥ ఏతాని నృపశార్దూల ధర్మశాస్త్రాణి పండితైః
సాధారణాని ప్రోక్తాని, వర్ణానాం శ్రేయసే సదా
చతుర్ణా మిహ రాజేంద్ర, శ్రోతుమర్హణిసువ్రత."

తా॥ అనగా సువ్రతుడైన రాజేంద్రా; యీ ధర్మశాస్త్రము లన్నియు సర్వసాధారణములై శ్రేయస్సునుగలుగ జేయునని పండితులచే జెప్పబడినవి. అందువలన చాతుర్వర్ణ్యములవారును వినదగుదురు.

ఇక చాతుర్వర్ణ్యములవారికి పురాణపఠనాధికారమును వినుడు.

శ్లో॥ పఠన్ద్విజో వాగృషభత్వమీయాత్
స్యాత్క్షత్రియో భూమిపతిత్వమీయాత్
వణిగ్జనః పణ్యఫలత్వమీయాత్
జనశ్చశూద్రోఽపి మహత్వమీయాత్॥

—రామాయణము.

తా॥ అనగా యీ రామాయణమును పఠించి ద్విజుడు వక్తలలో శ్రేష్ఠుడగును. క్షత్రియుడు భూపతియగును. వైశ్యుడు పణ్యఫలమును బొందును. శూద్రుడు మహత్త్వమును బొందును. ఇట్లు రామాయణ పఠనాధికారము చాతుర్వర్ణ్యములవారికి చెప్పియుండుటవలనను పీఠికమున పదునాలుగు పురాణములను రామాయణమును, సర్వజనులు వినుట కెట్లధికారము గలదని నుడివియుండెనో అట్లే సర్వపురాణపఠనాధికారము చాతుర్వర్ణ్యములవారికి కలదని యెరుంగునది. ఇందువలననే సూతుడు సర్వపురాణబోధాధికారిత్వము వహించి నిర్వహించెనని సర్వులు గ్రహించునది.

సర్వజన సమష్టిపంచయజ్ఞవిధానము వినుడు.

గీ॥ యజ్ఞపంచక మామ్నాయమందు జెప్ప
బడియె నరులకు శ్రద్ధచే వాని నాచ
రించు మానవులకు బలసంచయములు
గలుగు నొనరింపకున్న బాములు పొసంగు.

—బహ్మాం. ద్వి॥ ప్ర॥ శ్వా. 722 పద్యం.

తా॥ అనగా, ప్రతిరోజును పంచయజ్ఞములు ప్రతి మానవుం డాచరించుచుండవలయునని వేదవిధియై యున్నది. అట్లు ఆచరించుమానవులు ఇహపరసౌఖ్యములు పొందుదురు. అట్లు పంచయజ్ఞము లాచరించనివారు పాపములను బొందుదురు. (ఈవిషయమును గురించి వ్యాసవచనము. "పంచయజ్ఞ

విధానంతు, గృహీ నిత్యం నహాపయేత్" అనగా పత్నితొక గృహస్థుడు, నిత్యము పంచయజ్ఞములు పత్నితిదివస మాచరించు చుండవలయు నని వ్యాసమహర్షి నుడివెను. ఈవిషయమును గురించియే,

"దానంచ దద్యాచ్ఛూద్రోపి, పాకయజ్ఞై ర్యజేతచ,
పితార్యాదికంచవై సర్వం శూద్రాః కుర్వీతవై నరః.

——దేవలవచనము.

"భార్యారత శ్శుచిభూత్వా, భర్తాశాద్ధక్రియారతః
నమస్కారేణ మంత్రేణ, పంచయజ్ఞాన్ నహాపయేత్.

——యాజ్ఞవల్క్య వచనము.

తా॥ అనగా శూద్రుడు దానములీయవచ్చును. పంచ యజ్ఞము లాచరించ వచ్చును. పితార్యాదికర్మలు సర్వము జేయ వచ్చును.

శూద్రుడు భార్యయందే తత్పరుడై శుద్ధికలిగి భృత్య లను పోషించుచు శాద్ధక్రియలయం దాసక్తుడై నమస్కార మంత్రములచే అనగా, (ఇందార్యస్వాహా) అనుశబ్దమునకు బదులుగా (ఇందార్య నమః) అని మంత్రముచ్చరించుచు పంచయజ్ఞము లాచరించవలయు నని యాజ్ఞవల్క్యుడు వచించెను.)

(పిండవిధానమునుగురించి సర్వజనసమష్టి వినుడు.)

శూద్రస్తు గృహపాకేన, తత్పిండా నిర్వపేత్తథా
సక్తుమూలఫలం తస్యా, పాయసంవా భవేత్స్మృతం.

—భవిష్యద్వచనము.

తా॥ అనగా శూద్రుడు గృహపక్వాన్నముచేతనే పిండము లీయవచ్చును. అట్లు సక్తుపిండిచేతనైనను ఫలమూలములు పాయసముచేతనైనను నీయవచ్చును.

(నష్టసంతానపరిత్యక్తనుగురించి సర్వజనసమష్టి వినుడు)

"అధికారిభవే చ్ఛూద్రః పూర్తధర్మేన వైదికే."

(వ్యాసవచనము)

అనగా పూర్తవైదికధర్మము శూద్రుడాచరించ నధికారి యనియు నుడివిన వ్యాసవాక్యాను సరణి

"వాపీకూపతటాకాది దేవతాయతనానిచ
అన్నప్రదాన మారామః పూర్త మిత్యభిధీయతే."

—జాతుకర్ణ్యవచనము

తా॥అనగా శూద్రుడు వైదికసంబంధమగు పూర్తధర్మము లాచరించ నధికారి యనియు అవి యేవేవియనగా చెరువు వేయించుట బావితవ్వించుట దేవతాపరిత్యక్తచేయుట సత్రము పెట్టించుట వనమువేయించుట (ధనపరిత్యక్త- ధర్మపరిత్యక్త) ఆచరించవలయు నని నుడివెను.

(భగవత్ప్రతిష్ఠనుగురించి సర్వజనసమష్టి వినుడు.)

"చతుర్వర్ణైస్తథావిష్ణుః ప్రతిష్ఠాప్యసుఖార్థిభిః
భైరవోపి చతుర్వర్ణైరంత్యజానాం తథామతః
మాతరస్సర్వలోకైస్తు స్థాప్యాః పూజ్యాస్సురోత్తమాః
లింగంగృహీయతిర్వాపిసంస్థాప్యతు యజేత్సదా.

తా॥ అనగా విష్ణుప్రతిమను నాల్గువర్ణములవారును సుఖముగోరి ప్రతిష్ఠింపవచ్చును. భైరవప్రతిమను నాల్గువర్ణములవారును, జండాలురు సహితము స్థాపించవచ్చును. సప్తమాతృకలమూర్తులు సర్వలోకులు ప్రతిష్ఠింపవచ్చును. పూజింపవచ్చును. శివలింగమును గృహస్థుడుగాని సన్యాసిగాని స్థాపించి పూజింపవచ్చును. (అని దేవీపురాణము)

(మోక్షమార్గ విచారణనుగురించి సర్వజనసమష్టి వినుడు)

శ్రీరాముడు అరణ్యపర్వమున జానకిని నెడబాసి దుఃఖితుడై యున్నవేళ రామున కీశ్వరుడు ప్రసన్నుడై శివగీతను బోధించగా రాముడు సంతసించి యిట్లనియె.

శ్లో॥ భగవన్మోక్షమార్గోఽయంత్వయాసమ్య గుదాహృతః
తత్రాధికారిణం బ్రూహి తత్ర మే సంశయో మహాన్.

—శివగీత. 16 అ. 1 వ శ్లో.

తా॥ భగవంతుడా, మోక్షమార్గము నీచేత లెస్సగా నాకు నెరింగింపబడినది. అందు మోక్షాధికారి యెవ్వడో,

వారివిషయమును జెప్పి సంశయమును దీర్పు మని శ్రీరాముం డడుగ శివుం డిట్లనియె.

శ్లో॥ బ్రహ్మక్షత్రవిశశ్శూద్రాః స్త్రియ శ్చాత్రాధికారిణః
బ్రహ్మచారీ గృహస్థోవాఽనుపనీతో ఽథవా ద్విజః.
——శివగీత.

తా॥ బ్రాహ్మణ క్షత్రియ వైశ్య స్త్రీ శూద్రులును గృహస్థ, వానప్రస్థ, అనుపనీతులగు ద్విజులతో సహా అందరికిని బ్రహ్మవిద్య పొందుట కధికారముగల దని యీశ్వరుండు నుడివెను. (తదనుగుణముగా రమణగీత యిట్లు వచించెను.)

"శ్లో॥ బ్రహ్మచారీ గృహస్థోవా, వానప్రస్థోఽథవా యతిః
నారీవా వృషలోవాపి, పక్వోబ్రహ్మ విచారయేత్."

తా॥ బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థ యతి స్త్రీ శూద్రులాదిగాగలవార లెవ్వరైనను, మనోపక్వమైనపుడు బ్రహ్మవిచారణ చేయదగుదురు. ఇట్లు అనేకప్రమాణములు గలవుగాని గ్రంథ విస్తరభీతిచే సర్వజనసమష్టిని గురించి చెప్పెడు విధానమును గురించి, అన్ని అధికారములను గురించి, ఒక్కొక్కదానికి ఒకటి రెండు సాక్ష్యములు మాత్రమే తెలివిగలవారు గ్రహించునట్లుగా యిందు పొందు పరచినాను. కనుక మరిన్ని సాక్ష్యములు లే వని సందేహించవల దని బుధజనవినుతి. ఎందుల కనగా గుణప్రధానము దప్ప

జాతిపరిధానము లేదని చతుర్థాశ్వాసమున చెలియపరచి యున్నానుకదా!

{ మోక్షమార్గమునకు ద్వితీయసోపానమగు భక్తి
యోగమును గురించి సర్వజనసమష్టి వినుడు. }

శ్లో॥ స్త్రీత్వే పుంస్త్వే విశేషోవా జాతినామాశ్రిమాదయః
నకారణం మద్భజనే భక్తిరేవహి కారణం.

——అధ్యాత్మరామాయణమ్. 10 సర్గ.

తా॥ మద్భక్తిచే తరించుటకు స్త్రీలనియు పురుషులనియు నపుంసకులనియు గొప్పవారనియు కొద్దివారనియు జాతినామ ఆశ్రిమములతో నవశ్యము లేదు. నాయందు భక్తి యెవరికి కలదో వారలందరిని రక్షించెద నని శ్రీరాముండు శబరితో నుడివెను. మరియు.

శ్లో॥ మాంహి పార్థ వ్యపాశ్రిత్య యేపి స్యుః పాపయోనయః
స్త్రియో వైశ్యాస్తథాశూద్రా స్తేఽపియాంతిపరాంగతిమ్.

——భగవద్గీత అ 9. శ్లో 32.

తా॥ అర్జునా యెరైనను నీచజన్మము గలవారలగుదురు గాక! అట్టివారును, స్త్రీలు వైశ్యులు శూద్రులు మొదలగు వీరందరును నన్ను సేవించిన మోక్షమును పొందుదురు.

అట్లే ఈశ్వరుని వాగ్దానము, సమస్తజనరక్షణ వినుడు.

శ్లో॥ అథ రుద్రో మహాదేవో, మండలస్థ ఉవాచహ
పూజ్యోహం బ్రాహ్మణానాంచ, క్షత్రియాణాం విశేషతః

వైశ్యానాంచైవ శూద్రాణాం, శుశ్రూష్యః పూజకస్యచ
స్త్రీణాంచైవాధికారోస్తి, పూజాదిషు న సంశయః.

—లైంగపురాణము.

తా॥ అనగా మహాదేవుడు రుద్రుడు మండలమందుండియే యిట్లు పలుకుచున్నాడు. నేను బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులచే పూజింపబడుదును. అర్చకులచే నర్చింపబడుదును. స్త్రీలకుగూడా నాపూజయం దధికారము గలదు. సంశయము లేదు.

శ్లో॥ యస్తుపూజయతే లింగం, దేవాదిం మాం జగత్పతిం
బ్రాహ్మణఃక్షత్రియోవాపి వైశ్యశూద్రోవామత్పరాయణః
తస్యప్రీతఃప్రదాస్యామి, శుభాల్లోకాననుత్తమాన్.

—భవిష్యద్వచనము.

తా॥ అనగా ఈశ్వరుడు మరల భవిష్యత్పురాణమునందు నిట్లు నుడివెను.—దేవతలకాదియు జగదధిపతియు నగు నన్ను లింగరూపమునందు పూజించువాడు బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులలో నెవ్వడైనను నేను వానికి ప్రీతుడనై శుభమైన యుత్తమలోకము నిచ్చెదను. అని నుడువుటయేగాక ప్రత్యక్షప్రమాణముగా కాశీ శ్రీశైలాదిగా గల క్షేత్రములలో సర్వజనుల సమష్టితో సమానముగా నర్చింపబడుచుండెను. ఇంతియేగాక మరియొకచోట మరియొకవిశేషము గూడా జెప్పియుండెను.

శ్లో॥ అథశూద్రస్య వక్ష్యామి, గదత శ్శృణు మాధవి
దంపతీ గుమభక్తౌచ, మమకర్మపరాయణౌ
నమస్కారప్రియో నిత్యం, మమచింతా వ్యవస్థితః
శుద్ధ కర్మాణి వై దేవి, యో నిత్యంతు సమాచరేత్
త్యక్త్వా ఋషిసహస్రాణి, శూద్రనేవతుయామ్యహం.

తా॥ అనగా శూద్రునకు దీక్షజెప్పెదను వినుము పార్వతీ! భార్యాభర్తలిరువురును నాయందు భక్తిగలవారలై నన్ను నుద్దేశించి వ్రతములు సేయుచు, నెల్లప్పుడు నన్నుధ్యానించి నమస్కరింపుచు, శౌచాచారపరుండై యుండెనేని వేలకొలంది ఋషులు నాకొరకు కనిపెట్టుకొని యున్నను వారిని విడిచి, ఆశూద్రునకే ముందు సాక్షాత్కరింతునని ఈశ్వరుడు పార్వతితో నుడివెను. ఇట్టివిషయమును గురించి చెప్పుటలో వామనపురాణమునందు "తత శ్చకార భగవాన్ చాతుర్వర్ణ్యం, మహారార్చనే" అనగా చాతుర్వర్ణములవారును ఈశ్వరుని పూజకొరకే సృజింపబడి రని వసిష్ఠపుత్రుడగు శక్తి యతని శిష్యుల కుపదేశించెను. కనుక ప్రపంచములో పుట్టి నటువంటి ప్రతియొకమానవుండును శ్రీ భగవంతుని సేవా పూజానమస్కారములకు సమానులై యుండుచు, ఈ సర్వ ప్రజలలో సద్గుణగరిష్ఠుండై సర్వేశ్వరుని నిష్కామభక్తుండైన పుణ్యాత్ముండు మాత్రమే అందరిచేతను పూజింపదగినవాడై అందరికంటె శ్రేష్ఠుం డనబరగును. అంతియేకాని కులజా

త్యాదిసంస్కారముల పొందినంతమాత్రమునచే గుణము లేని యొక మానవుం డొరులచే పూజింపబడడు. కనుక అన్ని విధములకును సర్వేశ్వరుడగుజగత్కర్తను మాత్రమే సర్వులు నాశ్రయించి యిహపర సౌఖ్యంబులు బొందనగును. ఇందులకే—

శ్లో॥ బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాః స్త్రియశూద్రాంత్యజాతయః। సంపూజ్య తం సురశ్రేష్ఠం నరసింహావపుర్ధరం।
ముచ్యంతే చాశుభై ర్భావై ర్జన్మకోటిసముద్భవైః.
—నరసింహపురాణము.

తా॥ అనగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య స్త్రీశూద్రులను వారును, అంత్యజాతు లను వారును శ్రీ నరసింహావతారము దాల్చిన దేవశ్రేష్ఠుండగు శ్రీమన్నారాయణుని పూజించిన కోటి జన్మముల పాపములను బోగొట్టుకొని బంధవిముక్తులై మోక్షమును బొందుదురు. (అని నుడువుటయేగాక ప్రత్యక్షప్రమాణముగా జగన్నాథమాదిగాగల పుణ్యక్షేత్రములయందు స్త్రీ శూద్రాదిగాగల సర్వజనులతో సమానముగా శ్రీమహావిష్ణు వర్చింపబడుచుండెను.)

కనుక సర్వసుజనులారా! నా ఆత్మప్రియులారా! కొన్ని తామస ఋషిప్రోక్తముల యందు శూద్రులనువారు వేరుగా నొకజాతి కలదనిన్ని వారు ఏకర్మాచరణార్హులు కారనియు భగవంతుని పూజించుటకు తగ

రనియు వారు ఈలోకములో నామకార్థ బ్రాహ్మణులను బూ
జించియే కడతేర వలయుననియు చెప్పిన గ్రంథములను అట్లు
వ్యష్టిగా చెప్పెడి మానవులను ఎవ్వరు దగ్గరకు చేర్చుకొనక
విసర్జించి ఏమానవుడైనను స్వాత్మారాధనము గలిగి సజ్జన
భావ సమిష్టితత్త్వమును నెరిగిబోధించుచుండునో అట్టి మానవు
డేజాతివాడైనను అతనిని పూజించి గౌరవించువారలే యిహ
పరసౌఖ్యసాధనములు బొందగలవారలు. ఎందువలననగా

శ్లో॥ ఆత్మాన మీశ్వరం వేద సోత్తివర్ణాశ్రమీ భవేత్
యో వస్థాత్రయనిర్ముక్తం అవస్థా సాక్షిణం సదా
యస్యవర్ణాశ్రమాచారో గళితః స్వాత్మదర్శనాత్
సహివర్ణాశ్రమాత్సర్వా నతీత్య స్వాత్మ నిష్ఠితః.
—దత్తా తేయోపనిషత్.

తా॥ ఎవడు జాగ్రత స్వప్న సుషుప్తులకు సాక్షిగా
నుండువాడై తన యాత్మయగు ఈశ్వరుని తెలిసికొని, సదా
జాతివర్ణాశ్రమములకు పైగానుండు ఆత్మస్వరూపుడే తానని
దృఢబోధ గలిగియుండువా డేజాతివాడైనను అన్నివర్ణముల
వారిలో శ్రేష్ఠమైనవా డనబరగును. మరియుఎవనికి ఆత్మదర్శన
మువల్లవర్ణాశ్రమాచారభ్రాంతినుండివిడుదల గలిగి యున్నా
వాడువర్ణాశ్రమములగు వ్యష్టిభావనగల సర్వమును వద
లినవాడై ఆత్మవేవై యున్నాడని తెలిసికొని ఆత్మాకారుడై
యుండుటయే జాతి శ్రేష్ఠత్వ మని చెప్పబడెను. (కనుక అన్ని

ధర్మములకు సర్వజనులు ఆచరణార్హులని వేదసమ్మతమగు సిద్ధాంతము.)

ఇక యోగాభ్యాస సర్వజనసమష్టిని వినుడు.

స్మృతి:—యోగాభ్యాస రతశ్శాంతః పరబ్రహ్మాధిగచ్ఛతి
బ్రాహ్మణక్షత్రియవిశాం స్త్రీశూద్రాణాం చ పావనం.
—యాజ్ఞవల్క్యస్మృతి.

అనగా యోగ మభ్యసించి బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర స్త్రీలెవ్వరైనను శుద్ధశాంతస్వరూపులై పరబ్రహ్మతత్త్వ మును బొందుదురు.

స్మృ:—యచ్ఛ్రేయః సర్వభూతానాం స్త్రీణామప్యుపకారకం
అపికీటపతంగానాం తన్నశ్రేయః పరంవద
ఇత్యుక్తః కపిలః పూర్వం దేవైర్దేవర్షిభిస్తథా
యోగమేవ పరంశ్రేయస్తేషామిత్యుక్తవాన్ పురా.
—కపిలమహర్షివాక్యము.

తా॥ మున్ను దేవతల చేతను మహర్షులచేతను ప్రార్థింప బడినవాడై మహాత్మా సర్వులకు దేనివలన శ్రేయస్సుగలుగు నని అడుగబడి, కపిలమహర్షి యిట్లనియె. స్త్రీలు ఆదిగాగల సర్వులకును యోగమే శ్రేయస్సును గలుగజేయును అని నుడివెను. కనుక బుద్ధిమంతులగు సర్వజాతులవారును తన బలముకొలది అష్టాంగాదిగాగల యోగములలో తన కిష్టి

మయినట్టి యోగమును సద్గురువువలన నభ్యసించి, పరతత్వానుభవమును బొందగల రని మానమ్మకము.

మంత్రానుష్ఠాన క్రమమునుగురించి సర్వజనసమష్టివినుడు.

శ్లో॥ "జలంనయేషాం తులసీవిమిశ్రం పాదోదకంచక్రశిలాసముద్భవం।నిత్యం త్రిసంధ్యం ప్లవతేనగాత్రం ఖగేంద్ర తే ధర్మ బహిష్కృతా నరాఃం.

—గారుడపురాణము.

తా॥ ఏమనుష్యుడు త్రికాలములయందు సంధ్యావందనము (అనగా భగవంతుని మంత్రానుష్ఠానము) చేసికొనియు భగవంతుని అభిషేకించినటువంటి తులసీమిశ్రమైన చక్రశిలాభగవంతుని పాదోదకము పుచ్చుకొనడో ఆమానవుడు సర్వకర్మలనుండి బహిష్కృతి యొనర్చదగినవాడు. ఇట్టి భగవంతుని ఉపాసించువారికి మడి మైలలు పట్టు దోషతుల ధారణ యుండవలయు నని యేమిసిద్ధాంతము లేదు.

స్మృ॥:—అపవిత్రఃపవిత్రోవాసర్వావస్థాంగతోపివా
యస్స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిఃం.

తా॥ మానవుడు సూతకాది అశుచిలోనుండి గాని స్నానాదిక్రియలులేకగాని భగవంతుని పార్థించునెడల రెండు పర్యాయములుపుండరీకాక్ష పుండరీకాక్షఅని ఉచ్చరించినంతనే అంతర్బహిశ్శుద్ధియు ఆమానవునకు గలుగును. ఇట్లు ఆహ్నిక దీపమందు గూడా వచించెను.

శ్లో॥ "సూతకే మృతకేవాపి ఆశౌచం నైవ విద్యతే
ఏషాం పాదోదకం మూర్ధ్ని పాశనం యేచ కుర్వతే."

తా॥ అనగా విష్ణుపాదోదకమును దాల్చి శిరస్సునధరించువారికి జాతాశౌచమృతాశౌచములు సహితలేక శుద్ధుడగునను.

శ్లో॥ "దేహశుద్ధ్యతి చాప్యాత్మా పీత్వాపాదోదకం హరేః
నిత్యే నైమిత్తికే కామ్యే పీత్వాభుక్త్వా నదుష్యతి."

—స్మృత్యర్థసారము.

తా॥ అనగా హరిపాదోదకము దాల్చినచో దేహము నాత్మయుశుద్ధి నొందును. నిత్యనైమిత్తిక కర్మలందు విష్ణుపాదోదకము దాల్చి యనంతరము భుజించినను దోషములేదనుట.

శ్లో॥ "విష్ణు పాదోదకం పీత్వా షశ్చాదశుచిశంకయా
యశ్చాచామతి సంమోహా ద్బ్రహ్మహత్యాం సవిందతి."

—విష్ణురహస్యము.

తా॥ అనగా హరిపాద తీర్థము పుచ్చుకున్న యనంతరము—ఆచమింపనిచో అశుచినగుదునను సందేహముచే—ఆచమనముచేయు నజ్ఞుడు బ్రహ్మహత్య నొందుననుట.

శ్లో॥ గంగాప్రయాగగయపుష్కరనైమిశాని
పుణ్యానియాని కురుజాంగలయామునాని
కాలేనతీర్థ సలిలం వినిహంతి తేషాం
పాదోదకం భగవతస్తు పునాతి సద్యః.

త్రీము పఠించునపుడును భగవత్సంకీర్తనము లాచరించు నపుడును బుధుల పూజించునపుడును మడిమైలలు నందే మాము రవ్వంతైనను నుండకూడదు. అట్లుండువారి మనస్సు అంధత్వములోనున్నదని ఎరుంగునది. ఇక భగవన్మంత్రీమును సర్వజనులు పఠించి యిహపరసౌఖ్యంబు లనుభవించవలయు ననెడి వేదవాక్య నివేదికను వినుడు.

నారాయణ మంత్రీం - సర్వజన పఠనాధికారం.

శ్రుతిః—ఓమిత్యగ్రేవ్యాహరేత్ నమఇతిపశ్చాత్ నారాయణా యేత్యుపదిశ్టాత్ ఓమిత్యేకాక్షరం నమఇతిద్వే అక్షరే నారాయణాయేతిపంచాక్షరాణిపదద్వే నారాయణస్యా ష్టాక్షరంపదంయోహవైనారాయణస్యాష్టాక్షరం పదమ ధ్యేతిఅనుపబృవంత్సర్వమాయురేతి విందతే ప్రాజాప త్యంరాయస్పోషం గౌపత్యంతతోఽమృతత్వ మశ్నుతే తతోఽమృతత్వ మశ్నుతఇతి ఏత త్సామవేదశిరోధీతే —సామవేదోపనిషత్.

తా॥ మొదట (ఓమ్) అనియు తర్వాత (నమః) అనియు తదుపరి (నారాయణాయ) అనియు మంత్రీ ముచ్చరించవల యును. ఓమ్ అనునది ఒకఅక్షరము. నమః అనునది రెండక్ష రములు, నారాయణాయ అనునది ఐదక్షరములు, ఇదే నారా యణాష్టాక్షరీ మంత్రీమనంబడును. ఈ మంత్రీమును యేమాన వుడు సదా అనుష్ఠానమునందు (ప్రీతిదివసము) ఉపాసన

చేయునో అనగా జపించుచుండునో వాడు సంపూర్ణాయుష్మంతుడగును. ప్రజలకు అధిపతియగును. రాజభోగము ననుభవించును. పశువులకు యజమానియగును. (అనగా తెలియని మానవులకు బోధించుటకు గురువగునని యర్థము). వాడు తదుపరి మోక్షమును బొందును. ఇట్లు సామవేదోపనిషత్ చెప్పుచున్నది. దీని ననుసరించియే,

శ్లో॥ హేమర్త్యాః పరమం హితం శృణుతవో వక్ష్యామి సంక్షేపతః
సంసారార్ణవ మాపదూర్మిబహులం సమ్యక్ప్రవిశ్యస్థితాః
నానాజ్ఞాన మపాస్య చేతసి నమో నారాయణాయేత్యముం
మంత్రం సప్రణవం ప్రణామసహితం ప్రావర్త యధ్వం
ముహుః.

—ముకుందమాల 17 శ్లోకము.

తా॥ ఆపదలనెడి యలలచే బహుళముగా సంసార సముద్రమునుబొంది దుఃఖితులై యున్న ఓప్రజలారా! మీకు నొక్క సుఖమును గలిగించుగట్టి మార్గహితమును సంగ్రహముగా చెప్పెదవినుడు. మీరు నానావిధములైన అజ్ఞానమును వదలి మనసునందు సదా ఓంకారముతో గూడిన నారాయణ మంత్రమును మాటిమాటికి స్మరింపుడు. అనియిట్లు సర్వజనులు కడతేరుటకు ప్రణవయుక్తమైన నారాయణమంత్రమే "విష్ణుః పోతోనరాణాం" అనగా యీ సంసారసముద్రమునందు మునిగియున్న మానవులను దాటించుటకు నారాయణమంత్రమే

పడవయగుననియు ఆమంత్రములు ధరించినవారలు యిహపర సౌఖ్యంబు లనుభవించుట కేలాటి సందియము లేదు గనుక నే శ్రీరామానుజులవారు యథార్థమైన అభిప్రాయమును సత్య సమష్టినిబూని సర్వభూతహితదయతో లోకోపకారార్థము శ్రీమన్నారాయణమంత్రమును పణవయుక్తముగా పంచము లాదిగాగల సర్వులకును బోధించి, సర్వజనులకు గురుపీఠస్థా నాధికారమును గూడా నొసంగెను. కనుక సుజనులైన నాసో దరీసోదరులారా! మీకు యీ మంత్రపఠనాధికారము లేదని వ్యష్టిగా బల్కెడి మాయకులమాటలు విని భయంబుచే కోలు పోవక నిరంతరంబు శుద్ధసత్త్వపరిధానమగు శాంతశమదమాది గుణవర్తన భూతదయగల వారలై శ్రీమన్నారాయణ మంత్రము, సత్యసంభుడైన సద్గురువువలన దెలుసుకొని సదా పఠించుచు యిహపరసౌఖ్యంబు లనుభవించుడు.

శ్రీ రామమంత్రపఠనాధికారము సర్వజనసమష్టి వినుడు.

శ్రు॥ రామపీవపరం బ్రహ్మ, రామపీవపరం తపః
రామపీవపరంతత్త్వం, శ్రీరామో బ్రహ్మతారకం.
—రామ రహస్యోపనిషత్.

తా॥ శ్రీరాముడే పరబ్రహ్మస్వరూపము. శ్రీరాముడే పరమతపపరిభావము. శ్రీరాముడె పరతత్త్వస్వరూపము. అట్టి శ్రీరామమంత్రమే సంసారసాగరమును తరింపజేసి ముక్తిని బొందించునట్టి మూలము (అట్టిమంత్రము)

శ్రు:—తారక త్వత్తారకోభవతి ... ... జన్మ
జరామరణసంసారమహాభయాత్సంతారయతీతితస్మాదు
చ్యతే షడక్షరం తారకమితి ...

తా॥ అరక్షరములుగలది శ్రీరామతారక షడక్షరీ మంత్రి మనంబడును. ఇది మానవుని మహాభయంకరమగు సంసారసాగరమునుండి తరింపజేయునట్టిది గనుక తారక మంత్రి మని చెప్పబడెను. ఇట్టి మంత్రిమును పఠించుటకు (మంత్రిము) శ్రీరామాయనమః అనియును, యింకా విశేష ముకొరకు (శ్రీరామరామాయనమః) అనియును, జ్ఞానులు చ్చరించు చుందురు. అందుకు బదులుగా యీశ్వరుడు సీతా రామాంజ నేయమునందు పార్వతితో శ్రీరామరామ రామేతి అను మంత్రిమును పఠించువారికి సర్వసౌఖ్యములు కలుగునని చెప్పుచు, యిట్టి మంత్రిపఠనాధికారము. ఎవ్వరికి కలదనిన—

సీ॥ ద్విజవరేణ్యులకును విపోత్తములకు యో
గీశ్వరులకును యతీశ్వరులకు
భక్తివై రాగ్యసంపద్విశిష్టులకునే
కాంతవాసులకు వేదాంతులకును
చండాలపుల్కస శ్వపచకంకకిరాత
శబరహూణాంగనాసంగతులకు
బ్రహ్మహత్యాసురాపానహేమస్తేయ
గురువధూసంగమకరవరులకు

తే॥ సుందరీక్షత్రియోరవ్య భూదులకును
మరియు నానావిధానేకమానవులకు
పరమపావనమై శుభపదమునైన
రామనామంబు శరణంబు రాజనవదన.

తా॥ పార్వతీ! ద్విజులలో శ్రేష్ఠునకును వేదపాఠకులును యోగీశ్వరులును యతీశ్వరులును భక్తివైరాగ్యములు గలవారలును చండాల, పుల్కస, శ్వపచ, కంక, కిరాత, శబర, హూణులనబడు సర్వహీనజాతులవారున్ను, బ్రహ్మహత్యాది సర్వపాపము లాచరించినవారైనను యీ శ్రీరామ షడక్షరీ మంత్రమును పఠించి తరించవలయును. ఇదియే సర్వజనులకు సంసారసముద్రమును దాటించుటకు మార్గాధార నావయగునని యీశ్వరుడు పార్వతి కుపదేశించెను.

కనుక సర్వసుజనులైన నా ఆత్మహితులారా! పరిణామములేని మంత్రమే నపుంసకమని చెప్పియుండగా (శ్రీ) యను ప్రకృతిబీజముగూడా లేని మంత్రముగతి యింకా ఏమని చెప్పవలయును. పతివాక్యమునకు సహితము కర్త కర్మక్రియలతో అన్వయించునట్లు పదముచ్చరించినగాని దాని స్వరూపము నెరుంగలేము. అట్టి విషయములో యీ లోకమునందు స్వానుభూతిలేని వ్యష్టిమానవు లెందరో ద్విజేతరజాతులైన స్త్రీ పురుషులు (రామ రామ) అని యుచ్చరించవలసి

నదేగాని (శ్రీరామ) అని ఉచ్చరించగూడదని పలుకు చుందురు. కనుక అట్టి స్వాభిమానులవాక్యములు విని మీరు వ్యర్థమానసులై శ్రీయను శబ్దము ఉచ్చరించిన మన కేమి హాని గలుగునోయను భయంబుచే రామరామ యని మాత్రమే ఉచ్చరించితిరేని మీకు హానియే కలుగును. ఎందువల్లననగా సంపత్కరమైన శ్రీ బీజమును ఎప్పుడు వదలితిరో అప్పుడే మీరు యిహపరసౌఖ్యంబులు గోలుపోవుదురు. అది యటు లుండ రామ యను శబ్దమును, నారాయణా అను శబ్దమును, సోహంఅను శబ్దమును సన్యసించినట్టి సర్వసంగపరిత్యాగులగు యతు లుచ్చరించవలసినదేగాని గృహస్థు లుచ్చరించినసంపద హానంబగును. దీనికి దృష్టాంతము చిన్న యితిహాసమువినుడు.

రామదాసుగారు శ్రీరాముని పన్నెండు సంవత్సర ములు ప్రార్థించినను ఏమి ప్రయోజనము లేకపోయెను. అప్పుడు సీతనుగురించి ఒక కీర్తన స్తోత్రము చేసినంతమాత్ర ముననే రామదాసుగారి కష్టములు గట్టెక్కెను. ఈ విషయ ము నందరు ఎరిగియున్న కథయేకదా. కనుక ప్రతియొక మం త్రమునకు ఆదియందు ప్రకృతిబీజంబైన శ్రీకారమైన నుండ వలయును. లేక పురుషబీజంబైన ఓంకారమైన నుండవల యును. ఈరెండు బీజములులేని మంత్రమును పఠించువారు ఏషలము బొందజాలరని శ్రుతిస్మృతిసిద్ధముగనుక నుజను లైన సర్వమానవులారా! శ్రీరామ మంత్రమును శ్రీయుక్త

ముగ సద్గురువుద్వారా తెలిసికొని సదా పఠించి యిహపర సౌఖ్యంబు లనుభవించుడు.

{ శివపంచాక్షరీ మంత్రానుష్ఠాన సర్వజనసమష్టి వినుడు. }

శ్లో॥ మహాపాతకదావాగ్ని, స్సోయం మంత్ర ష్షడక్షరః
పణవేనవినా మంత్ర, స్సోయం పంచాక్షరో మతః
స్త్రీభి శ్శూద్రైశ్చ సంకీర్ణై, ర్ధార్య తేము క్తికాంక్షిభిః
నాస్యదీక్షా నహోమశ్చ, నసంస్కారో నతర్పణం
నకాలనియమ శ్చాత్ర, జప్యస్సర్వై ర్వయం మనుః.
——బృహద్ధర్మోత్తరఖండము.

తా॥ అనగా (శివమంత్రము) ఓంకారము గలిసియుండిన ఆరక్షరములు గలదియగును. అది లేనిచో పంచాక్షరములు గలదియగును. ఇట్టి రెండు విధములయిన మంత్రమును పఠించువారికి దావాగ్నివలె సర్వపాపములు దహించును. ఈ మంత్రమును మోక్షాపేక్షగల పురుషులు స్త్రీలు సంకరజాతులవారైనను పఠింపవచ్చును. దీనిని పఠించుటకు దీక్షగాని హోమముగాని సంస్కారముగాని తర్పణముగాని కాలనియమముగాని, అక్కరలేదు. అయితే యిచ్చట ప్రణవములేని మంత్రమునే సర్వులు పఠింపవచ్చునని కొందరు చెప్పవచ్చునుగాని ఆత్మలాభాపేక్షగల సర్వసుజనులారా ! యీ శివమంత్రమును, మీకు ప్రీత

సమున ఉపాధ్యాయులే ఓంనమశివాయ అని దిద్దించి
యున్నారు. దానినే యిప్పుడు జ్ఞానోపదేశాచార్యులు యీ
పవమంత్రమునకు దీక్షయు మంత్ర మంత్రార్థరహస్యములు
తెలియజేయచున్నారు. కనుక కొత్తగా యీ మంత్రమును
పఠించవచ్చును, పఠించకూడదు అను వ్యష్టివాదసందే
హము మీకక్కరలేదు. అందుకు యీపైని నిరూపించిన
యీశ్వరవాక్యంబగు సాక్ష్యమే మిమ్ములను సర్వవిధముల
బోషించును. కనుక యీ శివపంచాక్షరీమంత్రమును సర్వ
జను లుపాసనీయులై యీ మంత్రరహస్యమును మాత్ర
ము సద్గురువులవలన సక్రమముగా తెలిసికొని ఆత్మరహస్యాను
భవసానుభూతులరై, సత్యవర్తనానుభవులై యిహపర
సౌఖ్యంబు లనుభవించుడు. (ఈ మంత్రమునకు ప్రణవము
లేనియెడల నపుంసకమగునని యే ఆదియందు ఓంకారమును
ఋషులెల్లరును చేర్చి పఠియించియున్నారు. అట్లయిన ఆరు
అక్షరములు కలదియైనది. అట్లయినప్పటికిని శివపంచాక్షరి
యని చెప్పుకొనుటయే వాడుకగలదు. కనుక ఆరక్షరములు
గల మంత్రమునే సర్వజనులు పఠించి కృతార్థులగుదురుగాక.

{ ప్రణవపఠనాధికారమునుగురించి
సర్వజనసమష్టి వినుడు. }

శ్రుతి:-హరి ఓమ్॥ అథహైనం శైవస్సత్యకామః పప్రచ్ఛ
సయోహవై తద్భగవన్ మనుష్యేషు ప్రాయణాన్త

మోజ్కార మభిధ్యాయీత కతమంవా వసతేన లోకం జయతీతి. —ప్రశ్నోపనిషత్ 5 అ.

తా॥ (అనగా శిబికుమారుడగు సత్యకాముడను మహా ఋషి, పిప్పలాదుని గురించి ఇట్లు ప్రశ్నజేసెను.) ఓపిప్పలాదుడా! మనుష్యులలోపల యెవడు పరాపరప్రాప్తిసాధనమగు ప్రసిద్ధమయిన 'ఓమ్‌కారమును' ధ్యానించుచున్నాడో అట్టివాడు జ్ఞానకర్మల చేత పొందదగినవగు అనేక లోకములలో ఏలోకమును పొందుచున్నాడు అని ప్రశ్నచేయగా పిప్పలాదు డిట్లనియె.

శ్రుతి:-తస్మై స హోవాచ ఏతద్వై సత్యకామ పరంచాపరం చ బ్రహ్మయదోజ్కార స్తస్మా ద్విద్వానేతే నైవాయతనేనైకతరమన్వేతి. —ప్రశ్నోపనిషత్ 5 అ.

తా॥ ఓసత్యకాముడా! ఏకారణమునుండి పరాపర రూపమైన పరమాత్మప్రాణరూపమగు ఈ పరబ్రహ్మము ఓంకారమే అగుచున్నదో ఆకారణమువలననే, ఇట్లు ఓంకారమును పరబ్రహ్మముగా తెలిసికొనిన జ్ఞానవంతుడు అధికమగు ఓంకారధ్యానముచేతనే వాని ఉపాసనానుసారముగా అనగా ఈసర్వలోక సర్వవిషయ ఫలములలో తాను యేయిచ్ఛను బొంది ప్రణవమును ఉపాసించుచుండునో తత్ఫలమునే ఉపాసకుడు బొందును. అని పిప్పలాదుడు ప్రత్యుత్తరము జెప్పెను.

అనగా యిచట యిరువురి సంవాదమునందు సర్వజన సమష్టితో ప్రణవోపాసననుగురించి సత్యకాముడు ప్రశ్న చేసెను. అట్లు పిప్పలాదుడు సర్వజనసమష్టితో ప్రత్యుత్తర మిచ్చెను. (యిట్లు కొన్ని సాక్ష్యములను వినుడు)

శ్రు.-శుచిర్వా ప్యశుచిర్వాపి యోజపేత్ ప్రణవం సదా
స నలీప్యతి పాపేభ్యో పద్మపత్రమివాంభసా.

——యోగచూడామణ్యుపనిషత్.

తా॥ అనగా శుచిగానుండిగాని అశుచిగానుండిగాని సదా ఏమానవుడు ప్రణవమును (అనగా ఓంకారమును) జపించుచుండునో వాడు తామరాకునందు బడిన నీటిబొట్టు వలె సర్వపాపములను నంటక బంధవిముక్తుడగును.

శ్లో॥ ఓమిత్యేకాక్షరంబ్రహ్మ వ్యాహర న్మామనుస్మరన్
యఃప్రయాతి త్యజన్ దేహం సయాతి పరమాంగతిమ్.

——భగవద్గీత.

తా॥ ఏమనుష్యుడు (ఓమ్) అనెడు ఏకాక్షరమును బ్రహ్మముగా నుచ్చరించుచు, నన్ను స్మరించుచు దేహమును విడుచునో వాడు అర్చిరాదిమార్గమున ఉత్తమగతిని బొందు నని శ్రీకృష్ణుడు నుడివెను.

శ్రు:-ప్రణవోహి పరంబ్రహ్మ ప్రణవః పరమంపదం
ప్రణవం సర్వవేదాద్యం సర్వవేదమయం విదుః
సర్వేషాంచైవమంత్రాణాం ప్రణవఃప్రాణఉచ్యతే.

తా॥ ప్రణవమే పరబ్రహ్మము. ప్రణవమే పరమపదము. ప్రణవము సమస్తవేదములకు మూలకారణము గనుక సమస్తమంత్రములకు ప్రణవమే మూలాధారప్రాణమైయున్నది. అందువలన ప్రణవములేని మంత్రమును జపించుట శవమునకు తాళిబొట్టు గట్టినట్లే నని యెరుగునది. కనుకనే శ్రుతి యిట్లు బలుకుచున్నది.

శ్రు:-ప్రణవా దపరం జప్త్వా కదా ముక్తో భవిష్యతి
ఓంకార స్సర్వమంత్రాణా ముత్తమం పరికీర్తితః

——సూతసంహిత.

తా॥ ఓంకారమున కన్యములగు ఇతరములైన మంత్రము లెన్ని జపించినను వా డెప్పుడు ముక్తినొందును. అనగా సర్వమంత్రములకు ప్రణవమే ప్రాణమైయుండగా ప్రణవము వినా యిక యెన్నిమంత్రములు జపించినను వాడు ముక్తినొందడనుట. ఎందువల్లననగా-

శ్రు॥ ఓంకారప్రభవా వేదా, ఓంకారప్రభవ స్స్వరాః
ఓంకారప్రభవం సర్వం, త్రైలోక్యం సచరాచరం.

——ధ్యానబిందూపనిషత్.

తా॥ ఓంకారమునుండియే వేదముగలిగినది. ఓంకారమునుండియే స్వరముగలిగినది. ఓంకారమునుండియే సర్వలోకములయొక్క చరాచరము లాదిగాగల సర్వము గలిగినది. కనుక విజ్ఞానవంతులగు ఓ సుజనులారా! పిపీలికాది బ్రహ్మ

పీతము జ్ఞానాత్మకమైన బుద్ధి గుహాయం దున్నది. గాన యిట్లు,

శ్రు॥యజ్ఞోపవీతం పరమంపవిత్రం ప్రజాపతేర్య త్సహజం పురస్తాత్, ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రమ్ యజ్ఞోపవీతం బలమస్తు తేజః. —బ్రహ్మోపనిషత్.

తా॥ ముందుగా సృష్టికర్తయగు బ్రహ్మకు దోడబుట్టి నదియు, శ్రేష్ఠమును పావనమును నాయుర్దాయమును గలుగ జేయునదియు నగు సూత్రరూపమగు యజ్ఞోపవీత మేదియో దానిని గ్రహింపుము. పరిశుద్ధమును దృఢమును తేజోరూప మునగు యజ్ఞోపవీతము (బుద్ధి గుహాయందు నిండ్రియపాణి తేజోరూపము లను మూడు విధములుగ నుండు పరబ్రహ్మ స్వరూపమైన సూత్రాత్మయనుయజ్ఞోపవీతము)గలుగునుగాక! అని మంత్రము,

శ్రు:-సూత్రమంత్రతం యేషాం జ్ఞానయజ్ఞోపవీతినాం తేవై సూతనిదో లోకే తేచ యజ్ఞోపవీతినః.

—బ్రహ్మోపనిషత్ 13.

తా॥ పరబ్రహ్మజ్ఞానమే యజ్ఞోపవీతముగా యెవరికి యజ్ఞోపవీతము గదో వారే లోకమునందు యజ్ఞోపవీతము నెరింగినవారు. వారే యజ్ఞోపవీతము గలవారు.

శ్రు:-జ్ఞాననిష్ఠో జ్ఞాననిష్ఠః జ్ఞానయజ్ఞోపవీతినః జ్ఞానవ పరం తేషాం పవిత్రం జ్ఞాన ముచ్యతే.

—బ్రహ్మోపనిషత్ 14.

తా॥ అనగా బ్రహ్మజ్ఞానమను యజ్ఞోపవీతముగలిగి బ్రహ్మనిష్టను పొందుట యేదికలదో అదియే శ్రేష్ఠమై పవిత్రమైన యజ్ఞోపవీతముగా వారికి చెప్పబడుచున్నది.

శ్లో:-అగ్నిరివ శిఖానాన్యాయస్య జ్ఞానమయీ శిఖా
నశిఖీత్యుచ్యతే విద్వా న్నేతరే కేశధారణాః. 15

తా॥ ఎవనికి జ్ఞానాగ్నియను శిఖ కలదో వారికి శిరస్సున జుట్టుశిఖయక్కరలేదు. వారికి వారిజ్ఞానమే శిఖయని చెప్పబడుచున్నది. అట్లు జ్ఞానశిఖ లేక బాహ్యశిఖ ధరించినవారలు శిఖాయజ్ఞోపవీతములు ధరించినవారు కారు. (మరి యెవ్వరనిన)

శ్లో:-శిఖా జ్ఞానమయీ యస్య ఉపవీతంచ తన్మయం
బ్రాహ్మణ్యగ్ సకలంతస్య ఇతిబ్రహ్మవిదోవిదుః. 17

తా॥ ఎవనికి బ్రహ్మజ్ఞానమును శిఖాయజ్ఞోపవీతములును కలవో వానికి సమస్తమగు బ్రాహ్మణ్యమును కలదని బ్రహ్మవేత్తలు తెలిసికొనుచున్నారు.

శ్లో:-ఇదంయజ్ఞోపవీతంతు పరమం యత్పరాయణం
సవిద్వా న్యజ్ఞోపవీ స్యా త్యయజ్ఞ స్తం యజ్ఞనంవిదుః
—బ్రహ్మోపనిషత్. 18

తా॥ ఈబ్రహ్మజ్ఞానతత్పరత్వమను యజ్ఞోపవీతము నెవ్వడు ధరియించియుండెనో అట్టివాడుయజ్ఞోపవీతి యగును.

అట్టిబ్రహ్మను తెలిసినవాడే యజ్ఞస్వరూపుడు. వానినే బ్రహ్మవేత్తలు యజ్ఞములు జేసినవానినిగా దెలిసికొనుచున్నారు.

కనుక సర్వసోదరీసోదరులారా! యీలోకములో సంకరజాతు లాదిగాగల ద్విజులవరకును అనేకజాతీయసంఘముల వారు శిఖాయజ్ఞోపవీతములు బాహ్యస్వరూపములుగా నూలుతో జంధ్యమును శిరస్సున జుట్టును నామకార్థముగ ధరించుచున్నారుగాని దానివలన బ్రాహ్మణత్వము కలదని సంతసించువారు వ్యర్థులగుదురు. ఇట్టిబాహ్యస్వరూపమయిన శిఖాయజ్ఞోపవీతము నాకు లేదని చింతించువారు వ్యర్థులగుదురు. ఎందుకనిన ఉపనయనసంస్కారములు బొందినంతమాత్రమునసే సద్గుణసదాచారసంపద్విశిష్టములేని ద్విజులకు వేదము గరుపగూడదనియు అతిథిపూజ సలుపగూడదనియు మీకు చతుర్థాశ్వాసమున స్మృతిపరిమాణములు చూపియేయున్నాను. ఇట్లయిన యీలోకంబున వాడుచున్న ద్విజులయందు బ్రాహ్మణశబ్దము అగ్రాసనాధిపత్యము లేదాయను ప్రశ్నయే కూడదు. ఎందువల్ల ననగా ఒకమనిషికి పుట్టినపుడె శాస్త్రులుగారని పేరు పెట్టియుండురు. మరియొకరికి విద్వాంసుడైనతరువాత వర్తనానుభవమునుబట్టి శాస్త్రులుగా రని లోకులచే గౌరవార్థముగ వారిని పూజించి గౌరవించుట గలుగును. అప్పుడు పూర్వము జన్మదారభ్యశాస్త్రులుగా రను నామకరణము బొందిన అయన వచ్చి నాపేరుశాస్త్రులు గాకేకదా! న న్నెందులకు పూజించి

గౌరవించి రని పోట్లాడుట ఎట్లుండునో, అట్లే వంశపరంపరా లోకనటనార్థము ఒక సంస్కారమునారియందు బ్రాహ్మణ నామ కరణము పొందబడియుండెను. అట్టివారి కులములో బుట్టినంత మాత్రమునచే సంస్కారమును బొందినంత మాత్రమునచే పైన జెప్పిన "బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః" అనుబ్రహ్మజ్ఞానయజ్ఞోపవీతములు లేనివారు ఏజాతివారైనను పూజార్హులునుగారు. శ్రుతిపరనాస్తులును గారు. కనుకనే బ్రాహ్మ్యయజ్ఞోపవీతములు లేకపోయినను అనేకమంది స్త్రీపురుషులు బ్రహ్మతత్పరులై యజ్ఞపరనాస్తులై శాశ్వతఋషులై చుక్కలలో చంద్రునివలె సదా సర్వశాస్త్రములచే బొగడొందు చున్నారు. వారి నామ ములను వినుడు.

బ్రహ్మజ్ఞాన తత్పరుల జాతీయసమష్టి వినుడు.

స్త్రీలు వేదఋక్కుల ననుస్మించి ఋషిక లగుట.

(1) ఋగ్వేద చతుర్థాష్టక పంచమాధ్యాయమునందు షడృక్కులుగల సూక్తమును అతిప్రతిభకలుగు విశ్వానర యను స్త్రీ తనతపోబలముచేగనిపెట్టినందున వాటి కామెఋషి ణి యయ్యెను.

(2) ఆత్రేయియగు అపాలయగు స్త్రీ తనకు విశేష రోగముండుటచే భర్త తనను విడువగా అందుల కామె యిం ద్రదేవతను గూర్చి ఋగ్వేదములోని 8-191- 3-4 ఋక్కులతో ప్రార్థించగా ఆయింద్రదేవతానుగ్రహము వలన

తన భర్త తనను మరల స్వీకరించెను. అందు ఆబుక్కు-ల నామె మొదట కనిపెట్టినందున వాటి కామెబుషిక యయ్యెను.

(3) రాజబుషియగు కష్టీనుడు 1-117-7 బుక్కు-లను గనిపెట్టెను. అతనికూతురు ఘోషయను నామె చాల కాలము పెండ్లి లేకయే తండ్రియింటనుండి అశ్వనీ దేవతలను గురించి 10-40-14-1-122-5 బుక్కు-లతో బార్థించగా వారు ఆమెకు నర్జునుడను భర్తను నొసంగిరి.

(4) సికితనివావిరిస్త్రీకవులు 9-86-11-20 బుక్కు-లతో సోమదేవతను బార్థించినట్లున్నది.

(5) గోధ అగస్త్య సోదరి 105 వ మండలములో 10-184 బుక్కు-లతో యిందర్దేవతను బార్థించి నట్లున్నది.

(6) ఇందుని భార్యయగు శచీదేవిగూడా కొన్ని బుక్కు-లకు బుషికయైనట్లు ఆమండలములోనే కలదు.

(7) లోపాముద్రయను స్త్రీ తపస్సులో మునిగిన తన భర్తయగు అగస్త్యబుషి తనను పేర్మించుకొరకు 1-179-1-2 బుక్కు-లతో బార్థించగా ఆదేవత కరుణచేత తనభర్త పత్యుత్తర మిచ్చినట్లున్నది.

ఇట్లు స్త్రీ చరిత్రలు యింకా బుగ్వేదమునందు గలవు. ఇది యిట్లుండ సరస్వతీ లక్ష్మీ పార్వతులు సర్వ వేదాధికారులుగా నున్నారు. కనుక స్త్రీల విషయము ఇట్లున్నది. ఇక పురుషుల విషయము.

శ్లో॥ ఋష్యశృంగో మృగేజాతః కౌశికోగాధినందనః
జంబుకో జంబుకోత్పత్తిః, గౌతమో గౌతసంభవః
వాల్మీకో వల్మీకోత్పత్తిః, అగస్త్యకుంభసంభవః
వ్యాసో లుబ్ధకసంభూతో, వసిష్ఠో ఊర్వశీసుతః
నారదో రజకీపుత్రో, కౌండిన్యో ముండకీసుతః
మతంగస్య మతంగస్యాత్, మాండవ్యోమండకీసుతః
సాంఖ్యాస స్సర్పసంభూతో, గార్గ్యోగార్ధభస్సుతః
శునకీగర్భసంభూతో, శౌనకాదిమహర్షయః.

——మనుస్మృతి.

తా॥ ఋష్యశృంగుడు లేడియందును, కౌశికుడు క్షత్రియకులమందును, జంబూకుడు నక్కయందును, గౌతముడు గోవునందును, వాల్మీకుడు పుట్టయందును, అగస్త్యుడు కుండయందును, వ్యాసుడు బోయస్త్రీయందును, వసిష్ఠుడు బోగముస్త్రీయందును, నారదుడు చాకలస్త్రీయందును, కౌండిన్యుడు ముండమోపియందును, మతంగుడు మాదిగస్త్రీయందును, మాండవ్యుడు కప్పయందును, సాంఖ్యుడు సర్పమునందును, గార్గ్యుడు ఖరమునందును, శౌనకాదిమహర్షులు శునకమునందును జన్మించి వీరు సర్వవేదవేదాంగవేదాంతములకు అధిపతులై మహర్షులైరి. వీర లేరూపముతో సర్వకర్మాధికారులై నారో తెలిసికొనుడు. కనుక బ్రహ్మజ్ఞానానుష్ఠానపరుడు ఏజాతివాడైనను, సర్వకర్మానుష్ఠానాధికారము

వానికి స్వాధీనమై యుండునని సర్వులు నెరుంగునది. (ఇంకా నిట్లే భాగవత నవమస్కంధమునందు ద్విజేతరులు బ్రహ్మానుభవులై బ్రాహ్మణులై యున్న కథలను చదివి తెలిసికొనుడు. ఇట్లే యింక బ్రహ్మతత్పరులైనవారి విషయములను వినుడు.

శ్లో॥ జైగీషవ్యో యథావిప్రో యథా చైకాశితాదయః
ఋతీయాజనకాద్యాస్తు తులాధారదయో విశః
ధర్మవ్యాధాదయస్సప్త శూద్రాశ్చైవకాదయః
మైత్రేయీ సులభా శాండ్లీ శాండిలీచ తపస్వినీ
ఏతేచాన్యేచబహవో నీచయోనిగతా అపి
జ్ఞాననిష్ఠాంపరాం ప్రాప్తాః ... ...

—భారతము.

తా॥ జైగీషవ్యుడను బ్రాహ్మణుడు, అట్లే యసితాదులును, జనకాదులగు ఋతీయులును, తులాధారాదులగు వైశ్యులును, ధర్మవ్యాధుడు మొదలగు ఏడ్గురు శూద్రులును స్త్రీలలో మైత్రేయి, సులభ, శాండ్లీ, శాండిలి, తపస్విని మొదలగు ఆడువారును ఇట్లే అంత్యజాతులయిన అనేకులుకూడ బ్రహ్మజ్ఞానతత్పరులై జ్ఞాననిష్ఠానుభవముచే శాశ్వతసౌఖ్యమును బొందియుండిరి. (గనుక)

శ్రు:—యతస్తతః శిఖాయజ్ఞోపవీత వేదాద్యయనాది
పరిత్యజ్యాపి నశూద్రాదిసమానత్వేన శంకనీయుః

కింతు సాయేవనిత్యపూతస్థోనత్యస్తో వేదాధ్యయనాదిమానపి.
—పరమహంసోపనిషత్.

తా॥నిత్యం=సర్వదా. కాలత్రయేఽపి.అశేషవిశేషశూన్యత్వేన పూతం=పవిత్రంశిఖా యజ్ఞోపవీతివేదాధ్యయనాది త్యాగశుద్ధి కారణం। సత్యజ్ఞానమనంత ఆనందాత్మస్వరూపంయద్బ్రహ్మత స్మిన్నిదమహమస్మీతిఐక్యేనవతిష్ఠతి.-రామానందస్వామివ్యాఖ్య.

తా॥ అట్టివానికి అనగా శిఖాయజ్ఞోపవీత వేదాధ్యయనాదికములు, లేకపోయినను బ్రాహ్మణుడు కాకపోడు. అట్టి బ్రహ్మత్వైక్య స్థితికలవాడే, సద్బ్రాహ్మణుడుగాని తదితరుడగు కేవల శిఖాయజ్ఞోపవీతవేదాధ్యయనములు గలవాడు కాడు. బ్రహ్మతత్వరు డెవడో అతడే వేదపురుషుడు, అనగా నాలుగు వేదములు నెరింగినవాడు. కనుక యితడు నిత్యపూతస్థు డనబడును. అనగా పరిపూర్ణబ్రహ్మస్వరూపుడని అర్థము. కనుక నిట్టివానియందు శూద్రుడను భావ ముండజనదు అని శ్రుతివచనము కనుక సర్వసుజనులారా! లోకవిడంబమైన సాంఘిక వ్యష్టివాదములచేత ఆత్మావలోకమును మరచి వృథా కాలముగడుపక సత్యసమష్టిరహస్యతత్త్వము నెరింగి లోకులతో వివాదమువదలి ప్రతియొకరు సర్వభూతదయతో స్వాత్మారాధనతో వర్తించుటయే సర్వజనులకు నిజమైన బ్రాహ్మణత్వము సిద్ధించును. ఇందులకు ప్రమాణము.

స్మృ:—యథోక్తానపికర్మాణి పరిహాయ ద్విజోత్తమః
ఆత్మజ్ఞానేన శమేచ స్యాద్వేదాభ్యాసేచ యత్నవాన్.
—మనుస్మృతి.

తా॥ ఉత్తమమైన బ్రాహ్మణత్వము సిద్ధించుటకు వేదాధ్యయనమేది యనగా, కర్మభ్రాంతిని వదలి, బ్రహ్మనిష్ఠను బొందియుండుటేయని యెరుంగవలయును. ఇట్టివాడే జాతివాడైనను నిజమైన బ్రాహ్మణుడుగా నెరుంగుడు.

శ్లో॥ నజాతికారణం తాత, గుణాః కల్యాణకారణం
వృత్తస్థ మపి చండాలం, తం దేవాబ్రాహ్మణం విదుః.

తా॥ బ్రాహ్మణత్వమునకు జాతికారణము గాదు. కల్యాణగుణములు గలవృత్తి చండాలునియం దున్నయెడల వాడు బ్రాహ్మణుడని దేవతలు వానిని విధించెదరు. అని ధర్మజుని వాక్యము.

అయితే యిట్లు గుణవర్తనయే ప్రధానకారణముగా, బ్రాహ్మణత్వము యీగ్రంథమందు సాంగముగా సాక్ష్యములు నిచ్చియున్నావు గాని శూద్రుడు కెంతబ్రహ్మజ్ఞానము గలిగినప్పటికిని ద్విజులతో కలిసి భుజించవచ్చునా అను ప్రశ్నకు సమాధానసాక్ష్యములను వినుడు.

{ సజ్జనసమూహ సద్గోష్టి
సమష్టి భోజన పరిమాణములు }

శ్లో॥ శూద్రోతు దాసగోపాల కులమిత్రార్ధసీరిణః
భోజ్యాన్నా నాపితశ్చైవయశ్చాత్మానంనివేదయేత్
—యాజ్ఞవల్క్యవచనము.

(ఈ అర్థమునే యన్వయించు దేవలవచనము)

శ్లో॥ "స్వదాసో నాపితో గోపః కుంభకారః కృషీవలః
బ్రాహ్మణైరపి భోజ్యానాః పంక్తౌతే శూద్రయోనయః"

తా॥ గురుశిశ్రూషాపరాయణుడును, నాపితుడును, గొల్లవాడును, కుమ్మరివాడును, సేద్యముసేయువాడును, యీ ఐదుగురు నండినఅన్నమును బ్రాహ్మణాదులుకూడా భుజింపవచ్చును.

శ్లో॥ "త్రిషువర్ణేషు కర్తవ్యం పక్వభోజనమేవచ
శుశ్రూషామపిపన్నానాం శూద్రాణాంచ వరాననే."

——వరాహపురాణవచనము.

తా॥ ద్విజులు విపత్క్షత్రియవైశ్యగృహములందును పక్వాన్నము భుజింపవచ్చును. అట్లే గురుసేవాపరాయణుడైన శూద్రునియింట పక్వాన్నమును కూడా భుజింపవచ్చును.

శ్లో॥ "రాజ్ఞాంపర్వణివైశ్యానా మశ్నీయా న్మంగళే గవాం
వాసోరత్నభూమాన్నం సచ్ఛూద్రస్యగృహే తథా."

——శూలపాణిగ్రంథమందు బ్రహ్మవచనము.

తా॥ ద్విజులును, రాజులును, వైశ్యులునుసచ్ఛూద్రుల యొక్కయు యిండ్లయందు పర్వకాలదివసములందు గోవులు వస్త్రములు భూమి రత్నములు సువర్ణము పక్వాన్నమును గ్రహింపవచ్చును.

శ్లో॥ "కందుపక్వం స్నేహపక్వం పాయసం దధిసక్తవః
ఏతాని శూద్రాన్నభుజో భోజ్యాని మనుర బ్రవీత్."

తా॥ శూద్రునిచే మంగలములో వేపిన పేలాలును, నూనెతో వండిన పిండివంటలును పెరుగు సత్తుపిండి పరమాన్నము ద్విజులు భుజింపవచ్చును.

కనుక సర్వసుజనులారా! యీ గ్రంథమునందు చూపెట్టినవన్నియును ఋషులయొక్క– యథార్థాభిప్రాయములు గ్రంథగర్భములయందు నుంచబడియే యున్నవి. ఇట్టి ధాన్యమునుండి తీసిన బియ్యమువలె యథార్థాభిప్రాయసమష్టితత్త్వమును స్వానుభూతితో గ్రహించక వ్యష్టిదృష్టితో తామసవాదములకు లోబడి మీ ఆత్మరతి మీరు కోలుపోవనేల? సమష్టిదృష్టితో సర్వభూతదయ గలిగి, సర్వజనులు మోక్షసాంప్రదాయకులు గావలయుననే అభిలాషతో మీకు మీకు లభించియున్నటువంటి కర్మజ్ఞానకాండలను బ్రహ్మవిద్యను సజ్జనులైన సర్వజనులకు బోధించి ఋషిఋణవిముక్తి జేసికొని సర్వేశ్వరుని కృపాకటాక్షములకు పాత్రులరై యిహపరసౌఖ్యంబు లనుభవించుడు.

సద్గురుపీఠాధికారసర్వజనసమష్టి వినుడు.

స్మృ:—శ్రద్ధధాన శ్శుభాం విద్యా మాదధీతావరా దపి
అంత్యాదపి పరంధర్మం స్త్రీరత్నం దుష్కులాదపి.
—మనుస్మృతి. అ2.శ్లో238.

తా॥ విద్యసంపాదించుటయందు శ్రద్ధగలవాడు శ్రేష్ఠమైన విద్యను తక్కువజాతివానియొద్దనైనను గ్రహింపవచ్చును. మోక్షధర్మము చండాలునివద్దనైనను గ్రహింపవచ్చును. గుణవతియగు స్త్రీని తక్కువకులమునుండియైనను వివాహమాడవచ్చును.

శ్లో॥ స్వాశ్రమంచ స్వజాతించ స్వకీర్తిం పుష్టివర్ధనం
ఏత త్సర్వం పరిత్యజ్య గురోరన్యం నభావయేత్.

—గురుగీత.

తా॥ తనయాశ్రమమున కంటె తక్కువయాశ్రమము నందున్నవాడైనను తనజాతికంటె తక్కువజాతివాడైనను తనకంటె కీర్తి బలము ధనము తక్కువవాడైనను సద్గురువు నందు (సద్గుణసమష్టి శాస్త్రసమ్మతమైన దైవభక్తి గురుభక్తి కలిగియున్నవాడైనయెడల) అట్టిపుణ్యాత్ముని అన్యవిషయములో పములను గురించి భేదమెంచక ఆతని నాశ్రయించి బ్రహ్మవిద్యాదిగాగల సర్వవిద్యలను అభ్యసించవలయును.

(1) ఇట్టి సాక్ష్యముల ననుసరించియే అవధూతాశ్రమవాసుడై బ్రహ్మతత్పరుడైన శ్రీ శుకుండు క్షత్రియుడై గృహస్థుడైన జనకమహారాజు నాశ్రయించి సందేహములను దీర్చుకొనెను.

(2) భారతారణ్యపర్వమునందు వేదాధ్యయన తపోధననిష్ఠాగరిష్ఠుడగు కౌశికుడను బ్రాహ్మణుడు కటికివాడైన ధర్మవ్యాధుని నాశ్రయించి, అనేకధర్మములను దెలిసికొనెను.

(3) క్షత్రియుడైన ధృతరాష్ట్రుడు సంకరుడైన సంజయునియొద్ద భగవద్గీతోపదేశము బొందెను.

(4) బ్రహ్మణ్యులైన శౌనకాదులు సూతునివలన సర్వధర్మములను దెలిసికొనిరి.

(5) బ్రాహ్మణుడై భక్తాగ్రేసరుడైన రామదాసు తురుష్కుడైన కబీరునొద్ద తారకోపదేశము నొందెను. ఇత్యాది పరిమాణము లనేకములు గలవు. శాస్త్రజ్ఞుల కనుభవనీయమే యనియు అట్టి సర్వసమష్టిబోధనానుకూలము సర్వులకు సమష్టితో బోధించగలందులకును సర్వులకు దెలియగలందులకును ఈశ్వరుడు చండాలవేషధారియై శంకరునకు బోధించిన మనీషాపంచకమును వినుడు.

మనీషా పంచకము

(శ్రీమచ్ఛంకర భగవత్పాదవిరచితము.

శ్లో॥ సత్యాచార్యస్య గమనే కదాచి న్ముక్తదాయకమ్
కాశీక్షేత్రం పరితిసహ గౌర్యామార్గేతు శంకరమ్
అంత్యవేషధరం దృష్ట్వా గచ్ఛగచ్ఛేతి చాబ్రవీత్
శంకర స్సోపి చండాలః తం పునఃప్రాహ శంకరమ్.

తా॥ శ్రీమచ్ఛంకరాచార్యవర్యుడు కాశీక్షేత్రమునకు బోయి అచట నివసించియున్నపుడు (ఒకనాడు కాశీనదిలో స్నానముచేసి వచ్చుచున్నవేళ) మార్గమధ్యమందు ఈశ్వరుడు పార్వతీసమేతుడై చండాలరూప ధారియై నాలుగు

కుక్కలను వెంటతీసికొని వచ్చుచుండగా యీశంకరాచార్యులు మాయాచండాలవేషధారియైనయీశ్వరుని యీశ్వరుడని యెరుంగక చండాలుడనియే భావించి 'గచ్ఛగచ్ఛ' అనగా తొలగిపొమ్ము తొలగిపొమ్ము అనెను. ఈమాటలు విని చండాలరూపధారియగు యీశ్వరుడు ప్రత్యుత్తర మిట్లుబలికెను.

శ్లో॥ అన్నమయాదన్నమయామథవాచైతన్యమేవచై తన్యాత్
యతివర దూరీకర్తుం వాంఛసి కింబ్రూహి గచ్ఛగచ్ఛేతి.

తా॥ ఓ యతిశ్రేష్ఠుడా! నీ శరీరము అన్నమయమైనదియు నాశరీరము అన్నమయమైనదియు, అందువలన నీశరీరమునకు దూరముగా నాశరీరమును దూరముగా పొమ్మనుటకు వలనుపడదు. అట్లు కాదేని నీచేతనస్వరూపమైన ప్రత్యగాత్మనుండి నాచేతనస్వరూపమైన ప్రత్యగాత్మను దూరముగా దొలిగిపొమ్మనుటకు వీలుపడదు. ఎందువల్ల ననగా "మమాత్మా సర్వభూతాత్మ" అను న్యాయంబున పిపీలికాది బ్రహ్మపర్యంతము సర్వభూతములయందు ఆత్మ ఒక్కటేస్వరూపమున నుండెను. కనుక అన్నమయమైన మనయిరువురి శరీరములు పవిత్రమైనను రెండునుగావలయును, అపవిత్రమైనను రెండునుగావలయనుగాని ఒకటి పవిత్రమును ఒకటి అపవిత్రమును నగుటయు సంభవింపదు. అట్లే నీదేహమందున్న ప్రత్యగాత్మయు పవిత్రమైనయెడల నాదేహమందున్న ప్రత్యగాత్మయు పవిత్రముకావలయును. లేనియెడల రెండును అపవి

త్రిముగావలయును అని నుడువుచు శంకరుడు పలికినవా
క్యము అన్యాయమైన వ్యష్టితోగ్రివ యని నిర్ణయించి మరల
యీశ్వరు డిట్లనుచున్నాడు.

శ్లో॥ పశ్యత్యగ్వస్తునిని స్తరంగసహజానందావబోధాంబుధౌ వి
ప్రోఽయంశ్వపచోఽయమిత్యపిమహాకోఽయంవిభేదభ్ర
మఃకింగంగాంబుని బింబితేం బరమణౌ చండాలవీధీ పయఃపూ
రేవాంతరమస్తి కాంచనఘటీమృత్కుంభయోర్వాబలే.

తా॥ అనృతజడదుఃఖరూపములగు అహంకారాదిక
ముకంటె భిన్నమై విలక్షణముగా ప్రకాశించునట్టియు సంకల్ప
వికల్పాత్మకములగు అలలు లేకపోవుటచేత నిశ్చలమైపరిపూ
ర్ణమై నిత్యానందనిధియగు పరబ్రహ్మమునందు వీడు బ్రాహ్మ
ణుడు, వీడు శ్వపచుడు, అనియెడి భేదబుద్ధి భావము యెక్కడ
నుండి రాజాలదు. ఇందులకు దృష్టాంతము, గంగోదకములం
దును, చండాలు గుండువీధులలో నుండు జలములందును ప్రతి
బింబించిన సూర్యునకును, బంగారుకుండయందున్న ఆకాశము
నకును మట్టికుండయందున్న ఆకాశమునకును భేద మెట్లులేదో
అట్లే ఆత్మకు గుణదోషభేదము లేదు. అందున-

శ్రుతిః—ఏకఏవహి భూతాత్మా భూతేభూతే వ్యవస్థితః
ఏకధాబాహుధాచైవ దృశ్యతే జలచంద్రివత్.

తా॥ సర్వభూతములకు పరమాత్మ తా నొక్కడైనను
ప్రతిభూతమునందును అనేకచోట్లనున్న జలంబులందంతటను

తానొక్కడే చందురుడు ప్రతిఫలించునట్లుగా పరమాత్మ తానొక్కడయ్యును అన్నిభూతములలో అదే విధముగా ప్రతిఫలించియున్నాడు. ఎట్లనిన-

శ్లో॥ ఘటసంవృత మాకాశం నీయమానే ఘటోయథా
ఘటోనీయేత నాకాశం తద్వజ్జీవో నచోపమః
ఆకాశవత్సర్వగతశ్చ నిత్యతః.

తా॥ అనగా సర్వఘటములలో నిండియున్న ఆకాశము నకు నెట్లు భేదములేదో అట్లే సర్వశరీరము లనే భూతకోటి యందున్న పరమాత్మకు భేదములేదు. ఇట్టి విషయమున-

శ్లో॥ దండమండితకరాభృతకుండాపాటలాభవనసాపటవాచ
జ్ఞానగంధరహితాగృహసంస్థాన్ వంచయంతికింకేచనవేష్మెః.

తా॥ కొందరు కాషాయవస్త్రధారులై దండకమండలములు చేత ధరించి స్వల్పజ్ఞానమేమియు నెరుంగకయే తాము ధరించిన వేషముచేతనే గృహస్థులను భ్రమపెట్టి మోసము చేయుచున్నారు. గనుక-

శ్లో॥ బ్రాహ్మణశ్వపచభేదవిచారః ప్రత్యగాత్మనికధంతవ
యుక్తబింబితేఽంబరమణౌసురనద్యామంతరం
కిమపి చాస్తి సురానూమ్.

తా॥ విద్వద్వర్యుడవైన నీవంటివాడు వీడు శ్వపచుడు, వీడు బ్రాహ్మణుడు అను భేదమును ప్రత్యగాత్మయందు కనంబరచుట తగునా? గంగోదకములందును కల్లునందును ప్రతి

బింబించిన సూర్యునకు భేదముగలదా? అని చండాలరూప ధారియైన యీశ్వరుఁడు ఊరుకొనియె.

అంత ఆదిశంకరాచార్యులవారు చండాలరూపధారియైన పరమశివుని వాక్యము విన్నవాఁడై తాను స్వయముగా సకలశాస్త్రములు నభ్యసించి శాశ్వతమును నిరతిశయమును అగు బ్రహ్మానందానుభవముచేత శాంతశమదమాది స్వానుభూతి చిత్తైర్యమును బొందియున్నారుగనుక తనయొక్క ధర్మసమష్టి తత్త్వానుభవము సర్వలోకులకు వెల్లడిగాగలందులకును ముముక్షువులకు స్వాభిమానము వదలి బ్రహ్మాఖ్యానుభవము సానుభూతిని లభించి, సర్వసమష్టిపొందగలందులకును యీశ్వరునియెదుట సత్యముజేసి, అయిదు శ్లోకములతో తన స్వానుభవ సత్యసమష్టివాక్యములు పలుకుచున్నారు.

ఇట్లు శ్రీ శంకరుని ప్రత్యుత్తరము.

శ్లో॥ సత్యమేవ భవతా యదిదానీం ప్రత్యవాది తనుభృత్ప్రవరైతత్ । అంత్యజోఽయ మితి సంప్రతిబుద్ధిం సంత్యజామి వచసాఽఽత్మవిదస్తే.

తా॥ దేహధారులలో ఉత్తముడవగు ఓమహాత్మా, యిప్పుడు నీవు జెప్పినదంతయు యథార్థమే యిందు సందేహములేదు. ఆత్మవేత్తవగు నీమాటచేత నేను వీడు చండాలుడు

అపవిత్రుడు నేను పవిత్రుడను ద్విజుడను అని భేదబుద్ధిని నే నిపుడు వదలుకొనుచున్నాడను.

శ్లో॥ జ్ఞానతేజోత్రితిశిరాంస్యపి సర్వే నున్వతేచ విజితేంద్రియ
వర్గాః యుంజతే హృదయ మాత్మని నిత్యం కుర్వతే
నధిషణా మపభేదామ్."

తా॥ అందరు ఉపనిషత్తుల నెరుగుదురు. అటుల నెరింగి ఇంద్రియముల జయించి ఆఉపనిషద్వాక్యముల మన నము నేయుచు తమ హృదయము నీయాత్మయందు చేర్చి ధ్యానముసేయుచునే యుందురు. అయినను ప్రతిబంధకాతి శయమువలన భేదశూన్యబుద్ధిని బొందుటలేదు. కనుక మహాత్మా యిదియే నాస్వానుభూతి జెప్పుచున్నాను.

శ్లో॥ జాగ్రత్స్వప్ననుషు ప్తిషు స్ఫుటతరంయా సంవిదుజ్జృంభతే
యాబ్రహ్మాదిపిపీలికా స్తతనుషుపోతాజగత్సాక్షిణీ
సైవాహంచనదృశ్య వస్వతి దృఢపజ్ఞాహియస్యాస్తిచే
చ్చండాలోఽస్తునతుద్విజోఽ స్తుగురురి త్యేషామనీషామమ.

తా॥ ఏ ఆత్మచైతన్యమును జాగ్రత్స్వప్ననుషుప్తు లను మూడవస్థలయందు స్పష్టముగా ప్రకాశించుచున్నదై బ్రహ్మా మొదలుకొని పిపీలికాదివరకుగల శరీరములం దున్నదై జగత్తు సాక్షిగా చూచుచున్నదో అట్టి జ్ఞానస్వరూపమే నేనుగాని కంటికి గోచరించునట్టి ప్రపంచము నేనుగా నను దృఢమైన

జ్ఞానమెవ్వనికి గలదో, వాడు చండాలుడైనను బ్రాహ్మణుడైనను నాకు గురువగును అని నా అభిప్రాయము.

శ్లో॥ "బ్రహ్మైవాహ మిదంజగచ్చ సకలం చిన్మాత్రవిస్తారితం
సర్వంచైతదవిద్యయా త్రిగుణయా సేశం మయాకల్పితమ్
ఇత్థంయస్యదృఢామతిస్సుఖతరే త్యేపరేనిర్మలే
చండాలోఽస్తునతుద్విజోఽస్తుగురురి త్యేషామనీషామమ."

తా॥ చైతన్యముతో నిండియున్నట్టియు జీవేశ్వరాది భేదములగల యీ పరిపంచమంతయు సత్వరజస్తమోగుణాత్మకమగు అవిద్యచేత నాపలన కల్పింపంబడినది. నేను నిర్మలమైన పరబ్రహ్మమును అని ఈవిధముగా సుఖరూపమైనట్టియు నాశనములేనట్టియు స్వచ్ఛమైనట్టియు పరబ్రహ్మమునందు యెవనికి దృఢమైనబుద్ధి కలదో అట్టివాడు చండాలుడైనను బ్రాహ్మణుడైనను నాకుగురువగునని నాయభిప్రాయము. అని యీవిధముగా శ్రీమచ్ఛంకరాచార్యులవారు గురుపీఠాధికారసర్వజనసమష్టినిగురించి అయిదుశ్లోకములతో స్పష్టీకరించెను. మిగిలిన మూడుశ్లోకములను గ్రంథవిస్తరముచే యింతట వారియక విరమించుచున్నాడను. అవతారికమాత్రమును వినుడు.

శ్రీమదాచార్యులవారు యిట్లు వచించుటకు కారణమేమనగా ఇట్లు దృష్టాంతపరిమాణవాక్యములను యిచ్చిరి ఎట్లనగా-

మనకు సృష్ట్యాదినుండిగల జన్మములందు సదా పుణ్య పాపకర్మములను మననము సేయుచుండుటచేత సమయోచితా నుసారముగ మన కభీష్టమైన వస్తువులయందు కోరికయును వాటికి వ్యతిరిక్తములయందు కోపమును ఒకరి ఉపదేశము లేకయే ఎట్లు గలుగుచుండునో అట్లె అనేక జన్మములనుండి నిష్కామసత్కర్మ అప్పుడప్పుడు చేసియుండుటచే నొకానొకస మయంబున వేదాధ్యయనాదిశాస్త్రపరిజ్ఞానము లేకపోయిన ప్పటికిని పూర్వపుణ్యవిశేషణమువలన బ్రహ్మతత్వానుభవ ము వాడికి నిష్కారణముగా తనంతట తానే వైవికపాపుల చే వైరాగ్యోపరతులు రెడ్డికులస్థుడైన వేమన్నకు లభించినట్లును దూదేకుల కులస్థుడైన సిద్దప్పకు లభించినట్లును మాదిగవా డైన మతంగునకు లభించినట్లును పరితియొకనికిగలుగుచుండును గనుక అట్టివానికి గురుతత్వబోధాధికారము గలుగగూడదను శంక తీసివేయగలందులకు శ్రీమదాచార్యులవారు జెప్పియు న్నారు, గనుక సుజనులారా!

శ్లో॥ యథాస్వప్న పరిపంచోఽయం మయిమాయావిజృంభితః
ఏవం జాగ్రత్ప్రపంచోఽపి మయిమాయావిజృంభితః.

తా॥ అనగా నిద్రావస్థలో నున్నవానికి స్వప్నావస్థ రతికార్యములన్నియు యెట్లు పరిత్యక్షానుభవముగ దోచుచు ండునో అట్లే అజ్ఞాననిద్రలోనున్నవానికి యీమాయాపరిపంచ మంతయు నిజమైన పరిత్యక్షముగా భ్రాంతివిజృంభించి వైనెక్కి

వాదభేదలోలుని చేయుచుండును. అట్లే నిద్రిమేల్కాంచిన వానికి స్వప్నకార్యావస్థలన్నియు స్వరూపము లేకయే నశించిపోయినట్లు జ్ఞానజాగ్రితబొందిన మానవునకు ఈమాయాప్రిపంచస్వరూప మంతయు నశించి ఆత్మమాత్రిమె స్వానుభూతికి గోచరించుచుండును. కనుక సర్వసుజనులారా! నేను శాస్త్రజ్ఞుడననియు యజ్ఞవేత్తననియు మంత్రానుష్ఠానపరుడనియు దానధర్మపరుడననియు సత్రిములు చలివేంద్రిలు బెట్టితిననియు నాది అగ్రిజన్మమనియు నేను జ్ఞానిననియు నేను భక్తుడననియు నాకు దెలిసినభావన మరియొకనికి దెలియదనియు నాతోరివదప్ప అన్యులతోరివ మంచిదిగాదనియు యొంతవరకు మానావమానవునకు వ్యష్టిభావన వదలలేదో అంతవరకు అతడు స్వప్నసుషుప్తి అజ్ఞానసముద్రిమున మునిగి అల్లాడుచున్నాడని తలపోయుడు. "జ్ఞానాగ్ని దగ్ధకర్మాణాం తమాహుఃపండితంబుధాః." అనగా, జ్ఞానమనే అగ్నిచేత యెవని కర్మ దహనము చేయబడి యుండెనో అట్టివానిని మాత్రిమె పండితుడనియు బుధుడనియు అనగా గురుస్వరూపుడనియు తలపోయవలయును గాని

శ్లో॥ దుర్జనః పరిహర్తవ్యో విద్యయాలంకృతోపిసన్
మణినాభూషితస్సర్పః కిమసౌనభయంకరః

—భర్తృహరి.

తా॥ అనగా సమస్తనిద్యలచేత అలంకరింపబడినవాడైనను దుర్గుణములు వానికి ఉన్నట్లైన వాడు గౌరవించక విసర్జించదగినవాడు. ఎట్లనగా నాగసర్పము ఫణములపై కోట్ల ఖరీదుగలిగిన మణి లున్నప్పటికిన్ని చానిదుర్గుణము ననుసరించి ఆనాగసర్పముదగ్గరకు బోవుటకు ఎట్లు వెఱతుమో, అట్లై ఎంత విద్వాంసుడైనను ఏజాతివాడైనను సద్గుణములు లేని వాడు పరిత్యజించదగినవాడు. అట్లుగాక.

శ్లో॥ ఏతేషాం దేశికానాంచ లక్షణం శ్రుణు సువ్రత
అహింసాసత్యశౌచాది విశ్వజీవదయాపరః
నిర్మలోనిరహంకారో నిశ్శంకో నిర్వికల్పకః
తమోవిహీనః శాస్త్రజ్ఞః పరమార్థ విచింతకః
ఏవం లక్షణసంయుక్తో హ్యాచార్యవర ఉచ్యతే

శ్లో॥ గురుర్నో నిర్మలశ్శాంతాః సాధనో మితభాషిణః
కామక్రోధ వినిర్ముక్తాః సదాచార జితేంద్రియాః
చాతుర్యవాక్ వివేకీచ అధ్యాత్మజ్ఞానవాన్ శుచిః
మానసంనిర్మలంయస్య గురుత్వం తస్యశోభతే.

తా॥ ఓపార్వతీ! గురువుకుండవలసి నటువంటి లక్షణములు వినవలసినది. జీవహింస చేయనివాడును, సత్యమును వచించి వర్తించువాడును బాహ్యాంతరశుచిగలవాడును, సర్వభూతదయగలవాడును, శాంతశమదమాదులు గలవాడును, అహంకారము లేనివాడును సందేహము లేనివాడును, ఆశ లేని

వాడును, తమోగుణములేని వాడును, శాస్త్రధర్మములు చెలి
సినవాడును, సదాపరోపకారార్థ కార్యముల కొరకు ప్రయత్న
ముచేయువాడును యీలక్షణములుగల వానిని శ్రేష్ఠమైనగురు
వని చెప్పవలయును. మరియు నిర్మలమనస్సుగల వాడును
శాంతచిత్తుడును సాధనచతుష్టయము సానుభూతి గలవాడును
మితభాషణము గలవాడును అనగా మితముగా మాట్లాడు
వాడును కామకోధాదులు లేనివాడును నిత్యకృత్యము
అనగా తనగురుసాంప్రదాయకమును విడువక నటించు
వాడును పంచేంద్రియ నిగ్రహముగల వాడును దేశకాల పాత్ర
ములను దెలిసికొని బోధించదగు జాగ్రితగల వాడును తత్త్వా
నుభవస్వానుభూతిగలవాడును తత్త్వశుద్ధిబొందినవాడునుసదా
హెచ్చుతగ్గుల చర్యలు లేక ఒకేభావన వర్తనగలవాడును అగు
ఏమానవుడు కలడో అతడే సర్వలోకమునకు సర్వధర్మములు
బోధించదగిన గురుస్థానమునకు పరికాశముగలపురుషుడుగాని,
వేరే శాస్త్రము చదివినంత మాత్రమునే ద్విజకులమున
బుట్టినంతమాత్రమునే గురుస్థానాధిపత్యమునకు తగరు తగ
రని సర్వశాస్త్రసమ్మతము గనుక సద్గుణగరిష్ఠుడైన ఏమాన
వుని దగ్గర మంచివిద్యకలదో అట్టివాని దగ్గరనున్న విద్యను
గ్రహించక కులాభిమానము ననుసరించి వదలుకొనుచున్నా
రో వారలు యిహపరములయందు వ్యర్థులగుదురు. ఇది
సత్యము సత్యము. అయితే శ్రీకృష్ణపరమాత్మ

శ్లో॥ శ్రేయాన్‌స్వధర్మో విగుణఃపరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మేనిధనంశ్రేయఃపరధర్మోభయావహఃః.
—భగవద్గీత అ 3. శ్లో 35.

తా॥ బాగుగా నాచరించబడిన పరధర్మము కంటెను, గుణహీనముగా ననుష్ఠించబడినను తన ధర్మము మిక్కిలి మంచిది. ఏమనగా తన ధర్మము దప్పకుండగ నడచుచు చచ్చుటయైనను మేలు. పరధర్మము నరకాదిరూపమగు భయమును గలుగజేయును. అని (యెవరిధర్మము వారలు నటించుట మంచిది యని) చెప్పియుండెనే, యీ గ్రంథమునం దంతయు మానవుల కందరికి గుణాధికారము ననుసరించి వ్యష్టిసమష్టి జ్ఞానాజ్ఞాన రెండు భాగములుగానే కర్మాచరణాధికారము మానవులకు నిర్ణయించబడి యున్నది. ఈవైన జెప్పిన శ్రీకృష్ణుని వాక్యమునకు సమాధానమేమని ప్రశ్నచేయుదు వేని దీనికి సమాధానము విజ్ఞులైన పండితులందరును తెలిసి కొనియే యున్నారు. అయినను నందరికిని తెలియగలందులకు నే నిచట వివరించుచున్నాడను. శ్రీకృష్ణపరమాత్మ "శ్రేయాన్‌స్వధర్మోవిగుణఃఅని నుడివినవాక్యము జాతివిభాగమైన ధర్మములను గురించికాదు చెప్పినది. ప్రతియొక మానవు డీలోకమునబుట్టి భగవంతుని యజ్ఞమునకు సహాయముచేసి తీర్చుకోనవలసిన త్రిగుణములను గురించి ఓయి యర్జునా నేను యీలోకులకు యజ్ఞార్థమై పంపించిన కార్యము నెరవేర్చుకొని

ఆవల పరితియొకడు మోక్షము నపేక్షించుట శ్రేయస్సని నుడివెను. ఏట్లనగా-

శ్లో॥ లోకేఽస్మిన్ద్వివిధానిష్ఠా ... —భగ. అ 3. శ్లో 3.

తా॥ అర్జునా! నే నిదివరలో కర్మనిష్ఠయనియు జ్ఞాన నిష్ఠయనియు, రెండు తెరంగుల మానవునకు నిష్ఠ జెప్పితిని. అందు సాంఖ్యులు ఆత్మానాత్మవివేకముగలిగి గృహస్థాశ్రమమున జేరకయే బ్రహ్మచర్యమునుండియే సన్యసించిన జ్ఞానులు. అట్టివారు జ్ఞానయోగముచేతనే తరింతురు.

ఇక కర్మయోగులు గర్మయోగముచేతనే తరింతురు. అయితే అందరును బ్రహ్మచర్యమునుండియే సన్యసించి తరించఁజాలరు ఎందువల్లననగా.

శ్లో॥ నహికశ్చిత్ క్షణమపి ...

—భగ. 3 అ. శ్లో 5.

తా॥ ప్రతియొక మనుష్యుడును ఒక క్షణకాలమైనను కర్మములను జేయకుండ నుండజాలడు. ప్రతియొక ప్రాణియు ప్రకృతివలన బుట్టిన సత్వరజస్తమోగుణములచేత నావరింప బడి బలాత్కారముగా ఇందియములు స్వాధీనము లేనివాడై ప్రతిక్షణమునను కర్మసంకల్పుడగుచునే యుండును. అందు వలన.

శ్లో॥కర్మేందియాణిసంయమ్య.....—భగ.అ 3. శ్లో 6.

తా॥ ఎవ్వడు సర్వేందియములు ఏ యే కార్యములకు శాస్త్రవిహితమైన కర్మములకు అనగా, స్వభార్యయందే తన

ఇంద్రియము నుంచుట సత్యవచనమునందును యుక్తాహారము భుజించుటయందును వాక్కును వినియోగించుట ఇట్లు, ప్రతి యొక ఇంద్రియము చేయవలసినటువంటి స్వధర్మమును నిరసించి సన్యసించినందువలన పైన జెప్పినట్లు ప్రకృతి బలాత్కారముచేత మనస్సు విషయవాసనలందు దగులుచుండును గనుక అట్టివాని జ్ఞానము మిథ్యాచారమై డాంబికవృత్తియై వృథాగా జెడిపోవును. గావున మానవుడు-

శ్లో॥ నియతం కురు కర్మత్వం ..... —భగ. అ 3. శ్లో 8.

తా॥ నీవు నిత్యములగు కర్మములను జేయుము. కర్మములు జేయక సన్యసించుటకంటెను కర్మములు జేయుచుండుటయే మంచిది. అట్లు కర్మలను జేయకుండుటచేత (భగవదాజ్ఞానుసారము తా నీలోకమునకువచ్చి చేయవలసినవిధి నతిక్రమించుట ఒకటి, ఆయాఇంద్రియములు మనసుచే చలించుట చేత మోక్షమార్గమునకు ఆటంకము గలుగుట రెండు. ఈలోకమునందు తనశరీరమునకు ఆరోగ్యసౌఖ్యములు లేకపోవుట మూడు. ఇట్లు కర్మ లాచరించనందువలన కలిగెడు ప్రతిబంధకములై యున్నవి). కనుక కర్మలు జేయనందువలన నీకు శరీరయాత్రకు సిద్ధిగలుగ దని యెరుంగుము. అయితే కర్మలన రెండువిధములై యున్నవి. ఎట్లన?

శ్లో॥ యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర ... —భగ. అ 3. శ్లో 9.

తా॥ అర్జునా! భగవంతునిగూర్చి చేయుకర్మలకంటెను యితరకర్మలు జేయువారికి బంధముగలుగును. కావున ఫల ముకోరనివాడవై యజ్ఞార్థమగు కర్మమును తప్పకసేయుము.

శ్లో॥ సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా ...—భగ. అ3.శ్లో 10.

తా॥ సృష్టికర్త మొట్టమొదట యజ్ఞములతోగూడ ప్రజలను సృజియించి మీరు యీయజ్ఞముచేతను ఉత్పత్తిజే యుడు. ఈయజ్ఞము మీకుకోరిన కోరికలనిచ్చును అనెను.

శ్లో॥ దేవాన్భావయతానేన ... —భగ. అ 3. శ్లో 11.

తా॥ ఈ యజ్ఞములచేత ఇందాది దేవతలను వృద్ధిబొందింపుడు. ఆ దేవతలు మిమ్ములను వృద్ధిబొందింతురు. ఇట్లు ఒకరికొకరు వృద్ధిబొందించుకొనుచు శ్రేమమును బొందుదురు

శ్లో॥ యజ్ఞశిష్టాశినస్సంతో ... ... భగ. అ 3. శ్లో 13

తా॥ ఎవరు యజ్ఞశేషమును భుజింతురో వారిపాపము లన్నియు దొలగును. దేవతలకు గాకుండ దమకొరకే ఎవరు అన్నమువండి భుజించుచున్నారో అట్టి పాపులు అధిక పాపమును బొందుదురు.

అని శ్రీకృష్ణపరమాత్మ నుడివినది. ఋగ్వేదస్మృతి పరికారము విశాట్పురుషునియందు యిందాది దేవతల జనించి తాము ప్రవేశించి సౌఖ్యము బొందుటకు ఒకచేత స్వరూపము జూపించుమనగా ముందు గోవును అశ్వమున శ్రీ భగవంతుడు ఆ దేవతలకు చూపించగా దేవతలు ఇ

మాకు తృప్తింజేయం జాల వనిరి. అప్పుడు మరల మనుష్యుని చూపించగా దేవతలు సంతసించి ఇతడు మాకు సరిపోవునని ఆ దేవతలందరు ఈమానవదేహమునందు ప్రవేశించిరి. అప్పుడు శ్రీ భగవంతుడు యీ మనుష్యుడు యిచ్చు చరు పురోడాశనాది ఆహుతులు మీకు విభాగముల ప్రకారము వచ్చు నని దేవతలకు నియమించెను. అందువలన భగవదాజ్ఞ ప్రకారము వేదమునందు 'పంచయజ్ఞవిధానంతు గృహీ నిత్యం నహాపయేత్" అని అనగా ప్రతియొక గృహస్థుడును "బ్రహ్మయజ్ఞో దేవయజ్ఞః పితృయజ్ఞ స్తథైవచ భూతయజ్ఞోఽ న్యయజ్ఞశ్చ పంచయజ్ఞా ప్రకీర్తితాః" అనగా బ్రహ్మయజ్ఞము దేవయజ్ఞ పితృయజ్ఞము భూతయజ్ఞము మనుష్యయజ్ఞము లనునవి ప్రతిమనుష్యుడును ప్రతిరోజును ప్రాతఃకాలమున ఆచరించి దేవతారాధన నివేదనచేసికొని అన్నమును భుజించ వలయును. అట్లు జేయని మానవుడు పాపమును బొందును. అని సర్వజన విశేదముగా వేదవిధి యున్నదిగనుక ఈయజ్ఞము లాచరించుటకు ద్రవ్యము కావలసియున్నది. కనుక 'అచా ర్యాయా ప్రియం ధన మాహృత్య" అనగా జీవహింస లేనటు వంటిన్ని యెరులను పీడించనటువంటిన్ని పెద్దలు సంతసించు నటువంటిన్ని కృషిజేయుచు ద్రవ్య మార్జించవలయును. అందు ఈ యజ్ఞమునకు పక్వాన్నపదార్థములు సేయుటకు సహాయకారి యగుటకునూ "ప్రజాతంతుం మావ్యవ చ్ఛేత్సి"

అనగా భగవంతుని యజ్ఞములో ఈ మనుష్యుని వంశ మనే తీగ తెగకుండుటకై సంతానము గనుట కొరకును మానవుడు సద్గుణవతియగు ఒక స్త్రీని పాణిగ్రహణము పొంది ఆమెతో శాస్త్రానుసారముగా ధర్మసంతానము పడయవలయును. అనంతరము తన కుమారుడుగాని దత్తుకుమారుడుగాని వ్యక్తికి వచ్చినపుడు ఈ మాతాపితరులు ఇదివరలో ఆచరించి నటువంటి పంచయజ్ఞవిధానము మొదలగు కర్మచట్టమును ఈ కుమారునకు అప్పగించినపుడు ఇతనికి పితృఋణము దేవఋణము తీరిపోవుచున్నది. ఈ రెండు ఋణములు తీర్చవలసిన భారము మానవుడు యీ లోకమునకు వచ్చి నందుకు స్వకృషియై యున్నది. కనుక శ్రీకృష్ణపరమాత్మ, ఓయి అర్జునా! "శ్రేయాన్ స్వధర్మో విగుణః" అనగా మాయాస్వరూపమై నటువంటిన్ని కల్పనాకథ భ్రాంతి జన్యమైనటువంటిదిన్ని సంసారమందు పరివేశించుట సారము లేనిదైనప్పటికిన్ని దానిని భగవదాజ్ఞానుసారము నెరవేర్చి అవల మోక్షము నపేక్షించుటే మానవునకు శ్రేయస్సని నుడివెను గాని.

పంచములు వ్యవసాయము చేయగూడదనియును, శూద్రులు చదువుకొనిన బాగుపడరనియును, బ్రాహ్మణులు వ్యవసాయముచేసిన చెడిపోవుదురనియును నుడివిన ముక్కగాదు. "శ్రేయాన్ స్వధర్మోపిగుణః."

అట్లయిన మొన్న మొన్నటివరకు ఆర్యులు వ్యవసాయమును జేసి వేటాడి అనేకవిషయములుగా జీవించినట్లు శాస్త్రములు జెప్పుచుండె. అసలుసృష్టిలో జాతులేలేక సర్వులును బ్రహ్మజాతిగానే నుండె. ఇట్టి విషయమున జాతివిభాగకర్మములయందు ఎట్లు శాస్త్రజ్ఞులు జెప్పుచుండిరో విజ్ఞులు నెరుంగునది. అయితే శూద్రుడు తపస్సుచేసినందువలన ద్విజునికుమారుడు చనిపోయినట్లును అందువలన రాముడా శూద్రునిచంపినట్లును రామాయణము చెప్పినదే ఈ ప్రశ్నకు సమాధానమేమనిన వినుడు.

శ్రీరాముడు మాయామానుష అవతారము. శ్రీకృష్ణుడు లీలామానుష అవతారము. అందు శ్రీరాముడు ఐదు భాగముల కార్యములు యెరుల పెరిశేషణతో జేసెను. శ్రీకృష్ణుడు సర్వకార్యములు స్వతంత్రముగా నెరవేర్చెను. ఇందుకు ఒక దృష్టాంతమును వినుడు.

శ్రీరాముడు రావణుని జయించిన యనంతరము సీత యొక్క పతివ్రతాధర్మముదెలియుటకు అగ్నిప్రవేశంప జేయించునపుడు సీత పతివ్రతయే యని ఆకాశవాణి అగ్నిహోత్రుడు మొదలగువారు సాక్ష్య మిచ్చిరి. అప్పుడు రాముడు సంతసించి యిష్టపడి సీతను గైకొని అయోధ్యకువచ్చి పట్టాభిషిక్తుడాయెను. అంత కొన్ని నాళ్ళకు చాకలివాడేమో అనెనని అపకీర్తికి వెరచి సీతను శ్రీరాముడు అరణ్యవాసము పంపెను.

అయితే అంతకుపూర్వము రామునకు అపకీర్తిసంగతి తెలియక సీతను స్వీకరించి చాకలివాని ఉపదేశమువలన రామునకు తెలియవచ్చెనాయేమి? ఇదియో మాయామానుషలీలాకారణము. అదియటులుండ పతివ్రతయగు భార్యను దుఃఖింపజేయువానికి దారిద్ర్యము సంభవించునని శాస్త్రములు సెప్పుచుండ రాము డిప్పుడు పతివ్రతయగు భార్యను దుఃఖింపజేసినందులకు ఇప్పుడేమిసమాధానము? ఇది యంతయు ముందేదియో యొక కారణమున్నదనియును దానివలన నిట్లు జరిగెనని కదాసమాధానముమీరు జెప్పనది. లేక కారణమేమియును లేదు అని చెప్పినను జెప్పుము. శ్రీరాముడే చెడ్డవాడగును. ఇదియిటులుండ శౌర్యధైర్య సాహసబలపరాక్రమ తేజోవంతులై నటువంటి సూర్యవంశపురాజులు చెట్టుచాటునుండి ఒకనిని మరియొకని పోత్సాహముచేత చపవచ్చునా దీనికి నొక కారణమున్నదనియె నీవు చెప్పబోవునది. ఇట్లే రెండు కార్యములకును నొకకారణము నెట్లు చూపించబోవుచున్నాఁడో అట్లె శ్రీరాముడు తపస్సుచేయు శంబుకుని సంహరించినందులకు నొకకారణముకలదని తెలిసికొనుడు. ఎట్లనిన ఆశంబుకుడు యీశరీరయాత్ర జీవించియుండగానే శ్రీరాముని లో తానైక్యము కావలయునని తపస్సు చేయుచుండెను. అట్టి విషయమును నారదుడు గ్రహించి యీ శంబుకునికార్యము నెరవేర్చగలందులకు శూద్రుడు తపస్సు చేయుచున్నాడని

యును అందువలన ద్విజుని కుమారుడు చనిపోయినట్లు నారదుడు సూచించుటయు ఆవంక బెట్టి రాముడు శంభుని వధించి తనలో నైక్యముజేసికొనెను. ఈ విషయమును దెలియగోరు వారు శ్రీమదాధ్యాయణము జదువుకొనుడు. ఇంతియే కాక అట్టి కాలమున తండ్రియుండగా కుమారుడు మృతి బొందగూడదను శాస్త్రచట్టమే నిజమైనయెడల ఏరూపముతో నైనను తండ్రియుండగా కుమారుడు మృతిబొందకుండా యుండుటయెగదా పరిధానము? అట్లయిన బ్రహ్మర్షియైన వశిష్ఠుడుండగా ఆయన కుమారులు నూర్గురు మృతిబొందిరి. కనుక సర్వసుజనులారా! శ్రీరామచంద్రుని మనసు వ్యష్టియా సమష్టియా యని తెలియగోరువారు శ్రీరామ లక్ష్మణసంవాదరూపంబైన రామగీతను తెప్పించి చదువుకొనుడు. మీరు వృథాగా శ్రీరామునియందు శంబుకుని చంపెనని పక్షపాతము మోపి పాపమును బొందెదరు. ఇట్లు శ్రీరాముని దూరినందులకుగాను భాందాధ్యాయణము చరించియైన రామకోటి వాసియైనను ఆపాపము పోగొట్టుకొనవలసియుంటుంది, మేలుకొనుడు, అని శాస్త్రములు చెప్పుచున్నవిగాన తెలిసికొనుడు.

"అజ్ఞస్సుఖమారాధ్య" అను న్యాయంబున వ్యష్టి భావనగలవారలు యథార్థము నెరుంగనేరరు. వారికి ఎన్ని జన్మములకును భగవత్ప్రాప్తిని బొందుటకు సమష్టి ధర్మము

లభించనే లభించదు. ఎట్లనిన వాంతిగలవానికి గారెలుబెట్టిన నేమి బూరెలుబెట్టిననేమి వానికేమి రుచించును? అట్లే ప్రకృతి వ్యష్టిభావనగల శాస్త్రములను మాత్రము అనుభవించి అందువిషయ వాసనాలోలత్వమనె అజీర్తివలన వాద భేదములనే వాంతితో పుక్కిటింతలైయున్న ప్రజలకుచీకటిలో వెన్నెల లభించునా? అట్లే, వ్యష్టిలో సమష్టి లభించునా? అని సందేహముండరాదు, ప్రత్యక్షముగా లభించును. లభించును. ఎట్లనగా "సత్కర్మపరిపాకతో బహూనాం జన్మనామంతె మోక్షే శ్చజాయతె." అను న్యాయంబున వారివారి పూర్వకృతము ననుసరించి యొకానొకకాలమందు జారు జ్ఞాన వేమన్నకు బ్రహ్మతత్పరత్వము లభించినట్లు ఒక్కొక్కరికి శాస్త్రసాంగత్యమువలననో సజ్జనసాంగత్యమువలననో వ్యష్టిగలవారికి సమష్టితత్త్వము లభించి శ్రీమన్నారాయణుని కృపాకటాక్షములకు పాత్రులరై, యిహపరసౌఖ్యంబు లనుభవింతురు గనుక నా ఆత్మహితులారా! నాసోదరీ సోదరులారా! ఎన్నిజన్మములకైనను సర్వభూతదయతో సర్వజన సమష్టిభావనబొంది నివృత్తిమార్గమున ప్రవభక్తి గురుభక్తి గలిగి మానసపురాణ, కర్మభాంతి వదలి, శరీరదృష్టి వదలి ఆత్మరతితో వర్తించు పాత్రము లభించినప్పటికే మానవునకు మోక్షసిద్ధి గలుగును. అంతపర్యంతము అగ్నిజన్మమందు బుట్టినను అర్థములన్నియు దెలిసికొనినను, అట్టాంటి

యోగము లభ్యసించినను, నిత్యసమారాధన లొనరించినను మోక్షప్రాప్తి లేదులేదు. కనుక సర్వజనులు సత్యసమష్టిని తెలిసికొని వర్తించుచూ లోకుల కట్లె బోధించుచూ యిహ పరసౌఖ్యంబు లనుభవింతురుగాక.

సర్వేజనాః సుఖినోభవంతు
సమస్తసన్మంగళాని భవంతు

ఇది శ్రీమన్నారాయణవరప్రసాదలబ్ధ కవితావిలాస పోకా వెంకటకృష్ణదాస ప్రణీతంబైన జాతీయసమష్టి ధర్మతత్త్వరహస్యమునందుగల పంచమాశ్వాసం బను సర్వజనసమష్టిధర్మాచరణవిధివిచారణ సర్వము సమాప్తము